LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,267 | పేజీలు -12 | బుధవారం -29 - జూలై - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## మేం ఎవరికి ఏం అమ్మాలో ఎవరూ చెప్పనక్కర్లేదు

- సజావుగా చర్చలు.. విఫలమైతే ఇరాన్‌పై మళ్లీ దాడులే: ట్రంప్
- టర్కీకి ఎఫ్-35 ఫైటర్ జెట్లను విక్రయించడంపై నెతన్యాహు అభ్యంతరం
- టర్కీ తమకు నమ్మకమైన భాగస్వామి అన్న ట్రంప్
- తన విషయంలో టర్కీ నమ్మకంగా వ్యవహరించిందని వ్యాఖ్య



టర్కీకి ఎఫ్-35 ఫైటర్ జెట్లను విక్రయించడంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యక్తం చేసిన అభ్యంతరాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా తోసిపుచ్చారు. మిగతా 2లో

## 'నన్ను అరెస్ట్ చేస్తారా?'.. మమ్దానీపై విరుచుకుపడ్డ నెతన్యాహు

- అంతర్జాతీయ నేరాల న్యాయస్థానం (ఐసీసీ) జారీ చేసిన అరెస్ట్ వారెంట్ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి (యూఎన్‌జీఏ)హాజరైతే అరెస్టు చేస్తామంటూ న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



అంతర్జాతీయ నేరాల న్యాయస్థానం (ఐసీసీ) జారీ చేసిన అరెస్ట్ వారెంట్ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి (యూఎన్‌జీఏ)హాజరైతే అరెస్టు చేస్తామంటూ న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మమ్దానీ వ్యాఖ్యలు సమాజంలో మిగతా 2లో

## 5,220 గజాలు.. 30 ఏళ్ల లీజు!



- సంవత్సరానికి రూ.5,220 ఫీజు
- ఎన్.ఎన్. ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు
- కోట్ల విలువైన స్థలం అతి తక్కువ మొత్తానికే లీజుకివ్వడంపై అనుమానాలు
- వక్ఫ్ బోర్డు తర్వాత ఉర్దూ అకాడమీ వంతు అనే ఆరోపణలు

వక్ఫ్ బోర్డు ఆస్తుల ధారాదత్తం వ్యవహారం ఇంకా సద్దుమణగకముందే ఇప్పుడు తెలంగాణ ఉర్దూ అకాడమీ భూముల పందేరం మొదలైంది. కోట్ల రూపాయల విలువైన అకాడమీ స్థలాన్ని ఎలాంటి పబ్లిక్ నోటీసు లేకుండా ప్రైవేట్ కంపెనీకి 30 ఏళ్ల పాటు లీజుకు ఇస్తూ మైనారిటీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాజకీయంగా తీవ్ర వివాదం రేగింది. మిగతా 2లో

## హైడ్రా మేము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణ

- హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు.. ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోరు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ
- కబ్జా కోర్లే హైడ్రా వద్దంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.
- కబ్జా చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమన్నారు. హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని రేవంత్ స్పష్టం చేశారు.
- కబ్జా కోర్లే హైడ్రా వద్దంటున్నారని, గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదల పెద్దలా? అని ప్రశ్నించారు.
- కబ్జా కోర్లకు మీడియా కూడా సహకరించకూడదన్నారు రేవంత్. 'హైడ్రా పనులను కొనసాగించి తీరుతాం.

**వీబీజీ రామ్‌జీ జాబితాలో ఇందిరమ్మ ఇండ్లు?**

**'హైడ్రా' రద్దు కోరుకునేది కబ్జాదారులే**

**ఆన్‌లైన్ పరీక్షలతో నో టెన్షన్..**




ఢిల్లీ: కబ్జా కోర్లే హైడ్రా వద్దంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కబ్జా చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమన్నారు. హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని రేవంత్ స్పష్టం చేశారు. సోమవారం, జూలై 27వ తేదీ హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అసలు హైడ్రానే వద్దనే వాదన కూడా తెరపైకి వచ్చింది. దీనిపై సీఎం రేవంత్ ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడుతూ.. కబ్జా కోర్లే హైడ్రా వద్దంటున్నారని, గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదల పెద్దలా? మిగతా 2లో

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే

తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం అవుతోందన్న రాంచందర్ రావు

సనాతన ధర్మాన్ని మార్చలేరు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు

చదువుకున్న యువత పార్టీలో చేరుతున్నారని వెల్లడి

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వ్యాఖ్య

తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.



తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణ తెలంగాణలో బీజేపీ క్రమంగా మిగతా 2లో

## ప్రధాని మోదీకి సీఎం విజయ్ లేఖ




- తమిళనాడు సీఎం విజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒక లేఖ రాశారు.
- రాజ్యసభలో జలశక్తి శాఖ సహాయ మంత్రి ఇచ్చిన సమాధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన ఈ లేఖలో కోరారు.

తమిళనాడు సీఎం విజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒక లేఖ రాశారు. రాజ్యసభలో జలశక్తి శాఖ సహాయ మంత్రి మిగతా 2లో

## యాంటీ-పేపర్ లీక్ బిల్లు భారత పార్లమెంట్ చరిత్ర నిలిచిపోతుంది

**పేపర్ లీక్‌లు అరికట్టేందుకే బిల్లు: కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్**

- పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు.
- మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చించారు.
- దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు.



పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## మంత్రి పదవికి రాజీనామా చేసిన వ్యక్తికి ఘన స్వాగతమా?

**యువతను చూసి భయపడుతున్న కేంద్రం: ప్రియాంక గాంధీ**

- దేశ యువతను చూసి కేంద్రం భయపడుతోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శించారు.
- విద్యా వ్యవస్థను ఆర్‌ఎస్‌ఎస్ కబ్జా చేసిందని ఆరోపించారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం లోక్‌సభలో చర్చ జరిగింది.
- నీట్ ప్రశ్నపత్రం లీక్ కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.



దేశ యువతను చూసి కేంద్రం భయపడుతోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శించారు. విద్యా వ్యవస్థను ఆర్‌ఎస్‌ఎస్ కబ్జా చేసిందని ఆరోపించారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం మిగతా 2లో

## రేవంత్ రెడ్డి ఆ ఒక్క ఫెయిల్యూర్ చాలు.. తెలంగాణలో బీజేపీదే అధికారం



- జెన్‌జీ గురించి రేవంత్ మాట్లాడుతారా? అర్వింద్
- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకుండా జెన్‌జీ భవిష్యత్తును నాశనం చేస్తుందని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.
- రేవంత్ క్యాబినెట్ సగటు వయస్సు 62 సంవత్సరాలని ఆయన జెన్‌జీ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకుండా జెన్‌జీ భవిష్యత్తును నాశనం చేస్తుందని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. మిగతా 2లో

## బీఆర్ఎస్ వచ్చాక.. హైడ్రా బంగాళాఖాతంలోకే..

- ఖాజీపేటలో రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని కోరాం : కేటీఆర్
- హైడ్రాపై హైకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్‌కు చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.
- హైడ్రా ను అడ్డుపెట్టుకొని రేవంత్ రెడ్డి దందాలు చేస్తున్నారని ఆరోపించారు.
- మంగళవారం ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లను అన్యాయంగా కూలగొట్టారని కేటీఆర్ ధ్వజమెత్తారు.
- రాష్ట్రంలో రియల్ ఎస్టేట్‌ను కుప్పకూల్చారన్నారు.
- హైడ్రా అనేది బ్లాక్ మెయిల్ చేసి దోపిడి చేసే సంస్థని బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రా ను బంగాళాఖాతంలో వేస్తామని స్పష్టం చేశారు.
- హైడ్రా పేరుతో బిల్డర్లను భయపెట్టి ఒక్కో బిల్డర్ వద్ద ఫీట్ కు 200 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు.
- కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రైల్వే పనులన్నీ స్తంభించిపోయాయని కేటీఆర్ ఆరోపించారు.

**కాళేశ్వరంపై ఉద్దేశపూర్వక రాజకీయాలు**

**నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నారైతులకు అందించడం లేదు**

**కాళేశ్వరంపై ఇచ్చింది ఎన్‌డీఏ రిపోర్ట్ అంటూ ఎద్దేవా**



హైడ్రాపై హైకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్‌కు చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రా ను అడ్డుపెట్టుకొని రేవంత్ రెడ్డి దందాలు చేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను అన్యాయంగా కూలగొట్టారని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్‌ను కుప్పకూల్చారన్నారు. హైడ్రా అనేది బ్లాక్ మెయిల్ చేసి దోపిడి చేసే సంస్థని బీఆర్ఎస్ అధికారంలోకి మిగతా 2లో

## జగిత్యాల జీజీహెచ్‌కు స్పెషాలిటీ హబ్ హోదా



- జగిత్యాల జీజీహెచ్‌కు స్పెషాలిటీ హబ్ హోదా కల్పించనున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ కీలక ప్రకటన చేశారు.
- తెలంగాణ సచివాలయంలో జగిత్యాల జిల్లా వైద్య సేవలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.
- జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని (జీజీహెచ్) అన్ని స్పెషాలిటీ వైద్య సేవలు అందించే కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మిగతా 2లో

## మేం ఎవరికి ఏం అమ్మాలో ఎవరూ చెప్పనక్కర్లేదు

తాము ఎవరికి ఏ ఆయుధాలు అమ్మాలో ఎవరూ తమకు చెప్పాల్సిన అవసరం లేదని ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ ప్రధానితో భేటీకి ముందు రోజు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం అంతర్జాతీయంగా తీవ్ర ప్రాధాన్యత సంతరించుకుంది. టర్కీ ప్రెసిడెంట్ రెజెప్ తయ్యిప్ ఎర్డోగాన్‌ను తన మంచి మిత్రుడిగా అభివర్ణించిన ట్రంప్... టర్కీ తమకు అత్యంత విలువైన, నమ్మకమైన భాగస్వామి అని కొనియాడారు. అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, టర్కీ తీవ్రవాద భావజాలంతో కూడిన పాలనలో ఉందని, అలాంటి దేశానికి ఎఫ్-35 యుద్ధ విమానాలను విక్రయిస్తే పశ్చిమాసియాలో సైనిక సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ విమర్శలకు ట్రంప్ ఘాటుగా స్పందిస్తూ, ఇజ్రాయెల్‌కు టర్కీపై మంచి అభిప్రాయం లేకపోవచ్చు కానీ తన విషయంలో మాత్రం టర్కీ ఎంతో నమ్మకంగా వ్యవహరించిందని స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో చర్చలు సజావుగా సాగుతున్నాయని, ఒక ఒప్పందం కుదిరేందుకు మంచి అవకాశం ఉందని తెలిపారు. అయితే, ఈ చర్చలు విఫలమైతే మాత్రం రెండు రోజుల క్రితం ఆపిన సైనిక దాడులను పునఃప్రారంభిస్తామని గట్టిగా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు చేసిన కొన్ని గంటలకే, మిచిగాన్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ట్రంప్ స్వరం మార్చారు. దౌత్య మార్గాలు ఫలించకపోతే ఇరాన్‌ను 'చితకబాదుతామని' తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## 'నన్ను అరెస్ట్ చేస్తారా?'.. మమ్దానీపై విరుచుకుపడ్డ నెతన్యాహు

ద్వేషాన్ని నూరిపోసేలా ఉన్నాయని ఆరోపించారు. మేయర్‌గా ఉన్న వ్యక్తి యూదులు, క్రైస్తవులు, ముస్లింలతో సహా పౌరులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సి ఉండగా, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. 'ఫాక్స్ న్యూస్' ఇంటర్వ్యూలో నెతన్యాహు మాట్లాడుతూ.. 'మమ్దానీ తీరు వల్ల ప్రస్తుతం యూదు అమెరికన్లు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అయితే, సెప్టెంబరు 8న ప్రారంభమయ్యే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి నేను హాజరై, ఇజ్రాయెల్ తరఫున, ఇజ్రాయెల్-అమెరికా భాగస్వామ్యం తరఫున సత్యాన్ని చాటిచెబుతాను' అని స్పష్టం చేశారు. ఐసీసీ తనపై మోపిన యుద్ధ నేరాల ఆరోపణలను ఆయన 'న్యాయ ప్రక్రియకే వికృత రూపం' అని అభివర్ణించారు. ఆ కోర్టుకు ఇజ్రాయెల్ లేదా అమెరికాపై ఎటువంటి అధికార పరిధి లేదని, అది ఒక 'కంగారూ కోర్టు' అని కొట్టిపారేశారు. గాజా యుద్ధంలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో 2024 నవంబరులో నెతన్యాహు, ఇజ్రాయెల్ మాజీ రక్షణ మంత్రి యోవ్ గల్లాంట్‌లపై ఐసీసీ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అంతర్జాతీయ చట్టాలు అందరికీ సమానంగా వర్తించాలని, ఈ వారెంట్‌ను తీవ్రంగా పరిగణించాలని మమ్దానీ పేర్కొనగా, నెతన్యాహు అరెస్టు కాకుండా చూస్తామని అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు. గాజాలో నెరపిన మిలిటరీ చర్యలపై వచ్చిన అన్ని ఆరోపణలను, ఐసీసీ పరిధిని ఇజ్రాయెల్ ఇప్పటికే తోసిపుచ్చింది.

## 5,220 గజాలు.. 30 ఏళ్ల లీజు!

ఉర్దూ అకాడమీ స్థలాన్ని ప్రైవేటుకు ఇవ్వడంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, దర్గా హుస్సేన్ షా వలి గ్రామం, సర్వే నం.29లో ఉన్న తెలంగాణ ఉర్దూ అకాడమీకి చెందిన 1.04 ఎకరాలు (5,220 చదరపు గజాల )విలువైన భూమిని హైదరాబాద్‌కు చెందిన ఎన్.ఎన్. ఇన్ ఫ్రా కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి 30 సంవత్సరాల పాటు బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (బీవోటీ) పద్ధతిలో లీజుకు ఇచ్చా రు. ఈ స్థలంలో ఉర్దూ ఘర్--షాదీఖానా--కమర్షియల్ కాంప్లెక్స్' నిర్మించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. నిర్మాణ ఖర్చు మొత్తం లీజుకు తీసుకున్న కంపెనీయే భరించాలని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీవుల్లా ఉత్తర్వులు జారీ చేశారు. ఉర్దూ అకాడెమీ చైర్మన్, డైరెక్టర్ ఈ లీజు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించగా..అక్కడి నుంచి ప్రతిపాదనలు రావడమే ఆలస్యం అన్నట్లుగా ఆఘమేఘాల మీద ఫైలు కదలడం, లీజు ఉత్తర్వులు జారీ కావడం గమనార్హం. ఈ ఆస్తిని అమ్మడం, తనఖా పెట్టడం, సబ్ లీజుకు ఇవ్వడం చేయకూడదని, భవనం పైభాగంలో 'ఈ భూమి తెలంగాణ ఉర్దూ అకాడమీకి చెందినది' అని రాయాలని షరతులు విధించారు. అయితే ఎన్.ఎన్. ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్స్‌కు కేటాయించిన స్థలాన్ని సంవత్సరానికి రూ.5,220కే లీజుకివ్వడం గమనార్హం. కాగా కోట్ల విలువ చేసే 5,220 చ.గజాల స్థలానికి అతి తక్కువ లీజు ఫీజునే నిర్ణయించడంపై అనే క అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైగా ఎలాంటి పబ్లిక్ నోటీసు ఇవ్వకుండా నేరుగా ఒకే కంపెనీకి అప్పగించడంపై ఆరోపణలు విని?పస్తున్నాయి. ఈ వ్యవహారంపై హైదరాబాద్ ఎంపీ, మజ్లీస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ 'ఎక్స్' వేదికగా తీవ్రంగా స్పందించారు. 'ఇలాంటి నిర్ణయం తీసుకునే అధికారం కార్యదర్శికి లేదు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆమోదం, పబ్లిక్ నోటీసు ప్రక్రియను బైపాస్ చేశారు.

## ప్రధాని మోదీకి సీఎం విజయ్ లేఖ

ఇచ్చిన సమాధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన ఈ లేఖలో కోరారు. కావేరీ నదిపై కర్ణాటక ప్రతిపాదించిన మేకేదాటు మురుగునీటి నిల్వ/డ్యామ్ ప్రాజెక్టుకు సంబంధించిన చట్టపరమైన అంశాలను పరిగణన లోకి తీసుకోకుండా ఆ సమాధానం ఇచ్చారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజ్యసభలో జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి మాట్లాడుతూ, కావేరీ నదిపై ఏదైనా నిర్మాణాన్ని చేపట్టే ముందు కర్ణాటక రాష్ట్రం ఇతర దిగువ రాష్ట్రాల (తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి) అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సుప్రీంకోర్టు 2018 నాటి తీర్పులో స్పష్టంగా ఎక్కడా పేర్కొనలేదని సమాధానమిచ్చారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ సమాధానం తీవ్ర నిరాశకు గురిచేసిందని సీఎం విజయ్ పేర్కొన్నారు. అంతరాష్ట్ర నీటి వివాదాలలో ఇప్పటికే స్థిరపడిన చట్టాలు మరియు చట్టపరమైన సూత్రాలను పరిశీలించకుండానే కేంద్ర మంత్రి ఈ ప్రకటన చేశారని విజయ్ విమర్శించారు. కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జరిగిన ఆలమట్టి డ్యామ్ వివాదంలో, దిగువన ఉండే రాష్ట్రం యొక్క అనుమతి ఖచ్చితంగా అవసరమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పునిచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కావేరీ నీటి వివాదాల ట్రిబ్యునల్ అవార్డు, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా ఉంటే తప్ప, మేకేదాటు డ్యామ్ ప్రాజెక్టుకు ఎటువంటి పరిపాలనాపరమైన లేదా చట్టపరమైన అనుమతులు మంజూరు చేయకుండా చూడాలని సీఎం విజయ్ ప్రధానమంత్రిని కోరారు. అలాగే, 2018లో సుప్రీంకోర్టు ట్రిబ్యునల్ తీర్పును సమర్థించినప్పుడు, రాష్ట్రాలు తమ పరిధిలోని నీటిని ట్రిబ్యునల్ ఆదేశాలకు లోబడి మాత్రమే నియంత్రించుకోవచ్చని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. గతంలో కేరళకు చెందిన పాంబార్ హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ విషయంలో కూడా దిగువ రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా ఉమ్మడి ఒప్పందాలు అవసరమని ట్రిబ్యునల్ పేర్కొన్న విషయాన్ని విజయ్ గుర్తు చేశారు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యసభలో ఇచ్చిన సమాధానాన్ని ఉపసంహరించుకోవాలని, దిగువ రాష్ట్రాల హక్కులను రక్షించాలని ఈ ప్రాజెక్టుపై సమగ్ర చట్టపరమైన, సాంకేతిక పరిశీలన జరపాలని డిమాండ్ చేశారు.

## రేవంత్ రెడ్డి ఆ ఒక్క ఫెయిల్యూర్ చాలు..
### తెలంగాణలో బీజేపీదే అధికారం

మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ క్యాబినెట్ సగటు వయస్సు 62 సంవత్సరాలని ఆయన జెన్‌జీ గురించి మాట్లాడడం హస్యాస్పదంగా ఉందన్నారు. రేవంత్ కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తరహాలోనే కుటుంబ పాలన చేస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి దర్యాప్తును కేంద్రానికి అప్పగించడం లేదని కేసులు ముందుకు కదలకుండా కేటీఆర్ దగ్గర ఎంత డబ్బులు తీసుకున్నారని ప్రశ్నించారు. దోచుకున్న వారిని కాపాడుతూ రేవంత్ మరింత దోపిడికి పాల్పడుతున్నారని, రేవంత్, కేటీఆర్ కేవలం మట్నక్కుబడికోసమే ఢిల్లీకి వచ్చారని ఎంపీ అర్వింద్ మండిపడ్డారు.. ఒకసారి నీట్ పేపర్ లీకైనందుకు మా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేశారని మరి తెలంగాణలో ప్రతి ఏడాది 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నారని అలాంటిది ఏ ముఖం పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రశ్నించారు. జెన్ జీల గురించి మాట్లాడుతున్న సీఎం ముందు తన వద్ద ఉన్న విద్యాశాఖను కాంగ్రెస్?లో ఉన్న యువ ఎమ్మెల్యేలకు ఇవ్వాలని సూచించారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేది లేదు ఏమి లేదని అలాంటిది రేవంత్ రెడ్డి కేంద్ర విద్యాశాఖ మంత్రి ఎవరో నిర్ణయించే పనిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి వైఖరి చూస్తే రాహుల్ గాంధీని సైడ్ చేసి ప్రధాని కావాలనే ఆలోచనతో ఉన్నారా అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన అర్వింద్.. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి విద్యార్థుల జీవితాలతో చలగాటం అడుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కాలేజీలు మూసేసే పరిస్థితి ఉందన్నారు.

## జగిత్యాల జీజీహెచ్‌కు స్పెషాలిటీ హబ్ హోదా

జగిత్యాల జీజీహెచ్‌కు స్పెషాలిటీ హబ్ హోదా కల్పించనున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ సచివాలయంలో జగిత్యాల జిల్లా వైద్య సేవలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని (జీజీహెచ్) అన్ని స్పెషాలిటీ వైద్య సేవలు అందించే కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక వసతులతో కొత్త ఆస్పత్రి భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జగిత్యాల మెడికల్ కాలేజీలో అన్ని పీజీ కోర్సులకు దరఖాస్తు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోరుట్ల, మెట్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రులకు త్వరలోనే స్పెషలిస్ట్ వైద్యులను నియమించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టుల్లో ఇప్పటికే 1,182 నియామకాలు పూర్తయ్యాయని, గత రెండున్నరేళ్లలో ఆరోగ్యశాఖలో 15 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాలలో త్వరలో క్రిటికల్ కేర్ బ్లాక్‌తో పాటు ట్రామా కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. సెంట్రల్ మెడిసినల్ స్టోర్ ద్వారా జిల్లా ఆస్పత్రులకు నిరంతర ఔషధాల సరఫరా జరుగుతోందని, సిజేరియన్ డెలివరీలు తగ్గించి నార్మల్ డెలివరీలను ప్రోత్సహించేందుకు నర్సులకు మిడ్‌వైఫరీ శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. జగిత్యాల జీజీహెచ్‌ను స్పెషాలిటీ హబ్‌గా, కరీంనగర్‌ను సూపర్ స్పెషాలిటీ హబ్‌గా అభివృద్ధి చేస్తూ, సబ్ సెంటర్ల నుంచి జిల్లా ఆస్పత్రుల వరకు ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## హైడ్రా మేము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణ

అని ప్రశ్నించారు. కబ్జా కోర్లకు మీడియా కూడా సహకరించ కూడద న్నారు రేవంత్. 'హైడ్రా పనులను కొనసాగించి తీరుతాం. కబ్జా కోర్ల హైడ్రావద్దంటున్నారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం. ఎన్ కన్వెన్షన్ పేదలదా పెద్దలదా?, హైడ్రా మేము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణ. ఏ అధికారిని నియమించాలనే విచక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. బిఆర్ఎస్ నేతలు దురుద్దేశంతో కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారు. కోర్టు తీర్పుని పరిశీలించి తదుపరి కార్యాచరణ రూపొందిస్తాం. హైడ్రా కార్యాచరణ పైన మాకు పూర్తి స్పష్టత ఉంది. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రా పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు' అని మండిపడ్డారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలా పాలు యథావిధిగా కొనసాగుతాయని, ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన్ 2.0 కింద తెలంగాణకు 11.56 లక్షల ఇండ్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. ఈ రోజు( మంగళవారం) ఢిల్లీలో శివరాజ్‌సింగ్‌తో ఆయన భేటీ అయ్యారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణలో గ్రామీణ ఇళ్ల నిర్మాణం నిర్లక్ష్యం చేశారని ఎల్‌నినో నేపథ్యంలో వీబీ-జీ రామ్-జీలో అదనపు పనులు చేర్చాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశారు. కేంద్రం నూతనంగా తీసుకవచ్చిన వీబీ-జీ రామ్-జీలో బిల్లులో రైతుల జీవనోపాధి మరింత మెరుగయ్యేలా మరో 10 కొత్త పనులను చేర్చాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రికి సూచించారు. కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్లు, మల్బరీ తోటలు, పట్టు పురుగుల పెంపక షెడ్లకు,రైతుల భూముల అభివృద్ధి, నీటి సంరక్షణ, ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిన్న భూముల పునరుద్ధరణ అనుమతి కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వీబీ-జీ రామ్-జీ జాబితాలో చేర్చి లబ్ధిదారులకు 90 రోజులు పని కల్పించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పరీక్షల నిర్వహణ, ఫీజు రీయింబర్స్‌మెంట్, హైడ్రా అంశాలపై ఆయన స్పష్టమైన ప్రకటన చేశారు. ఉద్యోగ పోటీ పరీక్షలైనా, ఉన్నత చదువుల పరీక్షలైనా.. ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తేనే సమస్యలు వస్తున్నాయని, ఆన్‌లైన్‌లో నిర్వహిస్తే ఏ సమస్యా ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలో పేపర్ లీక్‌కు పాల్పడిన బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి కొన్ని పరీక్షలను విద్యాశాఖలో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అధికారాలను కేంద్ర ప్రభుత్వం లాక్కునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రం ఎలాంటి బేషజాలు పోకుండా దేశంలో అత్యున్నత పరీక్షల యూనివర్సిటీలు, ఇతర స్వతంత్ర సంస్థలపై ఆధిపత్యం చెలాయించకుండా ఉంటే బెటర్ అని హితవు పలికారు. పేపర్ లీకేజీలపై పార్లమెంట్ ఉభయ సభల్లో సమగ్రంగా చర్చ జరగాలని, అంతిమంగా విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. తమ అధినేత రాహుల్ గాంధీ లోక్‌సభలో విద్యార్థుల పక్షాన నిలబడి కొట్లాడుతున్నారని, ఈ విషయంలో మిత్రపక్షాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. విద్య వీలైనంత వరకు రాష్ట్ర పరిధిలో ఉంటే తప్పిదాలు జరగకుండా ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రశ్నాపత్రాల లీకేజీపై కఠినంగా ఉంటామని సీఎం చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఆ బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేసి నియామకాలు చేపడుతున్నామని అన్నారు. గ్లోబరీనా లాంటి సంస్థలు నాడు తెలంగాణలో అక్రమాలకు పాల్పడ్డాయని, నాడు ఆ సంస్థపై చర్యలు తీసుకుని ఉంటే నేడు సీబీఎస్ఈలో గందరగోళం జరిగే పరిస్థితి ఉండేది కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరిట భారీ దోపిడీ జరిగిందని, ఇవాళ అన్ని అక్రమాలపై విచారణకు ఆదేశించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మళ్లీ నేడు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో తాము ఏదో తప్పు చేసినట్లుగా, చెల్లింపుల్లో ఆలస్యం చేస్తున్నట్లుగా ప్రధాన ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో ఏపీ రాజ్యసభ సభ్యుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి మాట్లాడుతున్నారని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఆయన భాగస్వామిగా ఉన్న ప్రభుత్వం రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెడితే ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వందకు వంద శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేశాక.. ఆర్.కృష్ణయ్య గానీ, బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, కిషన్ రెడ్డి గానీ తెలంగాణ ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి మాట్లాడాలని హితవు పలికారు. హైడ్రాను రద్దు చేయాలని దొంగలు, కబ్జాకోరులు, బీఆర్ఎస్ వాళ్లు మాత్రమే అంటున్నారని సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదల.. పెద్దలా? ఎన్ కన్వెన్షన్ పేదలదా.. పెద్దలదా? అని ప్రశ్నించారు.

## బీఆర్ఎస్ వచ్చాక.. హైడ్రా బంగాళాఖాతంలోకే..

రాగానే హైడ్రా ను బంగాళాఖాతంలో వేస్తామని స్పష్టం చేశారు. హైడ్రా పేరుతో బిల్డర్లను భయపెట్టి ఒక్కో బిల్డర్ వద్ద ఫీట్ కు 200 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రైల్వే పనులన్నీ స్తంభించిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా అనే సంస్థ తొమ్మిది తలల విషసర్పంలా మారిందని, కేవలం పేదల ఇళ్లపైనే హైడ్రా చర్యలు తీసుకుంటోందని, అధికార పార్టీ నేతలు, మంత్రులు, వారి కుటుంబాలకు చెందిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రంలోని నిషేధిత భూముల విస్తీర్ణం బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే సమయానికి 16 లక్షల ఎకరాలు ఉండగా, కాంగ్రెస్ హయాంలో అది కోటి ఎకరాలకు చేరిందని తెలిపారు. భూ వ్యవహారాల్లో అవినీతి, కమిషన్ల కోసం నిషేధిత భూముల జాబితాను పెంచుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలుచేశారు. హైదరాబాద్‌లో వేలాది ఇళ్లను కూల్చివేసి, ఒక్క కొత్త ఇల్లు కూడా నిర్మించలేదని దీంతో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతిందన్నారు. పెద్ద నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా, సామాన్య ప్రజల ఇళ్లనే లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డిసోదరుడు తిరుపతి రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పట్నం మహేంద్ర రెడ్డి,మంత్రి వివేక్ నివాసాలను ఎందుకు కూల్చడం లేదు. బిల్డర్స్ ను బెదిరించి డబ్బులు వసూల్ చేస్తున్నారని హైడ్రా సంస్థ సీఎం రేవంత్‌కు వేటకుక్కలా మారిందని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులతోపాటు పలు ఐటీ సంస్థల అంశాలను కేంద్రమంత్రితో చర్చించారు. అనంతరం ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావుతో కలిసి ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. రైల్వే రంగానికి సంబంధించిన కొన్ని సమస్యలు, ఐటీ రంగానికి సంబంధించి కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు కొన్ని సూచనలు చేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ రోజు దక్షిణ మధ్యరైల్వేను పునర్విభజన చేసే కార్యక్రమం ఉందన్నారు. ఖాజీపేటలో రైల్వే డివిజన్ కావాలని వరంగల్, ఖాజీ పేట ప్రజలకు కోరిక . దయచేసి ఖాజీపేటలో ఒక రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. మా ప్రతిపాదన కాదు.. రైల్వే ఉద్యోగులు, నిపుణులు చేస్తున్నప్రతిపాదన. మేము చేసిన ప్రతిపాదనలో ఖాజీపేట, బల్లార్ష , పెద్దపల్లి-నిజామాబాద్, ఖాజీపేట-ఎర్రుపాలెం, ధోర్నకల్-మణుగూరు, మోతమర్రి-విష్ణుపురం, ఖాజీపేట-వంగపల్లి సెక్షన్లుండాలని సూచించామని.. రైల్వే ఉద్యోగులు కూడా ఈ విషయంలో సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. 900 కిలోమీటర్లు మాత్రమే ఉండే గుంటూరును ఒక డివిజన్‌గా చేస్తామన్నారు. మాకు ఆ విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదు. అట్లాగే 2200 కిలోమీటర్ల పొడవుతో విజయవాడ-గుంతకల్ పనులు జరుగుతున్నయి. ఖాజీపేటలో దాదాపు 2 వేల కిలోమీటర్ల ట్రాక్ ఉంది. దీన్ని కూడా డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మేం కోరామన్నారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కూడా కొత్తగూడెం డివిజన్ ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని కేంద్రమంత్రికి వివరంగా రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగిందని కేటీఆర్ తెలిపారు. ఖాజీపేట డివిజన్ అనేది డిమాండ్‌గా, కొత్తగూడెం డివిజన్ మరో డిమాండ్‌గా సాధ్యాసాధ్యాలు పరిశీలించి ఏ రకంగా చేస్తే బాగుంటుందో న్యాయం చేయాలని వారిని కోరడం జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రస్తుతం కన్నెపల్లి వద్ద తగిన నీటి మట్టం ఉన్నందున పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని ఎత్తిపోయే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతులకు నీరు అందించడం లేదన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో గ్రౌటింగ్ పూర్తయిన తర్వాత పరిమిత స్థాయిలో నీటిని నిల్వ ఉంచి మూడు పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజినీర్లు సూచించారని తెలిపారు. కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదిక రాజకీయ ప్రేరేపితమైందని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే 48 గంటల్లో నివేదిక ఇచ్చారని, అందుకే దానిని బీఆర్ఎస్ ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ కాదుం ఎన్‌డీఏ రిపోర్ట్ అని ఎద్దేవా చేశారు. రూ.8.5 కోట్లతో కాఫర్ డ్యామ్ నిర్మిస్తే నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని ప్రభుత్వ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తుమ్మిడిహెట్టి సాధ్యం కాకపోవడంతోనే నిపుణుల సూచనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేశామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటీ ఉద్యోగాల సంఖ్య తగ్గిపోయిందని కేటీఆర్ ఆరోపించారు.

## యాంటీ-పేపర్ లీక్ బిల్లు భారత పార్లమెంట్ చరిత్ర నిలిచిపోతుంది

ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో చీూ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. కానీ ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పైపై మెరుగుల కోసమే ఈ బిల్లును తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాయి. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన యాంటీ-పేపర్ లీక్ బిల్లు భారత పార్లమెంట్ చరిత్రలో నిలిచిపోతుందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. విద్యార్థులు, యువత పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ బిల్లు నిదర్శనం అన్నారు. యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై లోక్ సభలో చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ సందర్భంగా మాట్లాడిన జితేంద్ర సింగ్.. యూపీఏ హయాంలో ఎన్నోసార్లు పేపర్ లీకేజీలు జరిగాయని 2012లో ఎయిమ్స్ ఎంట్రన్స్ పేపర్ లీకేజీ జరిగిందన్నారు. 2010లో యూపీలో బీఈడీ పేపర్ లీకేజీ, గతంలో తమిళనాడులో పీఎస్సీ పేపర్ లీకేజీ జరిగిందని గుర్తు చేశారు. ఎన్నో ఎంట్రన్స్, పరీక్షలు, ఉద్యోగ పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయని పేపర్ లీకేజీలు క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని అన్నారు. లీకేజీలను అరికట్టేందుకు గతంలోనూ ప్రయత్నాలు జరిగాయని లీకేజీలు నిరోధించేందుకు 1992, 2010లో కొన్ని ప్రయత్నాలు జరిగాయన్నారు. ఆ ప్రయత్నాలు ఎందుకు పూర్తి కాలేదో ఆనాటి పాలకులు సమాధానం చెప్పాలన్నారు. నిందితులను కఠినంగా శిక్షించేలా ఈ బిల్లులో నిబంధనలు రూపొందించామని, దోషులకు జైలు శిక్షను పదేళ్లకు పెంచినట్లు చెప్పారు. అలాగే లీకేజీ గ్యాంగ్ లకు జరిమానాను రూ. కోటి నుంచి రూ. 10 కోట్లకు పెంచామన్నారు. లీకేజీ కేసుల విచారణకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశామన్నారు. ఈ బిల్లు ద్వారా సత్వర న్యాయం జరుగుతుందన్నారు. లీకేజీలు అరికట్టేందుకు నందన్ నీలేకని ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ వేశామన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో శ్రమిస్తున్నట్టు చెప్పారు. పాల్గొన్న లోకేశ్, జగన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు నేను సిద్ధం.

## మంత్రి పదవికి రాజీనామా చేసిన వ్యక్తికి ఘన స్వాగతమా?

లోక్‌సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నపత్రం లీక్ కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబా లకు న్యాయం జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను ఎవరూ తీరుస్తారని కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు. ఆ తల్లిదండ్రులు ఎంతో ఆవేదనతో ఉన్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై యువత ఆగ్రహంతో ఉందని అన్నారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై దాడి చేయాలని ఎవరు ఆదేశించారని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దమనకాండకు సమాధానం చెప్పాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. వారిపై టియర్ గ్యాస్ ఎందుకు ప్రయోగించారు.. అలాగే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందంటూ కేంద్రానికి ప్రియాంక గాంధీ వరుసగా ప్రశ్నలు సంధించారు. ఈ ఆందోళన చేసిన విద్యార్థులు తీవ్రవాదులు కాదు కదా? అంటూ కేంద్రంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయాల్సిన అవసరం ఏమిటని కేంద్రాన్ని నిలదీశారు. ప్రశ్నాపత్రాల లీక్‌తో పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీక్ ఘటనలకు కారణమైన మాఫియాను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పేపర్ల లీక్‌ల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ల లీక్‌లతో వేల మంది విద్యార్థుల ఆత్మస్థైర్యం దెబ్బతిందని ప్రియాంక గాంధీ ఆందోళన చెందారు. 152 సార్లు పేపర్ లీక్స్ జరిగాయని.. అయినా ఒక్కరిపైనా కూడా చర్యల్లేవని కాంగ్రెస్ ఎంపీ పెదవి విరిచారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో విద్యాశాఖ కేటాయింపులను తగ్గిస్తు న్నారని విమర్శించారు. దేశంలో యువత ఏం కోరుకుంటోందో అర్థం కావట్లేదని ప్రధాని మోదీకి ప్రియాంక గాంధీ చురకలంటించారు. మహిళలను అవమానించిన ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ కేటాయించారని ఆరోపించారు. దేశంలో పరీక్షా విధానం ఘోరంగా విఫలమైందని అన్నారు. మార్చుకో వాల్సింది కెమెరా యాంగిల్స్ కాదంటూ మోదీకి సూచిం చారు. తన మనసు లోని యాంగిల్స్‌ను మార్చుకోవాలని మోదీకి స్పష్టం చేశారు. రూ. 24 లక్షల కోట్ల అబద్ధపు పెట్టుబడుల ప్రచారం, 4,520 ఎంఎస్ ఎంఈల మూతతో లక్షలాది మంది ఉపాధి కోల్పో వడం, రోజుకు రూ. 492 కోట్ల చొప్పున చేసిన రూ. 3.59 లక్షల కోట్ల అపారమైన అప్పులు, దేశంలోనే నంబర్ వన్ స్థానానికి చేరిన ద్రవ్య లోటు, రోజురోజుకూ దిగజారుతున్న శాంతిభద్రతలు, నిర్లక్ష్యం, డీ ఎస్సీ నిర్వహణలో భారీ అక్రమాలు. . పబ్లిసిటీలో పీక్స్‌లో ఉం టూ, పనితీరులో దయనీయ స్థితికి దిగజారిన కూటమి ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో జరిగిన పెట్టుబడులు, అప్పులు, ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే

బలోపేతం కావడం శుభపరిణా మమని, చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరుతుండటం మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఆయన... అనేక దేశాలు క్రిస్టియన్, ముస్లిం దేశాలుగా మారినా సనాతన ధర్మాన్ని ఏ శక్తీ నిర్మూలించలేక పోయిందని అన్నారు. ప్రస్తుతం యువజన ఉద్యమాల ముసుగులో విదేశీ నిధులు సేకరిస్తూ దేశాన్ని విభజించేందుకు కొన్ని కుట్రలు సాగుతున్నాయని, దేశ సమగ్రతను కాపాడు కోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రతి పదేళ్లకు ఒకసారి సాధారణంగా జరిగే ప్రక్రియ మాత్రమేనని, దీనిని అడ్డుపెట్టుకుని అనవసర భయాం దోళనలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి ఒడిదుడుకులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలనే హైకోర్టు తీర్పును బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు స్వాగతించారు. హైకోర్టు తీర్పు సీఎం రేవంత్‌కు చెంపదెబ్బ అంటూ మండిపడ్డ రాంచందర్ రావు.. హైడ్రాను సైతం బ్యాన్ చేయాలన్నారు. హైడ్రాను ఏర్పాటు చేసింది రేవంత్‌రెడ్డేనని, అధికారాన్ని పావులా వాడుకున్నారని ధ్వజమెత్తారు. దీనికి పూర్తి బాధ్యత రేవంత్‌రెడ్డినే వహించాలన్నారు. 'హిట్లర్ స్ఫూర్తితో హైడ్రా తెచ్చాం అని రేవంత్ గొప్పగా చెప్పుకున్నారు. ఇప్పటికీ 63 సార్లు కన్టెంప్ట్ ఎదుర్కున్నారు రంగనాథ్. హైడ్రా కేవలం పేదల ఇండ్లు కూల్చడానికి ఉంది.. పెద్దల జోలికి పోవట్లేదు. అసలు హైడ్రాను బ్యాన్ చేయాలి' అని డిమాండ్ చేశారు రాంచందర్‌రావు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సూర్యాపేట జిల్లా హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని అన్నారు. దక్షిణ తెలంగాణ బీజేపీ బలోపేతం కావడం శు భపరిణామం అని చెప్పారు. విద్యావంతులు పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పుకోరుకు ంటున్నారని అన్నారు. అంతేకాకుండా ప్రపంచంలో చాలా దేశాలు ముస్లిం, క్రిస్టియన్ దేశాలుగా మారాయని కానీ సనాతన ధర్మాన్ని ఎవరూ ఏం చేయలేకపోయారన్నారు. దేశాన్ని విడగొట్టే కుట్రలు జరుగుతున్నాయని, సనాతన ధర్మాన్ని ఎవరూ మార్చలేరని వ్యాఖ్యానించారు. యువత పేరుతో దేశాన్ని విడగొట్టే ప్రయత్నం జరుగుతుందని చెప్పారు. అమెరికా, దుబాయ్ లాంటి దేశాల నుండి ఫండింగ్ జరుగుతోందని అన్నారు. దేశం ఐక్యత కాపాడాలంటే ప్రజలు అంతా కలిసి ఉండాలని చెప్పారు. సర్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దేశ భద్రతకు ముప్పు వాటిల్లితే సహించం అని చెప్పారు. సర్ ప్రక్రియ ప్రతి పదేళ్లకు ఒకసారి జరుగుతుందని, దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిర్బంధించినట్లు లేదా అరెస్టు చేసినట్లు వార్తలు రావడంపై కాకరోచ్ జనతా పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. నిరసనకారులపై ఎలాంటి శిక్షాత్మక చర్యలు తీసుకోమని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టు కోవాలి అని వ్యాఖ్యానిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని మరియు ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరి ంచుకోవాలని కేంద్రాన్ని కోరింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం నిరసనకారులపై ఎటువంటి చర్యలు తీసుకోబోమని ఇచ్చిన హామీలతో సహా తమ డిమాండ్లను కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో సీజేపీ నిరసన విరమిస్తున్నట్లు ప్రకటించిన రెండు రోజులకే ఈ ప్రకటన వెలువడింది.

## రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి..

---- రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 28 : ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఉద్యాన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్‌తో పాటు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్చువల్‌గా ప్రారంభించి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శాఖాపూర్ (వై) గ్రామ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అధిక ఆదాయం సాధించాలంటే ఉద్యాన పంటల సాగు లాభదాయకమని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కరవు పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి జలాశయాలు నిండితేనే సాగునీరు విడుదల చేసే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం సాగునీటి లభ్యతపై రైతులు ఆశలు పెట్టుకోకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.కందులు, మినుములు, వేరుశెనగ వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా వనపర్తి వేరుశెనగకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల సూచనలు తీసుకుంటూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులకు మినుముల విత్తనాలను పంపిణీ చేశారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులు, వ్యవసాయ శాఖ అధికారులకు ప్రశంసా పురస్కారాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి విజయభాస్కర్, గ్రామ సర్పంచి నికిత, తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి.



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షులు డా క్టర్ ఎంఏ లతీఫ్,

వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 28:తెలంగాణ ఉద్యమ కారులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎంఎ లతీఫ్ కోరారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తెలంగాణ ఉద్యమకారు లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీ వేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కమిటీ పేరుతో కాలయాపన కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా, మండల,ప్రతి గ్రామంలో తెలంగాణ కోసం ఉద్యమం చేసిన నిజమైన ఉద్యమకారులకు గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల న్యాయపరమైన హక్కులను నెరవేర్చాలని. ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలంతో పాటు 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని, ఉద్యమంలో పాల్గొని కేసులు అయిన వారితో పాటు ఎఫ్,ఐ,ఆర్, బైండోవర్ లేని ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఉద్యమకారుని కేకే కమిటీ వారి ప్రతినిధులతో రాష్ట్ర వ్యాప్తంగా వారిని గుర్తించి న్యాయం చేయాలన్నారు. అమరులైన కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు .

## ఎల్ నీనో ప్రభావం నేపథ్యంలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి: కలెక్టర్ కె. హైమావతి




సిద్దిపేట, జూలై 28( లోకల్ గైడ్): ఎల్ నీనో ప్రభావంతో ఆగస్టు చివరి వారం నుంచి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు.హైదరాబాద్ నుంచి నిర్వహించిన రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పంట మార్పిడి, ఎల్ నీనో ప్రభావం, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, ఆయిల్ పామ్ సాగుపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండలం నర్మేట రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి సాగును తగ్గించి కందులు, పప్పుధాన్యాలు, రాగులు, సజ్జలు, కొర్రలు, ఇతర మిల్లెట్లు వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఒక ఎకరం వరికి అవసరమైన నీటితో ఐదు ఎకరాల ఆరుతడి పంటలు సాగు చేయవచ్చని తెలిపారు.నర్మేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉన్నందున రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేపట్టి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని, అంతర పంటలను కూడా సాగు చేసుకోవచ్చని సూచించారు.వర్షపు నీటిని సంరక్షించేందుకు వీబీ–జీరామ్ పథకం కింద ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, రూఫ్ వాటర్ రీచార్జ్, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలను ఏర్పాటు చేసి ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు సమిష్టిగా పనిచేసి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఏఓ మల్లయ్య, నంగునూరు ఏఎంసీ చైర్మన్ యాదగిరి, సర్పంచ్ స్వాతి, పీఏసీఎస్ చైర్మన్ కోలా రమేష్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అలుగుబెల్లి వెంకట్ రెడ్డి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ నల్గొండ పట్టణంలోని శాంతి నగర్‌కు చెందిన మాజీ సర్పంచ్ అలుగుబెల్లి వెంకట్ రెడ్డి మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కౌన్సిలర్ అలుగుబెల్లి వనజాత కి , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, దివంగత వెంకట్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## స్వర్గీయ జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించిన మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.పి.వి నరసింహారావు మార్గ్(నెక్లెస్ రోడ్) లో మాజీ కేంద్ర మంత్రి,ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత దివంగత జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా వారి "స్ఫూర్తి స్థల్" వద్ద ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. దివంగత జైపాల్ రెడ్డి గారి కుటుంబ సభ్యులను పలకరించి,వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ జై పాల్ రెడ్డి సేవలను మంత్రి గుర్తు చేసుకున్నారు.మంత్రితో పాటు నివాళులు అర్పించిన వారిలో సీనియర్ నేత,ప్రభుత్వ సలహాదారు వి.హనుమంత రావు,నేతి విద్యాసాగర్ రావు,జూలకంటి రంగారెడ్డి పలువురు నాయకులు ఉన్నారు.జైపాల్ రెడ్డి స్ఫూర్తి స్థల్ వద్ద సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజకీయాల్లో మేధస్సుకు, విలువలకు, నిబద్ధతకు ప్రతిరూపంగా నిలిచిన మహానేత సూదిని జైపాల్‌రెడ్డి గారి 7వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా ఘన నివాళులు అర్పిస్తున్నాను.పదవులకు విలువను తీసుకొచ్చిన నిజాయితీ గల అరుదైన ప్రజానాయకుడు జైపాల్‌రెడ్డి .చిన్న వయసులోనే పోలియో బారిన పడినప్పటికీ అసామాన్య ఆత్మస్థైర్యం, మేధస్సు, వాక్‌చాతుర్యంతో దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఎన్నో శిఖరాలను అధిరోహించింది. మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, చేవెళ్ల నియోజకవర్గాల నుంచి లోక్‌సభకు ఎన్నికై ప్రజల గొంతుకగా నిలిచారు. కేంద్ర సమాచార ప్రసార, పెట్రోలియం, పట్టణాభివృద్ధి శాఖల మంత్రిగా విశిష్ట సేవలందించారు. 1998లో దక్షిణ భారతదేశం నుంచి తొలి ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారాన్ని అందుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనం.అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిష్పక్షపాత వైఖరి, విషయ పరిజ్ఞానం, విలువలతో అందరి గౌరవాన్ని సంపాదించుకున్నారు.రాజకీయాల్లో ప్రత్యర్థులు ఉండొచ్చు కానీ శత్రువులు ఉండకూడదని తన ఆచరణతో నిరూపించిన నాయకుడు ఆయన. అందుకే ఆయనను పలువురు "అపర చాణక్యుడు"గా అభివర్ణించారు.ఎమర్జెన్సీ సమయంలో సిద్ధాంతాల కోసం తన రాజకీయ భవిష్యత్తును సైతం పణంగా పెట్టిన ధైర్యవంతుడు జైపాల్‌రెడ్డి . పదవుల కోసం కాదు, విలువల కోసం రాజకీయాలు చేయాలనే సందేశాన్ని తన జీవితంతో చాటిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను దేశ రాజకీయాల్లో బలంగా వినిపించడంలోనూ, రాష్ట్ర సాధనకు తన అనుభవం, రాజకీయ చాతుర్యంతో సహకరించడంలోనూ ఆయన పాత్ర చిరస్మరణీయం.కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉండగా నల్లగొండ,నిజామాబాద్,మహబూబ్ నగర్ లాంటి పట్టణాల అభివృద్ధికి చేసిన కృషి,అందించిన సహకారం ఆయన దూరదృష్టికి నిదర్శనం. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన అభివృద్ధి అని ఆయన నమ్మారు.నేటి యువత జైపాల్‌రెడ్డి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. అంగవైకల్యం విజయానికి అడ్డంకి కాదని, సంకల్పమే మన గమ్యాన్ని నిర్ణయిస్తుందని ఆయన జీవితం మనకు సందేశం ఇస్తోంది. ప్రజాసేవ పట్ల నిబద్ధత, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావం ఆయన నుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్ప పాఠాలు.ఆ మహానేతకు మరోసారి నా ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నది.



## సి.డి.ఎం.ఎ శిక్షణా తరగతులకు హాజరైన ఇల్లందు మున్సిపల్ పాలక వర్గం




ఇల్లందు జూలై 28: లోకల్ గైడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సి.డి.ఎం.ఎ ఆద్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు హాజరైన ఇల్లందు పురపాలక బృందం కార్యక్రమంలో మున్సిపాలిటీలో తడి–పొడి చెత్త నిర్వహణ,ఇంటింటి చెత్త సేకరణ,పారిశుధ్య నిర్వహణ,పట్టణ ప్రణాళిక,



డి.ఆర్.సి.సి లో ఎరువుల తయారీ,మురుగునీరు నిల్వలేకుండ చేయడం, రహదారులు,కాలువల అభివృద్ధి వార్డుల వారీగా ఇంటి పన్ను,నీటి పన్ను,వ్యాపార పన్నుల సేకరణ తదితర అంశాల పై శిక్షణా నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర డానియల్,వైస్ చైర్మన్ శ్రీ పెండ్యాల రాజు వార్డ్ కౌన్సిలర్లు సైదుమియ,చిల్లా భారతి,రాధా కోరి,గోపగాని రాజు,రేఖ స్వరూప,గందె పద్మ,మెరుగు కార్తీక్,మొగిలి లక్ష్మి,రంప రమ్య,నిరుడు ఉపేంద్ర,సోని బాయి కోరి,ఉల్లింగా విజయలక్ష్మి,ఎం.డి.జాఫర్,నీలపు రమేష్,కొర్లపాటి కిరణ్,కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి,పర్రే స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం...

....7వ వర్ధంతి ఘన నివాళులు నాయకులు సిలివేరు అనిల్



లోకల్ గైడ్ జూలై 28 మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్ మాట్లాడుతూ 7వ వర్ధంతి సందర్భంగానా ఘన నివాళులు అర్పిస్తూఅనిల్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేషంగా కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్ మరోసారి గుర్తు చేశారు...ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్‌లో తనదైన శైలిలో బలంగా గళం విప్పారని అన్నారు. అపారమైన రాజకీయ అనుభవం, విశ్లేషణా సామర్థ్యంతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన నిజమైన ప్రజానాయకుడని కొనియాడారు. రాజకీయ చతురుడిగా, ట్రబుల్ షూటర్‌గా పేరొందిన జైపాల్ రెడ్డి ఎలాంటి క్లిష్ట సమస్య వచ్చినా చాకచక్యంగా పరిష్కార మార్గాన్ని చూపే నాయకుడని పేర్కొన్నారు...తెలంగాణ ఆకాంక్షను జాతీయ స్థాయిలో బలంగా వినిపించడంలో, రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించడంలో. జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో కీలకమైందని సిలివేరు అనిల్ గుర్తు చేశారు. ఆయన ప్రజాసేవ, రాజకీయ విలువలు, నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని అనిల్ అన్నారు.

## ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి జూలై 30న వాక్-ఇన్ ఇంటర్వ్యూ... ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్

ఖమ్మం, జూలై – 28: లోకల్ గైడ్:ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలో ఔట్సోర్సింగ్ విధానంలో ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ కోసం జూలై 30న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలోని మెడికల్ సూపరింటెండెంట్ ఛాంబర్ లో వాక్–ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిప్లొమా ఇన్ ఫార్మసీ (డి.ఫార్మసీ) లేదా బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ (బి.ఫార్మసీ) అర్హత కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన విద్యార్హతల సర్టిఫికెట్లతో నిర్ణీత సమయంలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గురువులకు ఘన సన్మానం

1980--81 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఘనంగా నిర్వహణనాలుగు దశాబ్దాల తర్వాత కలిసిన సహపాఠులు



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1980--81 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సీ పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 22 మంది పూర్వ విద్యార్థులు (6 మంది విద్యార్థినులు, 16 మంది విద్యార్థులు) తమ జీవిత భాగస్వాములతో కలిసి పాల్గొని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. గురువులకు ఘన సన్మానం అప్పటి ఉపాధ్యాయులు గసిగంటి నారాయణ , వారి ధర్మపత్నితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. దామోదర్, గ్రామ ఉపసర్పంచ్ కోక్కు శ్రీనివాస్ సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను మెమెంటోలు, సాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువుని, ప్రధానోపాధ్యాయులను, ఉపసర్పంచ్‌ను శాలువాలు కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి హాజరైన పూర్వ విద్యార్థులు హైదరాబాద్, మధిర, వైరా తదితర ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని చిన్ననాటి స్నేహాన్ని మరోసారి గుర్తుచేసుకున్నారు. పాఠశాల రోజులలోని మధురానుభూతులను పంచుకుంటూ అందరూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు. సమన్వయంతో విజయవంతమైన నిర్వహణ ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహబూబాబాద్‌లో సీనియర్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీ కేదాసు వాసుదేవ్ కన్వీనర్‌గా, శ్రీ బందేల కళింగరెడ్డి ఆర్గనైజర్‌గా, శ్రీ తుళ్లూరి దాసయ్య అడ్వైజర్‌గా, మహబూబాబాద్ జిల్లా లీగల్ సెల్ సీనియర్ అడ్వకేట్ శ్రీ దాసరి నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. భావితరాలకు ఆదర్శం కావాలి ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీ కేదాసు వాసుదేవ్ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు స్నేహబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, భావితరాలకు మంచి సంప్రదాయాన్ని అందిస్తాయని, నేటి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ముఖ్య అతిథి శ్రీ గసిగంటి నారాయణ గారు మాట్లాడుతూ, ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు విలువలు, అనుబంధాలు, గురు–శిష్య సంబంధాల గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. మధుర జ్ఞాపకాలతో వీడ్కోలు సాయంత్రం కార్యక్రమం ముగింపు సందర్భంగా అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, మరలా త్వరలో కలుసుకుందామని మాట ఇచ్చుకుని తమ తమ స్వస్థలాలకు పయనమయ్యారు.ఇట్లుకేదాసు వాసుదేవ్‌ప్రోగ్రాం కన్వీనర్ పూర్వ విద్యార్థి

## దత్తాత్రేయ అభివృద్ధికి 50 లక్షల పనులకు మంత్రి శంకుస్థాపన



నారాయణపేట జూలై 28:నారాయణపేట జిల్లా మక్తల్ మండలం పసుపుల గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులకు మంగళవారం మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.పసుపుల దత్తాత్రేయ ఆలయం ఆధ్యాత్మిక విశిష్టతను మరింత పెంపొందించేలా చేపట్టనున్న అభివృద్ధి పనులు భక్తులకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డి . ఆర్.ఓ.రాజేశ్వరి తహసీల్దార్ సతీష్, అధికారులు రషీద్, వెంకటేశ్ శెట్టి,పసుపుల గ్రామ సర్పంచ్ మహేశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ఓటును సురక్షితం చేసుకోవాలి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కంచె శ్రీనివాస్




నారాయణపేట జూలై 28:ఎన్నికల సంఘం ఇచ్చిన గడువులోగా ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ లో పాల్గొని మీ ఓటును సురక్షితం చేసుకోవాలనీ నారాయణపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు కోరారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతి ఒక్కరికి ఓటు తొలిగి పోకుండా అందర్నీ చైతన్య పరచాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పట్టణ ప్రవాస్ యోజనలో భాగంగా రెండు రోజుల కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సోషల్ వినోద్ గారి నాయకత్వంలో జిల్లా ఉపాధ్యక్షులు కేంచె శ్రీనివాసులు,శక్తి కేంద్రాల ఇన్చార్జిలతో, బి ఎల్ ఏ 2తో సమావేశాలు నిర్వహించి సర్ ప్రక్రియలో అందరూ భాగస్వాములై ప్రభుత్వానికి బి ఎల్ ఓ లకు సహకరించాలని కోరారు. తరువాత కొన్ని బూత్ లను పర్యవేక్షిం చారు.. అక్కడున్న వారిని ఏరకంగా జరుగుతుందని విషయాలను తెలుసుకొని సమాచారం తీసుకోవడం జరిగింది . ఇందులో మీకు మా పార్టీ నాయకులు మిగతా రాజకీయ పార్టీ నాయకులు అందుబాటు లో ఉంటారని ఇది అందరి బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులైన మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి మిర్చి వెంకటయ్య రఘువీర్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి రమేష్ నందు నామాజీ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ
www.localguidenews.com

జనరల్ న్యూస్

బుధవారం - 29 - జూలై - 2026

## గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి , గుత్తా అమిత్ రెడ్డి కి ర్యాలీ నగరంలో ఘన స్వాగతం




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం, ర్యాలీ నగరంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి మరియు గుత్తా అమిత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు శ్రీను యాదవ్ నాగనబోయిన, కరుణాకర్ వంగూరు, శేఖర్ నల్లబోతుల, రవీందర్ గడ్డంపల్లి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతించారు.తెలంగాణ అభివృద్ధి, ప్రవాస భారతీయుల పాత్ర, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి ప్రవాసుల సహకారం వంటి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అతిథులు అభినందిస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయిలు , అసోసియేషన్ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాజేడు అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించిన - ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.

వాజేడు,లొకల్ గైడ్ :- ములుగు జిల్లా వాజేడు మండల స్థాయి సమీక్షా సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, మిషన్ భగీరథ, అంగన్వాడీ, వ్యవసాయం, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అభివృద్ధి, ఆసుపత్రులలో వైద్యం, పశువుల వైద్యం, ఇంకుడు గుంతలు, రోడ్లు తదితర అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. త్వరలో కొత్తగా నూతనంగా పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాము అని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేలా పనులు వేగవంతం చేయాలి అని ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలసిరి పథకంలో భాగంగా ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించుకోవాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు.అందరూ అధికారులు అన్నదమ్ముల లాగా సమన్వయంతో పని చేయాలి. ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం అని ఎమ్మెల్యే అధికారులకు పిలుపునిచ్చారు. గ్రామాలలో విలేజ్ ప్రొఫైల్ ను పంచాయతీ కార్యదర్శులు వెంటనే తయారు చేసి ఎంపీడీఓ కు అందజేయాలని ఆదేశించారు.ఈ మండల స్థాయి సమీక్షా సమావేశంలో డిఆర్డిఏ పీడీ ,డిసిఓ రామ్ మోహన్ రావు , మండల స్థాయి అధికారులు, ఎంపీడీఓ కొండా కృపాకర్ , ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండా 33/11 కేవీ సబ్‌స్టేషన్ వివాదం ముదురింది

### స్థలదాతకు న్యాయం చేయాలని గ్రామస్తుల డిమాండ్ -- విద్యుత్ అంతరాయాలతో ఐదు గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 28 : మండలంలోని భాగ్యనగర్ తండాలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన స్థల వివాదం రోజురోజుకూ ముదురుతోంది. సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం భూమి ఇచ్చిన స్థలదాతకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఈ వివాదాన్ని వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు.సబ్‌స్టేషన్‌కు సంబంధించిన వివాదం కారణంగా పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో భాగ్యనగర్ తండాతో పాటు పొలంపల్లి, ఉసిరికాయలపల్లి, గుట్టకింద గుంపు, అప్పాయిగూడెం తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో వ్యవసాయ పనులు స్తంభించడంతో పాటు తాగునీటి సరఫరా, విద్యార్థుల చదువులు, చిన్న వ్యాపారాలు కూడా తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా స్థలదాతకు న్యాయం చేస్తూనే సబ్‌స్టేషన్‌కు సంబంధించిన వివాదాన్ని శాశ్వతంగా పరిష్కరించాలని విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు :-

సబ్‌స్టేషన్ స్థల వివాదానికి శాశ్వత పరిష్కారం.స్థలదాతకు తక్షణ న్యాయం చేయాలి.విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి.విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలి.సమస్యను వెంటనే పరిష్కరించకపోతే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## పాత బకాయిల పేరుతో ఖాతాలను 'హోల్డ్'లో పెట్టడం అన్యాయం -- సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ

### రైతులు, వితంతువులు, వికలాంగులు, కూలీలు, పింఛన్‌దారులు తీవ్ర ఇబ్బందులు

### హోల్డ్ ఖాతాలను వెంటనే రీ-ఓపెన్ చేయాలని భూక్య శివ నాయక్ డిమాండ్

### సమస్య పరిష్కారం కాకపోతే బ్యాంక్ ముట్టడి, రాష్ట్రవ్యాప్త ఆందోళన హెచ్చరిక



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్ , జూలై 28 : కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు పాత రుణ బకాయిల పేరుతో ఖాతాదారుల బ్యాంకు ఖాతాలను 'హోల్డ్'లో పెట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ వైరా ఇన్‌చార్జి భూక్య శివ నాయక్ ఆరోపించారు. ఈ సమస్యపై ఉమ్మడి మాదారం గ్రామపంచాయతీ రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులు, వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పింఛన్‌దారులు, 100 రోజుల ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, సీఎం సహాయ నిధి లబ్ధిదారులు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు తదితరుల ఖాతాలను పాత అప్పుల పేరుతో నిలిపివేయడం వల్ల ప్రభుత్వం జమ చేస్తున్న సంక్షేమ నిధులు సకాలంలో అందడం లేదని ఆయన అన్నారు. దీంతో ప్రజలు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రైతులకు ప్రభుత్వం అందించే రైతు భరోసా వంటి ఆర్థిక సహాయం కూడా ఖాతాలపై హోల్డ్ కారణంగా అందకుండా పోతోందని, దీంతో రైతులు వ్యవసాయ పనుల కోసం బయట అధిక వడ్డీకి అప్పులు తీసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు దళారులు "మీ పాత బకాయిని మేమే చెల్లిస్తాం" అంటూ లక్ష రూపాయలకు రూ.5 వేల వరకు కమిషన్ వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, తహసీల్దార్‌తో పాటు బ్యాంకుల ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని హోల్డ్‌లో ఉన్న ఖాతాలను రీ-ఓపెన్ చేసి ప్రజలకు న్యాయం చేయాలని శివ నాయక్ డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతులు, కూలీలు, ప్రజలను సమీకరించి బ్యాంక్ ముట్టడి కార్యక్రమంతో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు, 100 రోజుల ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్



ఖమ్మం/రఘునాధపాలెం: లోకల్ గైడ్:రఘునాధపాలెం రైతు వేదికలో నిర్వహించిన "రైతు నేస్తం" 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎస్. దివాకర్, ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో ఆత్మీయంగా ముచ్చటించి, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మరియు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరం ఉండే వరి, మిరప వంటి పంటల సాగును సాధ్యమైనంత వరకు నివారించాలని, తక్కువ నీటి అవసరం ఉండే అపరాలు, కూరగాయలు, చిరుధాన్యాలు మరియు ఇతర స్వల్పకాలిక పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా పెట్టుబడి తగ్గి, ఆదాయాన్ని స్థిరంగా పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ కొంగర వెంకటేశ్వరరావు, ఏడీఏ (ఎఫ్‌టీసీ) శ్రీ ఎం. సతీష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీ కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి ఆశయాలు ప్రతి రాజకీయ నాయకుడికి ఆదర్శం

### మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 28:ఉత్తమ పార్లమెంటేరియన్, కేంద్ర మాజీ మంత్రి, పాలమూరు మట్టిబిడ్డ, దివంగత నేత సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్‌లోని స్ఫూర్తి స్థల్ వద్ద ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. సమకాలీన రాజకీయాల్లో నిష్కళంక నాయకుడిగా, పదవులకే వన్నెతెచ్చిన ఆదర్శప్రాయుడిగా జైపాల్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. అనర్గళమైన వాక్చాతుర్యంతో పార్లమెంటులో తనదైన ముద్ర వేసిన గొప్ప ఉపన్యాసకుడిగా, నిజాయితీ, నిరాడంబరతతో ప్రజాసేవకు అంకితమైన ప్రజా నాయకుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు.పల్లె నుంచి ఢిల్లీ వరకు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించి కల్వకుర్తి ప్రాంతానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు జైపాల్ రెడ్డి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, పార్లమెంటరీ సంప్రదాయాలు, నైతిక రాజకీయాల పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. జైపాల్ రెడ్డి ఆశయాలు, ఆలోచనలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.గీతమ్మను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే అనంతరం ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి గీతను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన పలు సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.జైపాల్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## జైపాల్ రెడ్డి రాజకీయ విలువలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

### 7వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆమనగల్లు కాంగ్రెస్ నాయకులు



లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 28:దేశ రాజకీయాల్లో నైతిక విలువలకు కట్టుబడి, ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి, దివంగత సూదిని జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.జైపాల్ రెడ్డి 7వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంతో కలిసి జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి జాతీయ రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగిన జైపాల్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో విలువలు, సిద్ధాంతాలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. పార్లమెంటులో తన అనర్గళ ప్రసంగాలతో ప్రజా సమస్యలను బలంగా వినిపించడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు.పదవులు వచ్చినా, రాజకీయ పరిస్థితులు మారినా తన సిద్ధాంతాలను విడిచిపెట్టకుండా ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా జైపాల్ రెడ్డి నిలిచారని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి ఒక మార్గదర్శకమని, ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.జైపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు ధనుంజయ, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, నాయకులు అప్పం శ్రీను, కొండల్ రెడ్డి, నిట్ట నారాయణ, వెంకట్ రెడ్డి, విజయ్ నాయక్, కాలే మల్లయ్య, గోల్డ్ రామ్, సేవాదళ్ దశరథం, గాజుల శ్రీను, పర్వతాలు, పూసల వెంకటయ్య, అండేకర్ రాజు, గాజుల సురేష్, అబ్దుల్ అలీమ్, కండె సాయి, అబ్దుల్ కరీం, కొప్పు రాఘవేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం కే.రతంగ్ పాండురెడ్డి




నారాయణపేట జూలై 28:ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం అని ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ లో పాల్గొని ఓటును సురక్షితం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి అన్నారు.ఎస్ ఐ ఆర్ మండల ప్రవాస యోజన లో బాగంగా బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కె రతంగ్ పాండ్ రెడి నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి గ్రామంలో సోమవారం రాత్రి అక్కడే బసచేసి ఎస్ ఐ ఆర్ నుపరిశీలించారు.మంగళవారం ఉదయం జాజాపూ ర్, బైరాంకొండ గ్రామాల్లో పర్యటించి బూత్ ల వారిగా ఎస్ ఐ ఆర్ ను అడిగి తెలుసుకున్నారు. పలు బూత్ లలో వందశా తం పూర్తి కావడంతో బి ఎల్ ఓ లను అభినందించి సన్మానించారు.మిగిలిన వారితో త్వరగా గడువు లోపు పూర్తి చేయించాలని అందుకు బిజెపి బి ఎల్ ఓ లు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జ్యోతి సాయిబన్న , సీనియర్ నాయకులు వెంకట్ రాము లు,చంద్రశేఖర్,మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షు డు రామకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, నాయ కులు విఠల్ రావు ,గోవిం దు, శ్రీనివాసులు,రాము, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## జల సిరి కార్యక్రమంపై అవగాహన కల్పించిన సర్పంచ్ శ్రీనివాస్




నారాయణపేట జూలై 28: నారాయణపేట్ జిల్లా దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ పాల్గొనీ గ్రామస్థులకు జలసిరిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా వి బి జి రాంజీ పథకం కింద గ్రామంలో ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, బోర్ రీఛార్జ్ గుంతల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి ఇంకించి నీటి నిల్వలను పెంచడం, భూగర్భ జలమట్టాన్ని మెరుగుపరచడం ఈ కార్య క్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రతి గ్రామస్థు డు ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకుని నీటి సంరక్షణలోభాగస్వాములు కావాలని సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజప్ప, వార్డు సభ్యులు ఉదయ్ కుమార్, అంజప్ప, శివకుమార్, పంచాయతీ కార్యదర్శి బిందు రాణి, నాయకులు ఆచరప్ప, ప్రవీణ్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసం ఉద్యమిస్తాం,పోరాటాలు మా పంథా

### కాజీపేట రైల్వే డివిజన్ సాధించే వరకు పోరాడుతాం

### మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్.

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై28(లోకల్ గైడ్ న్యూస్):బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఢిల్లీలో జంతర్‌మంతర్ ధర్నా కోసం తరలి వెళ్తున్న బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు ఆయన మంగళవారం ఉదయం కాజీపేట స్టేషన్ వెళ్లి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... పోరాటాలు మా పంథా అని, హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన విధంగా తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధనకు ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీగా మేము ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు పని చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల 40 ఏండ్ల కోచ్ ఫ్యాక్టరీ కలను సాకరం చేసేందుకు పోరాడామని గుర్తు చేశారు. సాధించిన కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని, కాజీపేట రైల్వే డివిజన్ సాధన, భూమి ఇచ్చిన భూ బాధితులకు ఉద్యోగ అవకాశాలు, లోకో పైలెట్లు, రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం వరంగల్ పశ్చిమ నియోజవర్గ పార్టీ శ్రేణులతో కలిసి ఈ నెల 30న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుత ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, బొంగు అశోక్ యాదవ్, జోరిక రమేష్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, ఐనవోలు సర్పంచ్ రఘువంశీ, నాయకులు పులి రజినీకాంత్, పులి విక్రమ్, దువ్వ కనకరాజు, కోంద్ర శంకర్, గబ్బెట శ్రీనివాస్, సుంచు అశోక్, సుధాకర్, అఫ్జల్, పున్నం చందర్ , బరిగెల వినయ్, కిట్టు, నయీం జుబేర్, లడ్డు, గణేష్, రాబర్ట్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలదేవునిపల్లి కి బి ఎస్ ఎస్ ఎల్ టవర్ మంజూరు



నారాయణపేట జూలై 28:నారాయణపేట మండలం తిరుమలదేవునిపల్లి గ్రామానికి బి ఎస్ ఎన్ ఎల్ టవర్ ను భారత్ సంచార నిఘం మంజూరు చేస్తూ ఉత్తర్వు విడుదల చేసిం ది.అలాగే త్వరలోనే టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీ లించి ఒప్పందం కుదుర్చు కోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ టవర్ మంజూరు కావ డంతో ఈ ప్రాంత ప్రజలకు సెల్ ఫోన్ సిగ్నల్ అందుబాటులోకి వచ్చి ఇబ్బందులు తొలగు తాయని ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఎంపీ డి కే అరుణమ్మ చొరవతో బిజెపి రాష్ట్ర నాయకుడు పగుడాకుల శ్రీనివాసులు కృషితో బిఎస్ఎన్ఎల్ టవర్ మంజూరైనందున వాటికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## ఒక్కరు ఓటును సురక్షితం చేసుకోవాలి పగుడాకుల శ్రీనివా సులు



నారాయణపేట జూలై 27:ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా సంపర్క్ అభియాన్ లో బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాకుల శ్రీనివాసులు 24 గంటల పాటు కోయిల్ కొండ మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా వింజమూరు గ్రామంలో ఓ నిరుపేద బిజెపి కార్యకర్త ఇంట్లో ఆత్మీయంగా భోజనం చేసి, అదే ఇంట్లో బస చేశారు. అనంతరం కార్యక ర్తలతో సమావేశమై సర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రాము ఖ్యత, ప్రతి అర్హుడైన ఓట రు పేరును జాబితాలో నమోదు చేయించడం, తప్పులను సరిదిద్దడం, ప్రతి బూత్‌లో పార్టీ కార్య కర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన విధానం గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

## కర్ణాటక మాజీ మంత్రితో మంత్రి వాకిటి శ్రీహరి భేటీ



నారాయణపేటజూలై 28:తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి బోసురాజుతో రాయచూరు లో మంగళవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యా రు. ఈ సందర్భంగా తెలంగాణ.,కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల అభివృ ద్ధికి కీలకమైన కొల్సూరు -- కుర్తికొండ బ్రిడ్జ్ కమ్ బ్యారే జీల నిర్మాణంపై విస్తృతం గా చర్చించారు.కృష్ణా నది పై ప్రతిపాదిత బ్రిడ్జ్ కమ్ బ్యారేజీల నిర్మాణం ద్వారా రెండు రాష్ట్రాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు సాగు, తాగునీటి అవసరాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల అమలుకు పరస్ప ర సహకారంతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు ఆకాంక్షించారు. సాధ్యమైనంత తొందరగా ఈ ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళ్లాల ని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

### సుమారు 100 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 28: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ కోరారు. మున్సిపాలిటీలో పలు ప్రాంతాల్లో పాత విద్యుత్ స్తంభాల స్థానంలో సుమారు 100 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నవించారు.ఎమ్మెల్యే సూచనల మేరకు మంగళవారం కందుకూర్ లో విద్యుత్ శాఖ డీఈ గోపాలకృష్ణను మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ కలిసి ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ సమస్యలపై వివరంగా చర్చించారు. ముఖ్యంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని డీఈ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డీఈ గోపాలకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పూసల సత్యం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి మరింత కృషి చేయాలి

### రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ కానుగుల దశరథంకు ఘన సన్మానం



ఆమనగల్లు, జూలై 28: తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమన్వయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కానుగుల దశరథంను ఆమనగల్లు నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దశరథంను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమం, హక్కులు, ఐక్యత కోసం కానుగుల దశరథం నాయకత్వంలో మరింత సమర్థవంతంగా కృషి జరుగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.సమన్వయ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కానుగుల దశరథం సంఘ అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వం అందించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మండల అధ్యక్షుడు కానుగుల గణేష్, పట్టణ అధ్యక్షుడు దేవరకొండ రమేష్, గౌరవ అధ్యక్షుడు పెరికేటి యాదయ్య, జంపుల యాదగిరి, దేవరకొండ నాగేష్, పెరికేటి కోటయ్య, బాలు, రామచంద్రయ్య, వెంకటేష్, శేఖర్, దీపు, లక్ష్మణ్, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక సంస్కృతిని కాపాడుకుందాం

నిలువురాళ్ల ఎకో టూరి జం పార్కు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీహరి శంకుస్థాపన



నారాయణపేట జూలై 28:చారిత్రక,సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు .నారాయణపేట జిల్లా మక్తల్ నియోజ కవర్గంలోని ముడుమా ల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల ఎకో టూరిజం పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక వారసత్వా న్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆక ర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవస రమైన మౌలిక సదుపా యాలు కల్పించేలా అభి వృద్ధి పనులు చేపడుతు న్నామని చెప్పారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవ కాశాలు కూడా మెరుగుప డతాయని మంత్రి పేర్కొన్నారు ఈ సందర్భం గా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కా లిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వ కారణం అని,యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవా ల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమై న చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాల న్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతి పాదనలు పంపడం జరిగిం దని, ఇందుకు తగిన వస తులు ఏర్పాటు చేయడా నికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్ట ర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగా హన కల్పిస్తామని తెలిపా రు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచా నికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవా లన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవ త్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలా న్ని ఆనాడే రూపొందించా రని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యం లో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్ మణికొండ, అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, సర్పంచ్ బాలరాజు, నర్స ప్ప, తమ్మప్ప, వెంకటేశ్, అధికారులు రషీద్, వెంకటేశ్ శెట్టి, తహసీల్దా ర్,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్



లోకల్ గైడ్ జూలై.28 మహబూబాబాద్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ తొర్రూరు పట్టణంలోని డాక్టర్ గణేష్ స్కాన్ మరియు డెంటల్ హాస్పిటల్ ను, నిర్మల్ హాస్పిటల్ ను, సాయి మల్టీస్పెషల్టి హాస్పిటల్, విజయలక్ష్మి ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో అధికారి ఆసుపత్రి రికార్డులను మరియు సర్టిఫికెట్లను, వ్యాధిగ్రస్తులకు కనీస సౌకర్యాలను పరిశీలించి, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు మరియు డాక్టర్లకు నియమ నిబంధనలు అనుసరించి ఆసుపత్రులను కొనసాగించాలని మరియు అనుమతులు లేకుండా కొనసాగిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి ఎస్ సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారం స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రుల పై చట్టరీత్య చర్య తీసుకుంటామని ఆస్పత్రుల నిర్వాహకులకు, డాక్టర్లకు సూచించి, అనుమతులు లేకుండా నడిపే ఆసుపత్రులను సీజ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజకుమార్, రాకేష్ మనోహర్, కృష్ణ, సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్గొండ జిల్లా కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు.పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, బెయిల్‌పై ఉన్న నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై తరచూ నాకాబందీలు, వాహన



తనిఖీలు నిర్వహించాలని సూచించారు.నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్ట్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బ్లాక్‌స్పాట్‌ల వద్ద అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలని సూచించారు.అలాగే సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలపై వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సున్నితంగా స్వీకరించి చట్టపరమైన చర్యలను వేగవంతంగా చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే విధానంపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ, అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమై శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

## ఆగస్టు 10 జైలు భరో జయప్రదం చేయండి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న జరుగు జైల్ భరో ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు .మంగళవారం నల్లగొండ పట్టణంలో చర్లపల్లి బొడ్రాయి దగ్గర సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరుగు జైల్ భరో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల, కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుంది అని ఆయన అన్నారు ఎందరో పోరాటాల యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగించిన కిట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పోరాటాలకు సిద్ధమవుతా ఉన్నారని ఆయన అన్నారు. కిట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలని అందుకోసం దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జైల్ బరో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రూపొందింది దీన్ని ప్రకారం వ్యవసాయ కూలీలకు కనీసం వంద రోజుల్లో పని కల్పించాలని ఈ పథకాన్ని వచ్చిందని అన్నారు.ఈ పథకాన్ని ఏటా 26 లక్షల కోట్ల పెంచాలని ఆందోళన జరుగుతుండగా కేంద్రం బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ పేరుని తొలగించి విబిజి రాంజీ గా మార్పు చేయడం కాక రాష్ట్ర వాటా పది శాతం నుండి 40 శాతానికి పెంచడం ఘోరమని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పేరు మారిస్తేనో జీవితాలు మారుతాయి కూలీలు పెరుగుతాయి అంటే ఇది పచ్చి అబద్ధమని కేంద్ర ప్రభుత్వం కష్టజీవులని మోసం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకి కొట్లాడి సాధించిన 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చడం, రైతులకి కనీస మద్దతు ధర లేకుండా చేయడం గోరమైన చర్యఅని అన్నారు. ఆగస్టు పదిన జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని కార్మికులు కష్టజీవులు రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ ఉపాధ్యక్షులు గౌరీదేవి మధుసూదన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంజి రాజేష్, జేరిపోతుల సైదులు, రామలింగం వెంకటయ్య శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వనం ఉంటేనే మనం సర్పంచ్:గౌరీ శ్రీనివాస్ గౌడ్ దేవలమ్మ నాగారం లో వన మహోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 28 (లోకల్ గైడ్): రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం మన మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది దానిలో భాగంగానేచౌటుప్పల మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనం ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని ప్రతి ఇంటికి రెండు మొక్కల చొప్పున నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత సైతం తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకంతో అటవీ శాతం పెరిగి పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ అమరావతి, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీఎంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలి బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు వా.రామచంద్రారెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) జూలై 28 ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో పట్టణ మరియు మండల అధ్యక్షులు నరసింహ ముదిరాజ్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో చేయడం జరిగినది??తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుంచి 40 లక్షల మంది విద్యార్థులకు 1500 కోట్ల రూపాయలు ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులను మోసం చేస్తున్నారు ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి విద్యార్థులందరికీ ఫీజు రీయంబర్స్మెంట్ చేస్తానని అదేవిధంగా డిగ్రీ ఆ పై చదివిన ప్రతి విద్యార్థికి 4016 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసి అడ్డదారిన గద్దెనెక్కి తీరా ఈరోజు విద్యార్థులందరికీ ఫీజు రీయంబర్స్మెంట్ మరియు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా ఇంటర్ మరియు పదవ తరగతి మరియు ఇంటర్ పేపర్ లీక్ అయినందుకు విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రిగా బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలి రేవంత్ రెడ్డి ని వారు డిమాండ్ చేశారు?? దీనితోపాటు ఎన్నికల ముందు అయిజ కచ్చితంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని ఇంతవరకు ఊసే లేదు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట కాబట్టి వెంటనే మా యొక్క డిమాండ్లు అయినటువంటి ఫీజు రీయంబర్స్మెంట్ అదే విధంగా నిరుద్యోగ భృతి దానితోపాటు ఐజలో డిగ్రీ కళాశాల ఎస్సీ హాస్టల్ బీసీ హాస్టల్ తక్షణమే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేసి అన్ని అమలు అయ్యేంతవరకు పోరాడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ వడ్డేపల్లి మండల అధ్యక్షులు నాగరాజు రాజశేఖర్ లక్ష్మణ్ గౌడ్, రాజశేఖర్ తూముకుంట అంజి భీమన్న ఖుషి లక్ష్మణాచారి వర్మ శ్రీకాంత్ నేత్ర రామాంజి జగన్ దినేష్ పవన్ వినయ్ ఆచారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి రాష్ట్ర ప్రభుత్వానికి పీడీఎస్‌యూ డిమాండ్ కారేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నిరసన




ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ): లోకల్ గైడ్, జూలై 28 : రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె. గణేష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించాలని కోరారు.మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించి, అక్షయపాత్ర, ఇస్కాన్, మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాల ద్వారా అమలు చేయాలని సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్లు, ఎంఈవోలు, డీఈవోలు, లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి, జీవో నంబర్ 7, 8, 9లను రద్దు చేయాలని కోరారు. ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి నిధులు కేటాయించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని అన్నారు.ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి ఆధునిక మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం, బడి బస్సులు, ఉచిత బస్ పాస్‌లు అందించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి విద్యాసంస్థలో విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, వంట షెడ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ర్యాగింగ్ నిరోధక, డ్రగ్స్ నిరోధక కమిటీలు, ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలైన రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఉచిత ల్యాప్‌టాప్‌ల పంపిణీని అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, యూనిఫామ్‌లు, నోట్‌బుక్‌ల విక్రయ కేంద్రాల దోపిడీని అరికట్టాలని అన్నారు. అలాగే నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ--2020ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల నాయకులు శ్రీహరి, రిషి, విజయ్, చరణ్, లోకేష్, కీర్తన, సోనీ, హర్షిని తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఆదర్శ రైతుకు ఘన సన్మానం




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూలై 28ఈరోజు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ 100వ ఎపిసోడ్లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో ఉత్తమ రైతు అవార్డు నౌరోజీ క్యాంపుకు చెందిన శ్రీ ఎన్ నాగేశ్వరరావు తండ్రి పేరు ఎం మురళి గారు ప్రకృతి వ్యవసాయ విధానంలో వర్మి కంపోస్ట్, జీవామృతం, బీజామృతం, దశపర్ణికషాయం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం ద్వారా వరిలో మైసూరు మల్లికారకం, మామిడిలో వివిధ రకాల పంటలు, దేసి ఆవుల పెంపకం చేస్తూ ఆదర్శంగా ఉన్నందున తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ రైతులను సన్మానించడం జరిగింది. ఈ సన్మానాన్ని గౌరవ కలెక్టర్ జోగులాంబ గద్వాల గారి చేతుల మీదుగా రైతును చెనుగొనిపల్లి రైతు వేదిక గద్వాల మండలంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప గారు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గారు, మండల వ్యవసాయ అధికారి, గద్వాల గారు మరియు ఇతర ఉన్నతి అధికారులు, రైతులు పాల్గొనడం జరిగింది.

## జైపాల్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం వర్ధంతి సందర్భంగా తల్లోజు ఆచారి ఘన నివాళులు



ఆమనగల్లు, జూలై 28: మాజీ కేంద్రమంత్రి, కల్వకుర్తి ప్రాంత ముద్దుబిడ్డ సూదిని జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన స్ఫూర్తి కేంద్రం వద్ద జాతీయ బిజెపి నేత, బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, నిష్కళంక రాజకీయ నాయకుడిగా జైపాల్‌రెడ్డి దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. తన వాగ్ధాటి, మేధస్సు, రాజకీయ పరిజ్ఞానంతో పార్లమెంటరీ వ్యవస్థలో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.కల్వకుర్తి ప్రాంతం నుంచి జాతీయ రాజకీయాల వరకు ఎదిగి, కేంద్ర మంత్రిగా దేశానికి విశేష సేవలందించిన జైపాల్‌రెడ్డి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తల్లోజు ఆచారి పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాస్వామ్య విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, జైపాల్‌రెడ్డి అభిమానులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

## రక్తదానం.. ప్రాణదానంతో సమానం గారావుపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 28:“రక్తం దానం... ప్రాణానికి ప్రాణం” అనే సందేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సహకారంతో, లయన్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగారావుపల్లిలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరంలో 25 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి భాగ్య స్వాములు అయ్యారు.కెనరా బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ముఖ్యంగా 150 సార్లు రక్తదానం చేసిన లయన్ అంజిరెడ్డి సేవలను అభినందిస్తూ, ఆయన సేవా స్ఫూర్తి యువతకు ఆదర్శమని అన్నారు.లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. “అన్ని దానాల్లో రక్తదానం అత్యున్నతమైనది. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలి” అని పిలుపునిచ్చారు.రక్తదానం పట్ల యువతలో మరింత అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర సమయాల్లో రక్తం కొరత లేకుండా ఉండేందుకు ఇలాంటి శిబిరాలను నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ పాష,లయన్ రవీందర్ రెడ్డి, వివిధ యువజన సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## ఎస్ఐఆర్--2026పై ఆమనగల్లు మున్సిపాలిటీలో సమీక్ష

ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించాలి.. ఏఈఆర్ఓ అధికారుల సూచన




లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 28:ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ), మున్సిపల్ కమిషనర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో చేపట్టాల్సిన చర్యలు, ఓటర్ల జాబితా సవరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు.మున్సిపల్ పరిధిలో ఓటర్ల జాబితా పకడ్బందీగా ఉండేలా అధికారులు, బూత్ స్థాయి సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ పరిధిలో ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు.మున్సిపల్ పరిధిలో ఓటర్ల పరిశీలన ప్రక్రియ 88.07 శాతం పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16,967 మంది ఓటర్లలో ఇంకా సుమారు 2,000 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు.అందించాల్సి ఉందని తెలిపారు. మిగిలిన ఫారాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...




లోకల్ గైడ్. ఖమ్మంనేరాల ఛేదనలో మరింత కీలకమైన భాధ్యతలు నిర్వర్తించాలి: పోలీస్ కమిషనర్నేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను సందర్శించిన



పోలీస్ కమిషనర్..నేరాలు, దొంగతనాలు, దోపిడీలు తదితరాలను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... నేరాల ఛేదనలో కీలకంగా వ్యవహరించే సీసీఎస్‌ను పటిష్ఠ పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అంతేకాక ప్రాపర్టీ రికవరీపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు వేగవంతం చేయడానికి క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# ఎస్ ఐ ఆర్ కు ఆగస్టు 3తో గడువు ముగింపు -- ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే సమర్పించి మీ ఓటు హక్కును కాపాడు కోండి-రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్) : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు. ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో, ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తీకరించడంలో, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు. అలాంటి అమూల్యమైన హక్కును పరిరక్షించుకోవాలంటే ప్రతి అర్హ పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు సక్రమంగా నమోదై ఉండేలా చూసుకోవడం అత్యంత అవసరమని ఓ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమం తుది దశకు చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ )కు ఆగస్టు 3వ తేదీలోగా తప్పనిసరిగా సమర్పించాలి. ఇది కేవలం పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాకుండా ప్రతి ఓటరు నిర్వర్తించాల్సిన పౌర బాధ్యత కూడా.



### ఎందుకు సర్...?.

ఎన్నికల సంఘం ప్రతి ఎన్నిక నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఓటరు జాబితాను ఎప్పటికప్పుడు నవీకరిస్తుంది. చిరునామా మార్పులు, కుటుంబ వివరాలు, కొత్తగా అర్హత పొందిన ఓటర్లు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను సక్రమంగా నమోదు చేయడం ద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా సిద్ధమవుతుంది. ఈ లక్ష్యంతోనే ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

### ఎన్యూమరేషన్ ఫారం ఎందుకు సమర్పించాలి?

ఎన్యూమరేషన్ ఫారం ద్వారా ఓటరి వివరాలను ధృవీకరించి, ఓటరు జాబితాలో సరైన సమాచారం నమోదయ్యేలా చూస్తారు. ఈ ప్రక్రియలో ప్రజల సహకారం అత్యంత కీలకం. ఇంటింటికీ వెళ్లి బూత్ లెవల్ అధికారులు ఫారాలను అందజేస్తున్నారు. ప్రతి ఓటరు వాటిని పూర్తిగా నింపి వెంటనే బీఎల్‌వోకు తిరిగి అందజేయాలి.

### ఆగస్టు 3 తర్వాత ఏమవుతుంది?

ఆగస్టు 3తో ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువు ముగియనుంది. గడువులోగా ఫారం సమర్పించని వారి వివరాలు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలనకు గురవుతాయి. ఆ పరిశీలన అనంతరం వారి పేరు ఓటరు జాబితాలో కొనసాగకపోతే, వారు ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. అందువల్ల ప్రతి అర్హ ఓటరు గడువులోగా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి.

### జిల్లాలో పురోగతి ఇంకా పెరగాల్సి ఉంది

రంగారెడ్డి జిల్లాలో ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ ఇంకా గణనీయ సంఖ్యలో ఫారాలు సమర్పించాల్సి ఉంది. ఇప్పటివరకు నమోదైన పురోగతి ఈ విధంగా ఉంది.- ఇబ్రహీంపట్నం -- 68.87%- ఎల్.బి. నగర్ -- 50.75%- మహేశ్వరం -- 53.70%- రాజేంద్రనగర్ - - 55.40%- శేరిలింగంపల్లి -- 53.94%- చేవెళ్ల -- 77.44%- కల్వకుర్తి -- 85.66%-షాద్‌నగర్ -- 83.12%- జిల్లా మొత్తం పురోగతి -- 60.79 శాతం మాత్రమే. అంటే ఇంకా వేలాది మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాల్సి ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో స్పందన మరింత పెరగాల్సిన అవసరం ఉంది.

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పిలుపు

జిల్లా కలెక్టర్ ఽ జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించాలని కోరారు. గడువులోగా ఫారం సమర్పించని వారి వివరాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలనకు గురవుతాయని, అవసరమైన ప్రక్రియ అనంతరం ఓటరు జాబితాలో పేరు కొనసాగకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. చివరి రోజు వరకు వేచి ఉండకుండా వెంటనే బీఎల్‌వోను సంప్రదించి ఎన్యూమరేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.

### ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

ప్రతి కుటుంబం తమ ఇంటిలోని అర్హులందరూ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారో లేదో నిర్ధారించుకోవాలి. బంధువులు, స్నేహితులు, పొరుగువారికి కూడా ఈ విషయాన్ని తెలియజేసి గడువులోగా ఫారాలు సమర్పించేలా చైతన్యం కల్పించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర, పారదర్శక ఓటరు జాబితా రూపొందుతుంది.

### గుర్తుంచుకోండి...

ఎన్యూమరేషన్ ఫారం సమర్పణకు చివరి తేదీ -- ఆగస్టు 3ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత బీఎల్‌వోకు తప్పనిసరిగా అందజేయాలి.గడువులోగా ఫారం సమర్పించని వారి వివరాలు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించబడతాయి.మీ ఓటు హక్కును కాపాడుకోవాలంటే వెంటనే ఎన్యూమరేషన్ ఫారం సమర్పించండి."మీ ఓటు... మీ హక్కు... మీ బాధ్యత. ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కండి."

# స్త్రీ నిధి రుణాల లావాదేవీలు పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే జరగాలి .. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

నూరు శాతం రుణ రికవరీ లక్ష్యంగా సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది పనిచేయాలి

స్త్రీ నిధి కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, జూలై -28లోకల్ గైడ్:మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెంది, తమ ఆదాయాన్ని పెంచుకునేలా సకాలంలో రుణాలను అందిస్తూ, నూరు శాతం రికవరీ సాధించేలా స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి కమిటీ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో సిబ్బంది మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా పరస్పరం అందుబాటులో ఉంటూ మహిళా సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. రుణాల పంపిణీ, రికవరీ ప్రక్రియలో వెనుకబడిన సిబ్బంది పనితీరును అదనపు కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. వచ్చే నెల నాటికి రికవరీ శాతం ఖచ్చితంగా 60 శాతానికి చేరాలని, రాబోయే సమావేశంలో ప్రగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని అన్నారు.'మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే రికవరీ స్త్రీ నిధి రుణ రికవరీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా సాగడానికి మరియు నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు రికవరీ మొత్తాన్ని పూర్తిగా 'మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే సేకరించాలని ఆదేశించారు. యాప్‌పై ప్రతి ఎస్.హెచ్.జి (గూ+) మహిళకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం పట్టణాలలో వార్డుల వారీగా, గ్రామాల్లో వీఓ (ఞూ)ల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మహిళల మొబైల్స్‌లో యాప్ డౌన్‌లోడ్ చేయించి, రికవరీ చేసే విధానాన్ని డెమో (ణవఏశీ) పద్ధతిలో వివరంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీరామ్ మాట్లాడుతూ, గ్రామ సంఘాల్లో స్త్రీ నిధి రికవరీ నిధులను సొంతానికి వాడుకుంటూ దుర్వినియోగానికి పాల్పడిన వీఓఏ లపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి రికార్డులను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమీక్షా సమావేశంలో మెప్మా పీడీ, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ జి. రవీందర్ నాయక్, మెప్మా డీఎంసీ, ఏడీఎంసీ, టీఎంసీ, ఐదు టీఎల్ఎఫ్ మెప్మా సిబ్బంది, 20 మండలాల ఏపీఎంలు, స్త్రీ నిధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# SIR పై కురవి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం




లోకల్ గైడ్ జూలై 28 కురవి మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో కార్యక్రమంపై మండల అధ్యక్షులు కిషన్ నాయక్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ప్రభారి శ్యామ్ సుందర్ శర్మ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ --- కురవి మండలంలోని 56 బూతులలో ఇప్పటికే 90% పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10% పనులను రానున్న 5 నుండి 6 రోజులలో పూర్తి చేస్తామని కురవి మండల ఎమ్మార్వో హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో బిజెపి కురవి మండల ప్రధాన కార్యదర్శులు జన్నె కృష్ణ, కోనతం వెంకటేష్, సీనియర్ నాయకులు కోనతం పెంటయ్య, బుక్క శంకర్ రావు, జన్నె నరేందర్, రాంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరు తడి పంటల వైపు వెళ్లాలి.

జిల్లా కలెక్టర్ పి .చంద్రశేఖర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల వైపు వెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. కొంతమంది రైతులు ఇదివరకే పత్తి, కంది వంటి పంటలు సాగు చేయడం జరిగిందని, అలాంటి పంటల్లో అంతర పంటలు వేసుకోవాలని, తద్వారా పంటల సాగు ఖర్చు తగ్గుతుందని తెలిపారు.మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్వహించిన "రైతు నేస్తం 100 వ ఎపిసోడ్" కార్యక్రమానికి హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కాగా, జిల్లాలోని దోమలపల్లి రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ ఈ



కార్యక్రమానికి హాజరయ్యారు..అనంతరం జిల్లా కలెక్టర్ కార్యక్రమానికి హాజరైన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అల్పపీడనద్రోణి వల్ల సెప్టెంబర్ మాసంలో కూడా వర్షాలు వచ్చే అవకాశం లేదని, అంతేకాక ఎగువ న ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర లలో కూడా వర్షాలు లేనందున, శ్రీశైలం ప్రాజెక్టు నిండే అవకాశం లేదని,అందువల్ల నల్గొండ జిల్లాకు జీవనాధారమైన నాగార్జునసాగర్, ఏ ఎంఆర్పి ప్రాజెక్టులు కూడా నిండే పరిస్థితి లేదని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వాస్తవ పరిస్థితులను గమనించి ఆరు తడి పంటలు వేసుకోవాలని చెప్పారు. ఇదివరకే పత్తి,కంది పంటలు వేసుకున్న వారు అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. వీటితోపాటు, ఉద్యాన పంటలు, కూరగాయల సాగు చేయవచ్చని, ప్రభుత్వం సబ్సిడీపై బిందు పరికరాలను అందజేస్తుందని తెలిపారు. రైతులు ఆరుతడి పంటల కింద సజ్జ, కొర్రలు ,సామలు వంటి పంటలను సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే ఏర్పాటు చేస్తుందని తెలిపార .అంతకుముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు "రైతు నేస్తం 100వ ఎపిసోడ్" లో మాట్లాడుతూ రైతు నేస్తం ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు వాతావరణ పరిస్థితులు, సాగు పద్ధతులు, పంటలు, ఎరువులు, నూతన విషయాలన్నీ రైతుల ముందు ఉంచడం జరుగుతుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, ఆలోచనలు ,అలాగే రైతుల అభిప్రాయాలను పంచుకునేందుకు రైతు వేదికలు సమన్వయ వేదికలుగా ఉన్నాయని, రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బోర్లు ,ఎత్తిపోతల పథకాల కింద, అలాగే సాధారణ వ్యవసాయం ఎలా చేయాలో కూడా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు తెలియజేస్తారని చెప్పారు. ఎల్ నినో దృష్ట్యా రైతులు ఉద్యాన పంటలు,ఆరు తడి పంటల వైపు వెళ్లాలని, సజ్జలు ,సామలు, కొర్రలు వంటి పంటలు నెలరోజుల వరకు నీళ్లు లేకున్నా పండుతాయని, వీటిని అంతర పంటలుగా వేసుకోవచ్చని ,అంతేకాక ఆయిల్ ఫామ్ వల్ల స్థిరమైన ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ తోటలు సాగుకు పురుగుల బెడద, ఎలిమినో , కోతుల బెడద వంటివి ఉండదని అన్నారు .రైతు నేస్తం ద్వారా అందించే వ్యవసాయ యాంత్రీకరణ, పద్ధతులు తెలుసుకుంటూ వ్యవసాయం సాగు చేస్తే త్వరగా వ్యవసాయం ముందుకు వెళు తుందని, రైతులు కష్టాల భారం నుండి తప్పించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా హార్టికల్చర్ డిడి శేఖర్ , హార్టికల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో చోరీ

సి సి కెమెరాల ధ్వంసం అమ్మ వారి ఆభరణాలు ఎత్తుకెళ్లిన దుండగులు



గండిపేట్, జూలై 28 (లోకల్ గైడ్ ): గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామం లోని ప్రసిద్ధ శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో సోమవారం అర్ధరాత్రి దుండగులు సృష్టించిన బీభత్సం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునే భక్తుల నమ్మకాన్ని గాలికి వదిలేసి, ఆలయాన్ని గుల్ల చేశారు.పక్కా పథకం ప్రకారమే ఆలయంలోకి చొరబడిన దొంగలు.. ఆలయంలో ఉన్న హుండీని పగులగొట్టడమే కాకుండా, సాక్షాత్తూ అమ్మవారి ఒంటిపై ఉన్న విలువైన బంగారు, వెండి ఆభరణాలను, ఇతర సామగ్రిని ఎత్తుకెళ్లారు. అంతటితో ఆగకుండా తమ ఆచూకీ ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో ఆలయంలోని సీసీ కెమెరాలకు సంబంధించిన డీడీవీఆర్ ను సైతం వెంట తీసుకెళ్లడం వారి కిరాతకానికి, ముందస్తు ప్లాన్‌కు అద్దం పడుతోంది. ఈ దోపిడీలో సుమారు రూ. 20 లక్షలకు పైగా విలువైన ఆభరణాలు, స్వచ్ఛంద విరాళాల సొత్తు చోరీకి గురైనట్లు తెలుస్తోంది.ఆలయం లోపల ప్రవేశించిన తీరు, డీవీఆర్ ఎక్కడ ఉందో సరిగ్గా గుర్తించి పట్టుకెళ్లడం చూస్తుంటే.. ఈ ఘాతుకానికి పాల్పడింది ఆలయ పరిసరాలపై, రూట్ మ్యాప్‌పై పూర్తిగా అవగాహన ఉన్న స్థానికులు లేదా తెలిసిన వ్యక్తులే అయి ఉంటారని గ్రామ ఆలయ కమిటీ తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తోంది.సంఘటనపై సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులకు ఆలయ నిర్వాహకులు వెంటనే ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు వేగవంతం చేశారు. అమ్మవారి సొత్తును దోచుకెళ్లిన పాపాత్ములను వెంటనే తేల్చి, కఠినంగా శిక్షించాలని ఖానాపూర్ గ్రామస్థులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా సమక్షంలో జిల్లా కేంద్ర గ్రంథాలయానికి జేఈఈ -- ఐఐటీ అధ్యయన పుస్తకాల విరాళం



ఖమ్మం జూలై28:లోకల్ గైడ్:ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల ప్రయోజనార్థం కోసం జేఈఈ మెయిన్స్ , జేఈఈ అడ్వాన్స్ ఐఐటీ మరియు ఇతర ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన విలువైన అధ్యయన పుస్తకాలను శ్రీ తుమ్మా గణేష్ సాయి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ ఐఐటీ ఢిల్లీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ( సి యస్ ఇ ) లో ప్రవేశం పొందిన శ్రీ తుమ్మా గణేష్ సాయి , ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ (ఖమీజ) లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ తుమ్మా ధరణి కుమార్ , కుమారుడు అని పేర్కొంటూ తన విజయానికి ఉపయోగపడిన అధ్యయన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందించడం అభినందనీయమని తెలిపారు . జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల సేకరణను నిరంతరం విస్తరిస్తున్నామని , జేఈఈ , ఐఐటీ , ఎన్ఐటీ , ఐఐఐటీ తదితర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని చైర్మన్ పేర్కొన్నారు . ఉన్నత విద్యలో విజయాలు సాధించిన విద్యార్థులు తమకు ఉపయోగపడిన పుస్తకాలను గ్రంథాలయాలకు విరాళంగా అందించి , భావితర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ (ఖమీజ) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ తుమ్మా ధరణి కుమార్ స్వయంగా పాల్గొని తన కుమారుడు శ్రీ తుమ్మా గణేష్ సాయితో కలిసి అధ్యయన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు అందజేశారు . ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా , శ్రీ తుమ్మా గణేష్ సాయిని అభినందించి ఆయన ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు . అలాగే శ్రీ తుమ్మా ధరణి కుమార్‌ను అభినందిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా విలువైన అధ్యయన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందించిన వారి కుటుంబ సేవాభావాన్ని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు , సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు .

# శ్రీ రంగనాయక స్వామి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలు




చిన్నకోడూరు జూలై 28( లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచలోని శ్రీ రంగనాయక స్వామి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో తెలంగాణ ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించిన బోనాలను తలపై మోసుకుని డప్పు చప్పుళ్లు, మంగళహారతుల నడుమ ఊరేగింపుగా వెళ్లి ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యాభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పబ్బా పరమేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. బోనాల పండుగ తెలంగాణ ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.విద్యార్థినులు ప్రదర్శించిన బోనాల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణతో వేడుకలు ఘనంగా ముగిశాయి.

# సర్ కు ప్రజా ప్రతినిధులు సహకరించాలి

## డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి



గండిపేట్, జూలై 28 (లోకల్ గైడ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి రాజకీయ ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని మంగళవారం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఇప్పటివరకు 81 పోలింగ్ స్టేషన్ లలో నమోదైన మొత్తం 103616 ఓటర్ల గాను 51358 ఓటర్లను డిజిటల్లైజేషన్ పూర్తి చేయడం జరిగిందని వివరించారు. డిజిటల్లైజేషన్ కాబడిన ఓటర్ల నమోదు 50,% నమోదు చేయబడిందని తెలిపారు. మ్యాపింగ్ చేయవలసిన ఓటర్ల వివరాలు 52257 గాను అందరూ పోలింగ్ ఏజెంట్లు నేటినుండి ఆగస్టు మూడో తేదీ వరకు బూత్ లెవెల్ అధికారులకు సహకరించి ఓటర్లు డిజిటలైజేషన్ శాతం పెంపునకు సహకరించాలని ఆయన కోరారు. అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు పోలింగ్ స్టేషన్ వారిగా నమోదు అయినా డిజిటలైజేషన్ వివరాలను అందించారు. నేటి నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు బిఎల్ఓ లు సంబంధిత అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో మణికొండ , పుప్పాలగూడ, ప్రభుత్వ బడులలో, చిత్రపురి, నెక్నెంపూర్, కమ్యూనిటీ హాల్, ఓల్డ్ మున్సిపాలిటీ కార్యాలయం మణికొండ, పోచమ్మ టెంపుల్ కమ్యూనిటీ హాల్ నార్సింగి, వార్డు ఆఫీసు మంచిరేవుల, అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కావున ఎన్యూమరేషన్ పత్రాలను పొందిన వారు తప్పనిసరిగా వాటిని పూర్తిస్థాయిలో పూర్తిచేసి బిఎల్ఓ లకు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సహకరించి ఓటర్లు డిజిటలైజేషన్ వివరాలను సమయానుకూలంగా అందించాలని ఆయన సూచించారు దీనికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు.

# గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు...

....కరెంట్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్



లోకల్ గైడ్ జూలై 28 మహబూబాబాద్ 7వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట గ్రామంలోని 7వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుండటంతో 7వ వార్డు ప్రజల ఇబ్బందులను గుర్తించిన వార్డు సభ్యురాలు పసుపులేటి స్రవంతి సతీష్ సమస్యను గ్రామ సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యుత్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్కు 7వ వార్డు ప్రజలు, వార్డు సభ్యురాలు పసుపులేటి స్రవంతి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజు కోటేశ్వరరావు ఐజు హరిలాల్ ,్ూఐజు రమేష్,ఉప సర్పంచ్ రావి వీరభద్రం, వార్డ్ మెంబర్ స్రవంతి సతీష్,్ూజు రఫీ, సబ్ ఇంజనీర్ సందీప్ , లైన్మెన్ సాగర్ ,కాంగ్రెస్ నాయకులు ధనసరి వీరభద్రం, దేశిని రాంబాబు, రవి మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# నేటి మెగా రక్తదాన శిబిరానికి ఏర్పాట్లు పూర్తి

## డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి



నారాయణపేట జూలై 28 :నారాయణపేట జిల్లా కేంద్రంలో వ్యాస పౌర్ణమిని పురస్కరించుకుని స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఈ నెల 29 న నిర్వహించే మెగా రక్తదాన శిబిరానికి ఏర్పాట్లు పూర్తి చేశామని స్నేహ మిత్రమండలి అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఏర్పాట్లను మిత్రమండలి సభ్యులుపర్యవేక్షించారు.రక్తదాన శిబిరాన్ని జిల్లా కలె క్టర్ ప్రియాంక,ఎస్పీ వినీత్ ప్రారంభిస్తారని తెలిపారు.ప్రతి ఏటా స్నేహ మిత్ర మండలి అధ్వ ర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తూ రక్తదానం చేస్తున్నా మని ఈ సారి సైతం రక్త దాన శిబిరం నిర్వ హిస్తున్న ట్లు తెలిపారు. రక్తదాన శిబిరం సాయి విజయ కాల ని లోని సాయి హనుమాన్ మందిరం వద్ద ఉదయం 9 గంటల నుంచి ప్రారంభిస్తు న్నట్లు తెలిపారు.రక్తదాన శిబిరం లో యువకులు అధిక సంఖ్య లో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదా తలు కావాలని కోరారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట జూలై 28:రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని 'రైతు నేస్తం' కార్యక్రమం చేర వేస్తోందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. మంగళ వారం నారాయణ పేట మండలంలోని జాజాపూర్ రైతు వేదికలో రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసా య శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ వీక్షించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూశాస్త్రీయ వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం అని, రైతులకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడం, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించడం, వ్యవసాయంలో శాస్త్రీయ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమం విజయవంతంగా 100వ ఎపిసోడ్ను పూర్తి చేసుకుందన్నారు. రైతులకు సరైన సమయంలో సరైన సాంకేతిక సలహాలు అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని ఆమె తెలిపారు. రైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తే ఉత్పాదకత పెరగడంతో పాటు సాగు వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అధికారులు నేరుగా రైతులతో మాట్లాడి పంటల సాగు, తెగుళ్ల నివారణ, వాతావరణ మార్పులు, నీటి యాజమాన్యం, వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యాన పంటలు, పశుసంవర్ధక రంగం, మత్స్యశాఖ, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ సాగు, విలువ ఆధారిత వ్యవసాయం వంటి అనేక అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారని ఆమె చెప్పారు. అనంతరం జిల్లాలో ముగ్గురు ఆదర్శ రైతులు, ఇద్దరు వ్యవసాయ విస్తీర్ణ అధికారులను మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్ తో కలిసి కలెక్టర్ సత్కరించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్ వ్యవసాయ శాఖ ఏవో, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం

లోకల్ గైడ్. ఖమ్మంరూరలు, ప్రీ-ప్రైమరీ పోస్టుల నియామకాల్లో భారీ అక్రమాలు -- విజిలెన్స్ విచారణకు బిఆర్ఎస్ డిమాండ్ఖమ్మం జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద మంజూరు చేసే రుణాలు, తెలంగాణలో పాఠశాల విద్యారంగంలో ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు మరియు ఆయా పోస్టుల నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని భారత రాష్ట్ర సమితి పార్టీ తీవ్రంగా ఆరోపించింది. జిల్లాలో తలెత్తిన ఈ అక్రమాలపై తక్షణమే విజిలెన్స్ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రుణాల్లో బినామీల హవా -- నిరుద్యోగులకు దక్కని ఫలాలు స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంఈజీపీ పథకాన్ని జిల్లాలోని కొందరు దళారులు, రాజకీయ నాయకులు మరియు బ్యాంక్ అధికారులు కలిసి పక్కదారి పట్టించారు. సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో దాదాపు 90 శాతానికి పైగా ఎలాంటి యూనిట్లు (పరిశ్రమలు) స్థాపించకుండానే రూ. 10 కోట్లకు పైగా రుణ సబ్సిడీలను బినామీల పేరిట బదిలీ చేసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన మరియు జియో ట్యాగింగ్ నిబంధనలను తొంగలోకి తొక్కి దళారులతో కుమ్మక్కైన జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ అధికారులతో పెద్ద ఎత్తున ఈ రుణాలు మంజూరు చేశారు. నిజమైన అర్హత కలిగిన రాజ, రా, డీజ, మహిళా అభ్యర్థులకు బ్యాంకు లోన్లు ఇవ్వకుండా వేధిస్తూనే, పైరవీకారులకు మాత్రం సబ్సిడీలు క్షణాల్లో విడుదలవుతున్నాయి. ఈ కుంభకోణంపై జిల్లా కలెక్టర్ వెంటనే విజిలెన్స్ విచారణ కమిటీని నియమించాలని, అక్రమాలకు పాల్పడిన సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ సహా బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు, ఆయా




నియామకాల్లో మెరిట్ కు తిలోదకాలు విద్యాశాఖ నిబంధనల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టులను ఎలాంటి ఇంటర్వ్యూలు లేకుండా విద్యా అర్హత (మెరిట్) ఆధారంగా మాత్రమే భర్తీ చేయాల్సి ఉంది. కానీ ఖమ్మం జిల్లాలో విద్యాశాఖ (జిఈఓ) నిబంధనలకు విరుద్ధంగా 30 మార్కులు ఇంటర్వ్యూలకు, ఆయా పోస్టులకు 50 మార్కులు ఇంటర్వ్యూలకు కేటాయిస్తూ కొత్త మార్గదర్శకాలు రూపొందించారు.వంటి ఉన్నత విద్యార్హతలు ఉన్న మెరిట్ అభ్యర్థులను పక్కనపెట్టి, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యేల ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ నియామకాలకు పాల్పడ్డారు. జిల్లా వ్యాప్తంగా భర్తీ చేసిన 114 పోస్టుల అభ్యర్థుల మెరిట్ జాబితా, ఇంటర్వ్యూలలో వేసిన మార్కుల వివరాలను పారదర్శకంగా జిల్లా నోటీస్ బోర్డులో, మండల పరిధిలో మరియు పబ్లిక్ డొమైన్లో బహిర్గతం చేయాలి.ల్లా వ్యాప్తంగా మంజూరైన రుణాలపై, ఆయా యూనిట్ల ఉనికిపై నిష్పాక్షిక విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని, దరఖాస్తు చేసుకున్న 1400 మందికి పైగా నిరుద్యోగుల వివరాలు, వారి విద్యార్హతలు, వేసిన ఇంటర్వ్యూ మార్కులను వెంటనే బహిరంగపరచాలని, ఈ అక్రమాల్లో భాగస్వాములైన ఇంటర్వ్యూయల్, భారీ, బ్యాంకింగ్ మరియు విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, బాధితులైన నిరుద్యోగ యువకుల మరియు అర్హులైన అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని, అవసరమైతే జిల్లా కలెక్టర్ను కలిసి బాధితుల ఆధారాలతో నిలదీస్తామని హెచ్చరించారు." ఈ మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు ఉ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, మాజీ మండల, నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, నాయకులు బిచ్చాల తిరుమల రావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, యలమద్ది రవి, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతుచెంతకు నూతన సాంకేతికతను చేరవేయడమే 'రైతునేస్తం' లక్ష్యం -- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

లోకల్ గైడ్. ఖమ్మంసచివాలయంలో ఘనంగా రైతునేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమం600 రైతువేదికల ద్వారా లక్షలాది మంది రైతుల భాగస్వామ్యంరైతు -- శాస్త్రవేత్త -- అధికారుల మధ్య ప్రత్యక్ష అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదికను విజయవంతంగా నిర్వహిస్తున్నారని సిఎస్ కిశాఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర -- మంత్రి తుమ్మలతోటి రైతుల విజయగాథలను, రాష్ట్ర రైతాంగానికి పరిచయం చేస్తున్న వేదికహైదరాబాద్ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన 'రైతునేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ బి. గోపి, హార్టికల్చర్ ఎండీ యాస్మిన్ బాషా, సహకార శాఖ కమిషనర్ రాహుల్







రాజ్, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు జనయ్య, రాజిరెడ్డి, వివిధ జిల్లాల ఆదర్శ రైతులు, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1600 రైతువేదికల ద్వారా లక్షలాది మంది రైతులు మరియు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మొదటగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రైతునేస్తం కార్యక్రమం 100వ ఎపిసోడ్ విజయవంతంగా పూర్తవడానికి సహకరించిన రైతులకు, శాస్త్రవేత్తలకు, అధికారులకు అభినందనలు తెలిపారు. రైతులు నేరుగా శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పొందేందుకు రైతునేస్తం ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ప్రస్తుత ఎల్-నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయశాఖ రూపొందించిన కంటింజెన్సీ ప్రణాళిక ప్రకారం రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక సలహాలు, ఇతర సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపయోగంగా వదిలేసిన రైతువేదికలను ఉపయోగించి విజ్ఞాన కేంద్రాలుగా మార్చే లక్ష్యంతో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కల్పించి రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు ఒకే వేదికపై ప్రత్యక్షంగా చర్చించే అవకాశాన్ని కల్పించడం ద్వారా రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు.2024 మార్చి 6న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమైన రైతునేస్తం కార్యక్రమం నేటితో 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకోవడం రైతుల విశ్వాసానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు 24,85,581 మంది రైతులు ప్రత్యక్షంగా పాల్గొనగా, వారిలో 5,26,107 మంది మహిళా రైతులు ఉన్నారని తెలిపారు. రెండేళ్ల కాలంలో 2,43,830 మంది అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, మొత్తం 27.30 లక్షలకు పైగా రైతులు కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందారని వెల్లడించారు. రైతువేదికలను డిజిటల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం చేసి రైతులతో ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలను కలిపిన కార్యక్రమం దేశంలోనే ఇదే తొలిసారని మంత్రి పేర్కొన్నారు.ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహించే రైతునేస్తం ద్వారా రైతుల అడిగే ప్రశ్నలకు అదే సమయంలో శాస్త్రవేత్తల నుంచి సమాధానాలు లభిస్తున్నాయని, దీనివల్ల పంటలకు నష్టం కలగకుండానే సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం రైతులకు లభిస్తోందని మంత్రి వివరించారు.ప్రపంచంతో పోటీపడే వ్యవసాయం కోసం సాంకేతిక పరిజ్ఞానం అత్యంత అవసరమని మంత్రి అన్నారు. వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవసరాలు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతునేస్తం ద్వారా రైతులకు వాతావరణ హెచ్చరికలు, జిల్లాల వారీగా అనువైన పంటలు, శాస్త్రీయ సాగు విధానాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం ఒకవైపు ఎల్-నినో ప్రభావం, మరోవైపు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ పరిస్థితులు వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్న మంత్రి, ఇలాంటి పరిస్థితులను ప్రభుత్వం, రైతులు కలిసి సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతును రాజుగా తీర్చిదిద్దడమే రైతునేస్తం కార్యక్రమం లక్ష్యమని స్పష్టం చేశారు.భవిష్యత్తులో నీటి లభ్యత మరింత సవాలుగా మారే అవకాశాలు ఉన్నందున అధిక నీరు అవసరమయ్యే పంటల కంటే ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలను రైతులు పరిశీలించాలని సూచించారు. బోర్ల కింద, ప్రాజెక్టుల కింద ఏ ప్రాంతంలో ఏ పంటలు అనుకూలమో శాస్త్రవేత్తల సూచనల మేరకు సాగు చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి రైతే వెన్నెముక అని, మారుతున్న పరిస్థితులకు అర్థం చేసుకొని శాస్త్రీయంగా వ్యవసాయం చేస్తేనే రైతు ఆదాయం పెరుగుతుందని అన్నారు.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సమాచారం ప్రకారం గత వారం కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసినప్పటికీ, రానున్న రెండు మూడు రోజుల్లో అల్పపీడన ప్రభావంతో ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపారు. అయితే ఈ వర్షాలతో చెరువులు, ప్రాజెక్టులు నిండే పరిస్థితి లేదని, భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం లేదని చెప్పారు. కాబట్టి రైతులు ఈ వర్షాలను చూసి నీటి అవసరం ఎక్కువగా ఉండే వరి వంటి పంటలను విస్తృతంగా సాగు చేయవద్దని సూచించారు.భూగర్భ జలాల పరిస్థితిని జిల్లా, మండలాల వారీగా రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సాధారణంగా జూలై నెలలో 218 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఈ ఏడాది కేవలం 150 మిల్లీమీటర్లు మాత్రమే నమోదై 27 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. సెప్టెంబర్ నెలలో వర్షాలు మరింత తగ్గే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ సందర్భంగా పలువురు ఆదర్శ రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి రైతు రామకృష్ణ మాట్లాడుతూ తక్కువ నీరు, తక్కువ ఎరువులతో అధిక ఆదాయం సాధించే శాస్త్రీయ పద్ధతులను రైతునేస్తం ద్వారా నేర్చుకుంటున్నామని తెలిపారు.జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రాంరెడ్డి మాట్లాడుతూ తాను 80 ఏళ్ల వయస్సులోనూ వ్యవసాయం చేస్తున్నానని, రైతునేస్తం ప్రారంభమైనప్పటి నుంచి ఒక్క ఎపిసోడ్ కూడా మిస్ కాలేదని చెప్పారు. రైతు -- శాస్త్రవేత్త మధ్య ప్రత్యక్ష సంభాషణకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతోందన్నారు.నల్గొండ జిల్లాకు చెందిన అంజిరెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నానని, రైతునేస్తం ద్వారా లభిస్తున్న శాస్త్రీయ సూచనలు తనకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.నాగర్కర్నూల్ జిల్లాకు చెందిన రైతు లావణ్య మాట్లాడుతూ వర్షాధార పంటలకు ప్రత్యామ్నాయంగా మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, కందులు, పెసలతో పాటు ఆవాలు, ధనియాలు వంటి ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు.ఖమ్మం జిల్లాకు చెందిన రైతు సీహెచ్ రామారావు మాట్లాడుతూ ఒకప్పుడు ప్రైవేట్ కండక్టర్గా పనిచేసిన తాను, తక్కువ నీటితో బోడ కాకర సాగు ప్రారంభించి ప్రస్తుతం 20 ఎకరాలకు విస్తరించానని తెలిపారు. రైతులు రైతునేస్తం కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.మహబూబాబాద్ జిల్లాకు చెందిన రైతు వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 2020లో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించానని, ప్రస్తుతం మంచి దిగుబడి, ఆదాయం వస్తోందని చెప్పారు. అడవి జంతువుల బెడద లేకుండా అన్ని పరిస్థితులను తట్టుకునే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ వల్ల విచ్చలవిడి యూరియా వాడకం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు నేస్తం కార్యక్రమం ఎంతో గొప్పదని, భూపాలపల్లి ప్రాంతంలోని రిమోట్ ప్రాంతాలకు కూడా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తల విలువైన సూచనలు చేరుకోగలుగుతున్నాయని ప్రశంసించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తాను కూడా తన ఐదు ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నానని, మరో ఏడు ఎకరాలకు విస్తరిస్తానని తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన ఓ రైతు మాట్లాడుతూ 2022లో ఐదు ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించి ప్రస్తుతం 29 టన్నుల 210 కిలోల గెలల దిగుబడితో రూ.6.53 లక్షల ఆదాయం పొందానని తెలిపారు. అదనంగా ప్రభుత్వ సబ్సిడీగా రూ.2.84 లక్షలు లభించాయని, నాలుగు సంవత్సరాలు పూర్తికాకముందే నెలకు లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తోందని చెప్పారు. ఒకప్పుడు ఈ పంటపై విమర్శలు చేసిన వారే ఇప్పుడు తనను ఆదర్శంగా తీసుకుని ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆదర్శ రైతులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ప్రతి జిల్లాకు 5 గురు ఆదర్శరైతులను ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి .

--- ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ (టీడబ్ల్యూజె ఎఫ్ )నేతలు.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 28: కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు పలువురు కేంద్ర మంత్రులను, పార్లమెంట్ సభ్యులను కలిసి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సోమవారం జంతర్ మంతర్ లో ధర్నా నిర్వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు మంగళవారం కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, బీఆర్ ఎస్ పార్టీకి చెందిన వద్దిరాజు రవిచంద్ర తదితరులకు వినతిపత్రాలు అందజేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉన్న రైల్వే రాయితీ పాస్ లను గత కోవిడ్ సందర్భంగా రద్దు చేశారని, ఈ సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తూ జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని వారు కోరారు. జర్నలిస్టులకు, సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించడ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఆయా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, పర్వాల సమ్మయ్య గౌడ్, కె.రమాదేవి, పద్మనాభరావు,నాయకులు గోపాల్, మెయిజ్ , వనపర్తి జర్నలిస్ట్ బాలరాజు తదితరులు ఉన్నారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న తుంబూరి దయాకర్ రెడ్డి



లోకల్ గైడ్. ఖమ్మంకూసుమంచి:కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది... ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషకరం.గ్రామ ప్రజలందరికీ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేల వెంకటరెడ్డి, కోట రామయ్య రెడ్డి, చిన్న వీర, ఉదయ్ యువజన కాంగ్రెస్ నాయకులు కొండా మహిపాల్, శేఖర్ రెడ్డి, మహమ్మద్ పాషా, తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎంఎస్ఎఫ్ కమిటీల నిర్మాణానికి శ్రీకారం

- విద్యార్థి సమస్యల పరిష్కారామే లక్ష్యంగా..

- సెప్టెంబర్ 8న 'చలో హైదరాబాద్'కు సిద్ధం కావాలి.- వికారాబాద్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ.

లోకల్ గైడ్/తాండూరు: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎంఎస్ఎఫ్‌ను గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఎంఎస్ఎఫ్ వికారాబాద్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం తాండూరు పట్టణంలో నిర్వహించిన ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో నూతన ఎంఎస్ఎఫ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థి సమస్యలపై ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయడంలో జాప్యం చేస్తోందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలను డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 8న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కన్వీనర్ వెంకట్ మాదిగ, యాలాల్ మండల కన్వీనర్ జానీ మాదిగ, పెద్దేముల్ మండల కన్వీనర్ అరవింద్ మాదిగ, బషీరాబాద్ మండల కన్వీనర్ శ్రీరామ్ మాదిగ, జిల్లా కో-కన్వీనర్ భరత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు మహేష్ మాదిగ, రమేష్ మాదిగ, లాజర్ మాదిగ, నరేష్ మాదిగ, ప్రకాష్ మాదిగ, సాయి మాదిగ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి:
## - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

లోకల్ గైడ్/తాండూరు: నియోజకవర్గంలో ప్రజలకు, రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామాలు, పట్టణాల్లో విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, లూజు విద్యుత్ వైర్లను వెంటనే సరిచేయాలని సూచించారు. రైతులకు నిర్ణీత సమయాల్లో నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యవసర విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించాలని, నియోజకవర్గంలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యుత్ కనెక్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ రవి ప్రసాద్, డీఈ సూర్య నాయక్, ఏడీ శంకర్ నాయక్, వివిధ మండలాల ఏఈలు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## భారీ కుంభకోణం జరిగిందని
## బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 28 (లోకల్ గైడ్ తెలంగాణ )సుల్తానాబాద్ మండల కేంద్రంలోని స్ ర్ గార్డెన్స్ లో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో హెచ్‌డటీ (హెటీ) గోదాముల ద్వారా కేవలం ఒకే సంవత్సరంలో కరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లలో సుమారు రూ.700 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆరోపించారు. ఈ అంశంపై ఈడీ (ఇది ), విజిలెన్స్, కేంద్ర ప్రభుత్వం న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లి భారతీయ జనతా పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ప్రతి 290 క్వింటాళ్ల లోడ్‌కు రూ.18,000 చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో రైస్ మిల్లర్లు, గోదాం నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై రైతులను తీవ్రంగా దోచుకుంటున్నారని విమర్శించారు.ఎఫ్సీఐ అన్ని ఖర్చులు భరిస్తున్నప్పటికీ రైతులపై అదనపు భారం ఎందుకు మోపుతున్నారని ప్రశ్నించారు. ఒక్కో లారీపై రైతు రూ.18 వేల వరకు నష్టపోతున్నా అధికారులకు పట్టడం లేదని మండిపడ్డారు.సీఎంఆర్ ధాన్యాన్ని గోదాముల్లో అన్‌లోడ్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న నిర్వాహకులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గోదాముల వద్ద జరుగుతున్న అక్రమ వసూళ్లు అధికారులకు కనిపించడం లేదా అధికారులు కుమ్మక్కు కాకపోతే సీఎంఆర్ అప్పగించని రైస్ మిల్లులపై, ధాన్యాన్ని స్వీకరించని గోదాం నిర్వాహకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రం నుంచి గోదాం వరకు, వడ్ల గింజ బియ్యంగా మారే ప్రతి దశలో అవినీతి, అక్రమాలు, దోపిడీ జరుగుతున్నాయని ఆరోపించారు. ఎఫ్సీఐ నిధులను దుర్వినియోగం చేసి వందల కోట్ల రూపాయలు దోచుకున్న వారిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలని కోరారు.ఈ భారీ కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను కేంద్ర ప్రభుత్వానికి, ఈడీ (ఇది ), సీబీఐ (సిబిఐ )లకు అందజేస్తానని, దోషులను శిక్షించే వరకు వెనక్కి తగ్గబోనని, ఎలాంటి బెదిరింపులకు లొంగబోనని, రైతుల కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తానని గొట్టిముక్కుల సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్, కాసాగోని నిర్మల, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు రఫీక్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అరుణ్ రంజా, కొల్లూరి సంతోష్, బండారి లత, మెండే శంకరయ్య, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, ఉషణ అన్వేష్, పెరక రమేష్, ఏనుగు రాజిరెడ్డి, మారం రమేష్, దాసరి వెంకటేష్, నల్లవెల్లి శంకర్, వడ్లకొండ శశివర్ధన్,శాలిగంటి కొమురయ్య,దాసరి చందు, వీరగోని కిరణ్, కొత్తూరు సంపత్,సుబ్బని సురేష్,రమేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, ఈర్ల ప్రశాంత్, ఈనెంకా వేంకటేష్, కరెంగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ పోటీ విజేతలకు మెడల్స్ అందజేత




నారాయణపేట జూలై 28:సైక్లింగ్ పోటీ లో విజేతలకు మంగళవారం మెడల్స్,సర్టిఫికెట్లు అందజేశారు. అస్మిత ఖేలో ఇండియా సౌత్ జోన్ కోఆర్డినేటర్ పాషాబై, తెలంగాణ సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో గత నెలలో నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణం లో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి 5 కి.మీ. రోడ్డు స్పీడ్ సైక్లింగ్ ఉమెన్స్ పోటీలునిర్వహించారు.ఈ పోటీలో మాగనూరు మండలం జడ్పీహెచ్ఎస్ వడ్ వాట్ పాఠశాల బాలి కలు మమత, అశ్విని, శ్రావ ణి, మహేశ్వరి, స్పంద న ,నవ్య శ్రీ, దివ్య, కృష్ణవే ణి, నర్మదా, చందు, అక్షర, అమృత, రజిత ,నవ్య పాల్గొ నందులకు పాఠశాల లో సైకిలింగ్ మహిళ రైడర్స్ కు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, ఉపాధ్యక్షులు అడ్వకేట్ నరేందర్ సాగర్, జి. శివకుమార్, అంజి బై, పాఠశాల హెచ్ఎం పురుషోత్తం సర్టిఫికెట్స్ ,మెడల్స్, అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మాట్లాడుతూ సైకిలింగ్ సర్టిఫికెట్స్ చాలా విలువైనవని ,స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలలో, స్పోర్ట్స్ స్కాలర్షిప్ కొరకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని, నారీ శక్తిని, క్రీడా ప్రతిభను చాటి న సైకిలింగ్ మహిళా రైడర్స్ను అభినందించారు.హెచ్ఎం పురుషోత్తం, అడ్వకేట్ నరేందర్ సాగర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని సమాజంలో గౌరవం ఉంటుందని స్పోర్ట్స్ కోటాలో సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయిని తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పిడి రేణుక, అమ్మన్న, శ్రీనివాస్, భీమిరెడ్డి, శ్రీనివాసరావు, రాంగోపాల్, రవీందర్, శివకుమార్, మోహన్రావు, క్రాంతి కుమార్, మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

# షాదీఖానా కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం కేటాయిస్తే, కాంగ్రెస్ లాక్కొంది

మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై28(లోకల్ గైడ్ న్యూస్):మైనార్టీల పోరాటం, బీఆర్ఎస్ శ్రేణుల ఉద్యమం, కేటీఆర్, దాస్యం వినయ్ భాస్కర్ కృషితో మైనార్టీలకు కేటాయించిన స్థలాన్ని తిరిగి సాధించడం జరిగింది అన్నారుఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ము ఉంటే వెంటనే రూ.5 కోట్ల నిధులతో షాదీఖానా నిర్మించాలి. బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, మసూద్గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ బాలసముద్రం నందు బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు విలేకరుల సమావేశాన్ని మంగళవారం రోజున నిర్వహించి, మీడియాతో మాట్లాడారు.ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ విభాగం మాజీ అధ్యక్షులు ఎండీ నయీమొద్దీన్ మాట్లాడుతూ..ముస్లిం షాదీఖానా కోసం దాస్యం వినయ్ భాస్కర్, 2022 లో కాజీపేట మండలం న్యూశాయంపేట 579 సర్వే నంబర్‌లో 25 గుంటల స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ 5 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది అన్నారు.. 2023లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చింది, ఈ మూడు ఏండ్లలో షాదీఖానా పనుల్లో పురోగతి లేదు అన్నారు. షాదీఖానా కు కేటాయించిన స్థలాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం , ఇక్కడి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో షాదీఖానాకు కేటాయించిన స్థలాన్ని తిరిగి తీసుకున్నారు. షాదీఖానా విషయంలో 3 ఏండ్ల కాలయాపన చేశారు, అదే విధంగా స్థలాన్ని తిరిగి తీసుకున్నారు... మైనార్టీలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మైనార్టీ విభాగం ఉద్యమంతో నేడు తిరిగి స్థలాన్ని పోరాడి సాధించుకోవడం జరిగింది అన్నారు. కాంగ్రెస్లో మాట్లాడుతున్న కొంత మందికి షాదీఖానా స్థలం ఎక్కడ ఉందో కనీసం అవగాహన ఉందా. అసలు మైనార్టీలకు ఈ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేసింది ఏమీ లేదు అన్నారు.షాదీఖానా స్థలం కేటాయించింది దాస్యం వినయ్ భాస్కర్ , నిధులు కేటాయించింది కేటీఆర్, కేసీఆర్, కాంగ్రెస్ నాయకులకు నేను చాలెంజ్ చేస్తున్నా.... ఒక నెల రోజుల్లో ఈ ప్రభుత్వం 5 కోట్ల నిధులు షాదీఖానాకు తెచ్చే దమ్ము ఉందా... నిధులు తెచ్చి నిర్మాణ పనులు మొదలుపెడుతారా...మాటల కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప చేతలు శూన్యం.420 హామీలు, 6 గ్యారంటీలు అంటూ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు తప్ప చేతలు ఏమీ లేవుమైనార్టీ నాయకులు మసూద్ మాట్లాడుతూ... కేసీఆర్ సర్కారు మైనార్టీలకు తోఫా ఇచ్చిన తోపు సర్కారు, మైనార్టీ లకు దోకా ఇచ్చిన సర్కారు కాంగ్రెస్ సర్కారు. కేసీఆర్ సర్కారు మైనార్టీ లకు రాజకీయ పదవులు, 100 శాతం సబ్సిడీ రుణాలు, వేల కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగింది అన్నారు. వినయ్ భాస్కర్ మైనార్టీ కోసం కుసుల్ ఖానా, మహిళల కోసం కుట్టు మిషన్ లు, మైనార్టీలకు రుణాలు, వరంగల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్ పదవులు, గ్రంథాలయ చైర్మన్ పదవులు అనేకం మైనార్టీలకు ఇవ్వడం జరిగింది. బొక్కలగడ్డ లో మైనార్టీల కోసం వినయ్ భాస్కర్ కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 33 నెలల కాలంలో మట్టెవాడ ఈద్గా పనులు పూర్తి చేయలేక పోయాడు. ములుగు రోడ్‌లో నిర్మాణంలో ఉన్న కుసుల్ ఖానా నిర్మాణాన్ని పూర్తి చేయలేదు అన్నారు.ఉట్టికి ఎగరలేని అమ్మ ఆకాశానికి ఎగిరిందన్నట్టు, ఉన్న పనులు పూర్తి చేయలేనోళ్లు ఏమో సాధించామని ఫోజులు కొడుతున్నారు. భారాసా అంటే ప్రజలకు భరోసా. షాదీఖానా విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ ని వినయన్న నాయకత్వంలో కలిసినం అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే ఉల్లిక్కిపడ్డారు. మా పోరాటం ఉధృతం చేశాం. స్థలాన్ని తిరిగి దక్కించుకున్నాం. ఈ ప్రభుత్వానికి, నాయిని రాజేందర్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే షాదీఖానా స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి, నిర్మాణ పనులు మొదలుపెట్టాలి.ఇమామ్, మౌజమ్ కు జీతాలు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం33 నెలల కాలంలో రేవంత్ రెడ్డి మైనార్టీలకు చేసింది ఏమి లేదు అన్నారు. ఎన్నికల సమయంలో మైనార్టీలకు పదవి ఇచ్చింది అది కూడా కాంగ్రెస్ కు ముస్లింల ఓట్లు కావాలి కాబట్టి,కేసీఆర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ కార్పొరేషన్ లలో మైనార్టీ లకు డిప్యూటీ మేయర్ పదవులు ఇచ్చారు.నాయిని రాజేందర్ రెడ్డికి తన అభివృద్ధి మీద నమ్మకం ఉంటే, ఆయనకు దమ్ము ఉంటే రాజీనామా చేయండి మా మైనార్టీల సత్తా ఏంటో చూపిస్తాం... ఇంకోసారి మైనార్టీల స్థలం జోలికి రావొద్దు, వరంగల్ లో హజ్ హోజ్ కట్టాలి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మైనార్టీల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదు. మంత్రి కి, నాయిని కి మధ్య ఎం ఉన్నా మైనార్టీల కోసం పని చేయండి.షాదీఖానా, హజ్‌హౌజ్ కట్టి తీరాలని మైనార్టీల తరపున బీఆర్ఎస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.షాదీఖానా స్థలాన్ని తిరిగి కేటాయించడం పట్ల మైనార్టీలు సంతోషం వ్యక్తం చేస్తూ.. మిఠాయిలు తినిపించుకున్నారు. టపాసులు కాల్చారు. సమావేశంలో మైనార్టీ కమిషన్ మాజీ మెంబర్ దర్శన్ సింగ్, గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, మైనార్టీ నాయకులు ఎండీ ఖలీల్, ఎస్కే మహమూద్, ఎండీ ఇస్మాయిల్, అబ్బు ఫెరోజ్, తౌసిఫ్, రషద్, తస్లిమ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల నిధులు, గ్రాంట్లపై లోక్‌సభలో స్పష్టతనిచ్చిన కేంద్రం

లోకల్ గైడ్. ఖమ్మం పంచాయతీరాజ్ సంస్థల బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ న్యూ ఢిల్లీ: పంచాయతీరాజ్ సంస్థల పనితీరు, నిధుల వివరాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళవారం ప్రశ్నించారు. పలు కీలక అంశాలను లేవనెత్తారు. 16వ ఆర్థిక సంఘం కింద పంచాయతీరాజ్ సంస్థలకు రాష్ట్రాలు సిఫార్సు చేసిన నిధులు, పనితీరు ఆధారిత గ్రాంట్ల వివరాలు తెలపాలని కోరారు. ఆడిట్ ఖాతాలను సమర్పించడంలో జాప్యం, 10 నుంచి 15వ ఆర్థిక సంఘాల వరకు పంచాయతీలకు సిఫార్సు చేసిన గ్రాంట్లు, విడుదలైన నిధుల వివరాలను కోరారు. దీనికి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ లికిత పూర్వక సమాధానం ఇచ్చారు.

### 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు..

16వ ఆర్థిక సంఘం కింద పంచాయతీరాజ్ సంస్థలకు సిఫార్సు చేసిన టైర్డ్, అన్‌టైర్డ్ మరియు పనితీరు ఆధారిత గ్రాంట్ల వివరాలను కేంద్ర మంత్రి వెల్లడించారు. 2016-17 నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరాల మధ్య 14వ ఆర్థిక సంఘం కింద రాష్ట్రాలకు విడుదల చేసిన పనితీరు గ్రాంట్ల వివరాలను తెలిపారు.

### గత ఆర్థిక సంఘాల నిధుల విడుదల..

10వ మరియు 11వ ఆర్థిక సంఘాల కింద వరుసగా రూ. 3,573.35 కోట్లు, రూ. 6,601.85 కోట్లు పంచాయతీరాజ్ సంస్థలకు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ ప్రకారం పంచాయతీ అనేది స్థానిక స్వపరిపాలన కింద రాష్ట్ర జాబితాకు సంబంధించిన అంశమని, పంచాయతీల సామర్థ్యాన్ని పెంపొందించడం ప్రధానంగా రాష్ట్రాల బాధ్యత అని కేంద్రం స్పష్టం చేసింది. అయినప్పటికీ, పంచాయతీరాజ్ సంస్థల ప్రతినిధులు, సిబ్బందిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.

### తెలంగాణకు సంబంధించి కేంద్రం తెలిపిన వివరాలు..

13వ ఆర్థిక సంఘం (2010-11 నుండి 2014-15): కాలంలో తెలంగాణకు రూ. 652.88 కోట్లు కేటాయించగా, అధికంగా రూ. 895.16 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. ?14వ ఆర్థిక సంఘం (2015-16 నుండి 2019-20)లో తెలంగాణకు రూ. 5,375.29 కోట్లకు గాను, రూ. 5,059.97 కోట్లు విడుదల చేశామని, అలాగే 2017-18 సంవత్సరానికి రూ. 119.28 కోట్లు చొప్పున పనితీరు గ్రాంట్లు విడుదలయ్యాయని తెలిపారు. ?15వ ఆర్థిక సంఘం (2020-21 నుండి 2025-26):?ప్రస్తుత కాలపరిమితిలో గ్రామీణ స్థానిక సంస్థల కోసం తెలంగాణకు రూ. 9,048.00 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ. 7,957.45 కోట్లు నిధులు విడుదలైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని వివరించారు.

## డబుల్ బెడ్‌రూం గృహాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి:

--- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి .



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 28 : డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం గృహాల పనులను పరిశీలించి నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా నిర్మాణాల ప్రస్తుత స్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 48 గృహాలు స్లాబ్ దశలో ఉండగా, మరో 2 గృహాలు బేస్‌మెంట్ దశలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పనులు ఎప్పటి వరకి పూర్తవుతాయనే అంశంపై కాంట్రాక్టర్‌తో మాట్లాడిన కలెక్టర్, నిర్ణీత గడువులోగా అన్ని గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల వేగాన్ని మరింత పెంచాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పనులకు సంబంధించిన బిల్లులు త్వరితగతిన విడుదలయ్యేలా జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిర్మాణాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించిన కలెక్టర్, అధికారులు కూడా పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో హౌసింగ్ పీడీ విటోభా, సంబంధిత శాఖ అధికారులు, పీ ఆర్ ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు స్థిరమైన ఆదాయం వచ్చేలా వినూత్న ఆలోచనలతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. గ్రామాలకు స్థిరమైన ఆదాయం వచ్చేలా వినూత్న ఆలోచనలతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు .మంగళవారం నల్గొండ మండల పరిషత్ కార్యాలయంలో వి బి-జీ రాం-జీ, జలసిరి పనులపై గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, టెక్నికల్ సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వి బి.జీ రాం-జీ పనుల్లో భాగంగా గ్రామాల్లో ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, నిర్మించి ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో నీటి కొరత లేకుండా ఉండే విధంగా జల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ,ప్రతి గ్రామంలో ప్రజలతో చర్చించి గ్రామానికి అవసరమైన పనులను గుర్తించి వాటిపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు కేవలం పత్తి పంటపైనే ఆధారపడకుండా కందులు, పెసర్లు, సజ్జలు, కొర్రలు వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలని, చెత్త వల్ల జ్వరాలు సోకే అవకాశం ఉందని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టిక్ ని సేకరించి అమ్మితే గ్రామానికి ఆదాయం వస్తుందని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఏం చేయాలో ఆలోచించాలని, ప్రజా ప్రతినిధుల సహకారంతోపాటు, మన వంతుగా గ్రామానికి ఏం చేస్తున్నామో ఆలోచించాలని, ఇందులో భాగంగా రైతులను కూడా ప్రోత్సహించాలని, ఫుడ్ ప్రాసెసింగ్ గోదాముల నిర్మాణం కోల్డ్ స్టోరేజ్ వంటి వాటి వల్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని, తద్వారా గ్రామాలు ముందుకు వెళ్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శంకర్ నాయక్ ,ఎంపీడీవో యాకూబ్ నాయక్, సర్పంచులు, కార్యదర్శులు టెక్నికల్ సిబ్బంది హాజరయ్యారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలను సాగు చేపట్టాలి... వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




లోకల్ గైడ్. ఖమ్మంరైతులకు నష్టం జరగకుండా ముందస్తు అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన రైతులు పంటలనే సాగు చేయాలిరైతు నేస్తం' 100వ ఎపిసోడ్ మంత్రి నిర్వహించిన కార్యక్రమంలో రఘునాథపాలెం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్రైతులకు శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానాన్ని చేరవేయడంలో "రైతు నేస్తం" కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రఘునాథపాలెం మండలంలోని రైతు వేదికలో పాల్గొని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందించిన శాస్త్రీయ వ్యవసాయ సూచనలను వీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగు చేయాలని అన్నారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తూ ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు మంచి ఆదాయం పొందుతున్నారని, ఆయిల్ పామ్ తోటల్లో జాజి, మిరియాలు, కోకో వంటి అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నీటి యాజమాన్యం, సమగ్ర పంట సంరక్షణ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. భూగర్భ జలాల స్థితిని ప్రతిరోజూ రైతులకు తెలియజేసి, ఆ సమాచారాన్ని వ్యవసాయ ప్రణాళికలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆనతరం రైతు వేదిక లో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. అక్కడ రైతులకు ప్రస్తుత పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్ నినో ప్రభావం వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పద్ధతులకు మాత్రమే పరిమితం కాకుండా శాస్త్రీయ విధానాలను అనుసరించాలని సూచించారు. రైతులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే జిల్లాలో అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు స్వల్పకాలిక, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.రైతులు ఆరుతడి పంటలతో పాటు ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ మొత్తం వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. వర్షాలు కురుస్తున్నాయని భావించి నీటిని పూర్తిగా సాగుకు విడుదల చేస్తే, తరువాతి దశలో వర్షాలు తగ్గిన పరిస్థితిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాలో వర్షపాతం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. గత అనుభవాల కంటే భిన్నమైన పరిస్థితులు నెలకొన్నందున రైతులు ఆలోచించి పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా వినియోగిస్తూ ఉన్నామని, ఇరిగేషన్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ రైతులకు సాధ్యమైనంత మేర సహకారం అందిస్తామని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాలు, నీటి లభ్యత, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను అనుసరించి పంటల సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేసే పంటల వైపు జిల్లా రైతులు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.**



మంగళవారం ఆయన నల్లగొండ మండలం ,కంచనపల్లి గ్రామంలో కంది పంటను సాగు చేసిన రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరు తడి పంటలు సాగు చేస్తున్నందుకు రైతులను అభినందించారు. జిల్లా రైతులువ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, సజ్జ వంటి ఆరుతడి పంటలను సాగు చేసి నీటి వినియోగాన్ని తగ్గిస్తూ స్థిరమైన ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని , వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు . ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.ఈ సందర్భంగా డ్రాగన్ ఫ్రూట్ రైతు అజేందర్ రెడ్డి, కంది రైతు దంపతులు అంజయ్య పార్వతమ్మ లను సన్మానించారు.

## వర్షా బావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేసే పంటలు వైపు జిల్లా రైతులు ముగ్గు చూపవలసిన అవసరం ఉంది.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేసే పంటల వైపు జిల్లా రైతులు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్లగొండ మండలం ,కంచనపల్లి గ్రామంలో కంది పంటను సాగు చేసిన రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరు తడి పంటలు సాగు చేస్తున్నందుకు రైతులను అభినందించారు. జిల్లా రైతులువ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, సజ్జ వంటి ఆరుతడి పంటలను సాగు చేసి నీటి వినియోగాన్ని తగ్గిస్తూ స్థిరమైన ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని , వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు . ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.ఈ సందర్భంగా డ్రాగన్ ఫ్రూట్ రైతు అజేందర్ రెడ్డి, కంది రైతు దంపతులు అంజయ్య పార్వతమ్మ లను సన్మానించారు. జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన శాఖ డిడి శేఖర్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఓటరు జాబితా పారదర్శకతకు అఖిలపక్ష సమావేశం.

– ఆరు పోలింగ్ బూత్‌ల ఓటరు జాబితాపై అభిప్రాయాల సేకరణ.

– అభ్యంతరాలు బీఎల్‌ఓలకు తెలియజేయాలని అధికారుల సూచన.



లోకల్ గైడ్/బంట్వారం:మండలంలోని తుర్మామిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మంగళవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలోని 245 నుంచి 250 వరకు ఉన్న మొత్తం ఆరు పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఓటరు జాబితాపై అధికారులు రాజకీయ పార్టీల నాయకులతో అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...ఎస్ఐఆర్ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. మరణించిన ఓటర్ల పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారి వివరాలను గుర్తించి జాబితాలో సవరణలు చేస్తున్నామని చెప్పారు. ఓటరు జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు లేదా మార్పులు సూచించాల్సి ఉంటే సంబంధిత బీఎల్‌ఓలకు తెలియజేయాలని, పరిశీలించి నిబంధనల మేరకు తుది జాబితాలో సవరణలు చేపడతామని వివరించారు. ఇప్పటివరకు సిద్ధమైన ఓటరు జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించినట్లు అధికారులు తెలిపారు. సమావేశంలో గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌ఏలు ఎంకేపి ఖదీర్ పాషా, మీరే సాబ్ బషీర్, పోచారం నాగిరెడ్డి, గాలి రాజు, మహమ్మద్ సమీర్, సయ్యద్ నజీర్, మబ్బు రాజు, ఎస్. ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జిత సెలవుల ఉత్తర్వులు ఇవ్వాలి పి ఆర్ టి యు

వేసవి సెలవుల్లో జనగణ నలో పాల్గొన్న ఉపాధ్యా యులకు అదే విధంగా ఉన్నత పాఠశాలలో వేసవి సెలవులలో విధులు నిర్వ ర్తించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు ఇవ్వాలని పి ఆర్ టి యు విజ్ఞప్తి చేసింది .డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుండి వచ్చిన ఉత్తర్వులు ఆధా రంగా వారి అర్జిత సెలవు లను నమోదు చేయుటకు జిల్లా విద్యాశాఖ కార్యాల యం నుండి అనుబంధ ఉత్తర్వులు ఇవ్వాలని మంగళవారం పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షు లు వై జనార్దన్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం గోవిందరాజులుకు వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా దామార్ గిద్ద మండలం లోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ సబ్జెక్టు ఉపాధ్యా యులు సబ్జెక్టు కు కోస్గి వెళ్లడం జరుగుతుంది.వారి ని నారాయణ పేట మండ లం లోని కొల్లం పల్లి కాంప్లె క్స్ కు మార్చమని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్షులు ఎం రఘువీర్ పి ఆర్టియు సభ్యులు సలాం శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా అనుమతులు ఇవ్వాలి

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూలై 28:పరిశ్రమల ఏర్పాటుకు టి ఎస్ ఐ పాస్ అనుమతులను జాప్యం లేకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. నారాయణ పేట జిల్లా పరి శ్రమల కేంద్రం ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ ప్రియాం క అధ్యక్షతన జిల్లా పారిశ్రా మిక ప్రోత్సాహక కమిటీ, టీఎస్–ఐపాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలోటీఎస్–ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులు, వివిధ శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న అనుమతులు, పరిశ్రమల స్థాపనకు అవస రమైన అనుమతుల జారీ ప్రక్రియపై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ టీఎస్– ఐపాస్ చట్టం ప్రకారం పరిశ్రమలకు సంబంధించిన దరఖాస్తులను అన్ని శాఖ లు నిర్దేశిత గడువులోపు పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా అనుమ తులు మంజూరు చేయా లని ఆదేశించారు. పరిశ్ర మల స్థాపనకు అవసర మైన సేవలను సకాలంలో అందించి,పెట్టుబడిదారులకు పారదర్శకమైన, వేగవం తమైన సేవలు అందించా లని సూచించారు.ఈ సమా వేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రామ లింగేశ్వర్ గౌడ్ తో పాటు అన్ని లైన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.131 కోట్ల విలువైన వైద్య సేవలు

2 సంవత్సరాల కాలంలో రెండు వేల పై చిలుకు ఆర్థో సర్జరీలు

రికార్డు స్థాయిలో 5 వేల డెలివరీలు

ప్రజల చూపు ప్రభుత్వ దవాఖాన వైపు

రూ.51 కోట్లతో 50 పడకల నుండి 100 పడకలకు ఆధునీకరణ

కాంగ్రెస్ హయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 28 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు.ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా తనే పత్రి వార్డుకు కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలుస్తూ వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూపెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 131కోట్ల విలువైన వైద్య సేవలను అందించడం జరిగిందని అలాగే ఆసుపత్రికి సంబందించి రూ.40 లక్షల రూపాయల వ్యయంతో వివిధ విభాగాలకు సంబందించి అత్యధునిక సామాగ్రిని వైద్య సేవల కోసం అందజేయడం జరిగింది అని కంటి శుక్లలు ముందు వెనుక భాగాలు పరీక్షించే అత్యధునిక పరికరాలు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని కొలిచే పరికరాలు,పంటి రూట్ కెనాల్ చేసే అత్యధునిక పరికరాలు,మోకాళ్ళ కీళ్ల మార్పిడి తొడ ఎముక కాళీ ఎముక పరికరాలు, ఆపరేషన్లో ఉపయోగపడే ఆత్యాధునికమైన ఎక్రే ఇమేజింగ్ పరికరాలు, నడుము మెడ నొప్పులను తగ్గించే అత్యధికమైన పరికరాలు మోకాలు గుజ్జు అరగకుండా కండరాలు బ్రీత్ తగ్గించే పరికరాలు, చెవి వినికిడి సామర్థ్యం లెక్కించే యంత్రం చెవి ముక్కు గొంతు లోపలి భాగాలను పరీక్షించే యంత్రాలతో పాటు చర్మ వ్యాధులను పరీక్షించే అత్యాధునికమైన డేర్మ చైర్ అన్ని రకాల పరికరాలు చిన్న చిన్న పులిపిర్లు తొలగించే కాటన్ యంత్రం అన్ని రకాల యంత్రాలను ?40 లక్షల రూపాయల నిధులతో ఆసుపత్రిలో సమకూర్చడం జరిగింది అని అన్నారు. సంవత్సర కాలం నుండి దాదాపు 50 లక్షల రూపాయల వ్యయంతో 10 వార్మర్లు, 7 ఫోటో థెరపీ యూనిట్లు, 2 సిపాపు,1 వెంటిలేటుతో స్ సి న్ యూ ను ప్రారంభించడం జరిగిందని. తెలిపారు. అలాగే విజయవంతంగా వరకు 990 మంది నవజాతి శిశువులకు సంవత్సర కాలంలో దాదాపు 9 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసి వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సహకారంతో స్ న్ యూ లో నవజాతి శిశువులకు సేవలు అందించడం కోసం కరీంనగర్ 3 నెలలు కొంతమంది స్టాప్ కి ట్రైనింగ్ ఇప్పిచ్చి సంవత్సరం కాలం నుండి జీతాలు ఇస్తూ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఆసుపత్రికి 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన ఆంబులెన్స్ ను అందించిన అందించడం జరిగింది. అదేవిధంగా రెండు సంవత్సరాల కాలంలో దాదాపు 2081 మందికి ఆర్థో సర్జరీలు చేయడం జరిగింది దాదాపు 10 కోట్ల 40 లక్షల 50 వేల రూపాయల వరకు ఈ రెండు సంవత్సరాలల్లో ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా వైద్యసేవలు అందజేయడం జరిగింది.అదేవిధంగా దాదాపు 6478 మందికి జనరల్ సర్జరీలు చేయడమైనది దాదాపు 32 కోట్ల 38 లక్షల 50 వేల రూపాయల వరకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో దంతా వైద్యనికి సంబందించి దాదాపు 216 కి సర్జరీలు చేయడం జరిగింది.21లక్షల 60 వేల వరకు ఖర్చుచేయడమైనది. దాదాపు 3096 కటారక్ సర్జరీలు జరుగుతే సుమారు 94 లక్షల 98 వేల రూపాయలు వరకు ఖర్చు చేయడం జరిగింది. దాదాపు 1000 విలువ గల యూ జీ స్ స్కానింగ్లు 40,923 జరిగాయి సుమారు 4 కోట్ల 9 లక్షల 20 వేల వరకు ఖర్చు చేయడం జరిగింది. దాదాపు 2355 మందికి టూడికో పరీక్షలు చేయడం జరిగింది సుమారు 47 లక్షల 10 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది అని అన్నారు. దాదాపు 32 వేల 38 మందికి ఈసీజీ పరీక్షలు చేయడం జరిగింది సుమారు కోటి 13 లక్షల పై చిలుకు ఖర్చు చేయడం జరిగింది. మన ఆసుపత్రి సంబందించి దాదాపు ల్యాబ్ టెస్ట్ లు చర్మ ఒపీ గాని ఫిజియో థెరఫీ గాని అలాగే దాదాపు 5067 డెలివరీలు చేయడం జరిగింది. 25 కోట్ల 33 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. జిల్లా ఆసుపత్రిలో 1 లక్ష విలువ చేసే ల్యాప్కో స్కోపి 24 సర్జరీలు, 2 లక్షల వీలువ చేసే 3 ఆర్తోస్కోప్ సర్జరీలు , 1 లక్ష వీలువ చేసే 3 యూరాలజీ సర్జరీలు చేయడం జరిగింది 33 లక్ష రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఆసుపత్రికి సంబంధించి ఈ రెండు నర సంవత్సరాలల్లో 5 లక్షల 12 వేల 290 మంది మందులు ఇవ్వడం జరిగింది సుమారు దీని విలువ 25 కోట్ల 60 లక్షల 45 వేల రూపాయలు వరకు ఒపీ మీద పెషేంట్లకు ఖర్చు చేయడం జరిగింది అని తెలిపారు. ఆసుపత్రి రెండు సంవత్సరాల్లో 131 కోట్ల 62 లక్షల 68 వేల రూపాయలు పేద ప్రజానీకనికి ప్రభుత్వం ఆసుపత్రి ద్వారా ఖర్చు చేయడం జరిగింది. రెండు సంవత్సరాల క్రితం పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఆరోగ్యకరంగా పేషెంట్లు వస్తే సరైన వైద్య సేవలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు.ప్రజా ప్రభుత్వంలో ఈ రెండు నారా సంవత్సరాలల్లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని 130 కోట్ల పై చిలుకు రూపాయలతో ఈ రెండు సంవత్సరాలల్లో పేదల వైద్య సేవలు అందించే విధంగా మన పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేసుకోవడం జరిగిందని తెలిపారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా మంత్రి శ్రీధర్ బాబు వారందరి సహకారంతో ఆస్పత్రిని అభివృద్ధి చేసుకోవడం జరిగింది. గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిని కనీసం మాత్రంగా పట్టించుకోకుండా వైద్య సేవలు అందించకుండా నిర్వీర్యం చేశారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో నంబర్ వన్ స్థానం రావడానికి కృషి చేసిన ఆస్పత్రి సూపర్డెంట్,ఆర్ఎమ్ఓ,హాస్పిటల్ సిబ్బంది కి క్రెడిట్ దక్కుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే పెద్దపల్లి ఆసుపత్రి ఇంత మంచి వైద్య సేవలు అందించడానికి మొదటి స్థానం రావడానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు 2024 డిసెంబర్ నెలలో పెద్దపల్లి జిల్లాకి విచ్చేసిన సందర్బంగా పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిని 50 పడకల నుండి 100 పడకలకు ఆధునీకరణ కోసం రూ. 52 కోట్లు మంజూరు చేయడం జరిగిందని రాబోయే జనవరి నుండి ఫిబ్రవరి మనకు ఆస్పత్రిను కూడా ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. ఆసుపత్రి సందర్శనలో భాగంగా ఆసుపత్రికి వచ్చే జనాలను చూస్తే ఆసుపత్రిలో ఏవిధంగా వైద్య సేవలు అందుతున్నాయో ఇదే నిదర్శనమని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రి మనందరి ఆసుపత్రి ఆసుపత్రిలో జరిగే వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సీఎం కార్యాలయం నుండి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కార్యాలయం నుండి మన ప్రభుత్వాసుపత్రిలో జరిగే సర్జరీలు వైద్య సేవలు గురించి రోజురోజువారిగా రిపోర్టు ఇవ్వాలని కోరారు. మన పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఎలా వైద్య సేవలు అందుతున్నాయో ఇదే నిదర్శమని అన్నారు. మన ఆసుపత్రిలో జరిగే వైద్య సేవలను రాష్ట్రంలో ఇతర జిల్లాల్లో కూడా వైద్య సేవలు అమలు చేసే విధంగా ప్రయత్నం చేయాలని ప్రభుత్వంలో ఉన్న పెద్దలు భావిస్తున్నారంటే మనందరికీ గర్వకారణం అలాగే ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలు వినియోగించుకోవాలని ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్, హాస్పిటల్ అధికారులు, వైద్యులు, జిల్లా గ్రంధాలయం చెర్మన్,పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ , పట్టణ కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినపల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాలకు బాధ్యత వహిస్తూ తెలంగాణ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

ఏ బి వి పి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై28(లోకల్ గైడ్ న్యూస్):జులై 30 హన్మకొండలో స్టూడెంట్ మార్చ్,ఫీజు రీయింబర్స్ మెంట్ బాధిత విద్యార్థుల మరణాలకు,గురుకులాలలో విద్యార్థుల మరణాలకు కారణం రేవంత్ రెడ్డే..ఫీజు రీయింబర్స్మెంట్ ఎత్తివేత కుట్రలను ప్రభుత్వం ఆపివేయాలి,వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలి,స్టూడెంట్ మార్చ్" ను విజయవంతం చేయవలసిందిగా విద్యార్థులకు పిలుపు.పేద విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా ఏ బి వి పి. ఆధ్వర్యంలో జులై 30 న హన్మకొండలో తలపెట్టిన "స్టూడెంట్ మార్చ్"ను విజయవంతం చేయవలసిందిగా ఏ బి వి పి. రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ"తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ,మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై ఆధారపడి చదువుకుంటున్నారని, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేస్తే విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయని,పేదవాడికి ఇంజనీరింగ్, మెడిసిన్, లా, వంటి చదువులు అందని ద్రాక్షగా మిగులుతాయన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా అనేక పేద కుటుంబాలు ఆర్థికంగా,సామాజికంగా ఉన్నతంగా ఎదిగాయన్నారు.ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని,విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు.గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని,మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా,గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు.ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని,బడ్జెట్ కాలేజీలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు.రీయింబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు.రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై పోలీసులచే ప్రభుత్వం జులుం చూపిస్తున్నదని,నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని,కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పారని ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని,ప్రభుత్వం కళ్ళు తెరవాలని,లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.మానవవనరులను తయారుచేసే విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డిదేనని, కమిషన్లకు అలవాటు పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు రావనే బకాయిలు విడుదల చేయట్లేదని అన్నారు.రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బాధిత విద్యార్థుల మరణాలకు,గురుకులాల్లో విద్యార్థుల మరణాలకు భాధ్యత వహించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నీకు చేతనైతలేదు గనుక నీ మంత్రివర్గంలో +వళ్ళ కి విద్యాశాఖ మంత్రి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై రేవంత్ రెడ్డిని రాజకీయంగా సమాధి చేస్తాయని,పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు సిద్ధం కావాలని, ఏబీవీపీ ఆధ్వర్యంలో భవిష్యత్ లో చేపట్టబోయే ఉద్యమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు,మేధావులు, సబ్బండ వర్గాలు భాగం కావాలని పిలుపునిచ్చారు. జులై 30న హన్మకొండలో చేపట్టబోయే స్టూడెంట్ మార్చ్ తో రేవంత్ రెడ్డికి విద్యార్థుల సత్తా చూపిస్తామని, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించబోయే "స్టూడెంట్ మార్చ్" ను అక్రమ అరెస్టులు,అనుమతి నిరాకరణతో ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తే తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయనిసమస్యల పరిష్కారంలో మీనమేషాలు లెక్కిస్తే ప్రజాఉద్యమంలో కొట్టుకుపోకతప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూపల్లి దీపిక , వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరెపల్లి సుజిత్, సిద్ధు, కృష్ణ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

బుధవారం -29- జూలై- 2026

## భారత బొమ్మల పరిశ్రమ అభివృద్ధికి కేంద్రం కీలక చర్యలు

## బొమ్మల దిగుమతులు 37.5% తగ్గుదల, ఎగుమతులు 89% వృద్ధి - కేంద్రం

టాయ్ పరిశ్రమకు ప్రోత్సాహం - సుంకం 70%కి పెంపు..ఎంపీ బాలశౌరి ప్రశ్నకు సమాధానం



మచిలీపట్నం భారత బొమ్మల పరిశ్రమ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందని కేంద్ర వాణిజ్య ఉ పరిశ్రమ శాఖ తెలిపింది. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈ వివరాలు వెల్లడించారు. 2026 జూలై 4-7 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించిన 17వ టాయ్ బిజ్ ఎగ్జిబిషన్‌లో 400 భారతీయ బ్రాండ్లు, 40 దేశాల కొనుగోలుదారులు పాల్గొన్నారని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం ప్రత్యేక టాయ్ పాలసీ లేకపోయినా, 14 మంత్రిత్వ శాఖలతో నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ టాయ్స్ ఎన్ ఎ పి టి అమలు చేస్తున్నామని తెలిపింది. బొమ్మలపై కస్టమ్స్ సుంకాన్ని 20% నుంచి 70%కి పెంచడం, నాణ్యత నియంత్రణ ఉత్తర్వులు అమలు, బి ఐ ఎస్ లైసెన్సుల మంజూరు, టాయ్ క్లస్టర్ల అభివృద్ధి, 700కు పైగా స్టార్టప్‌లకు గుర్తింపు,ఎగుమతిదారులకు మద్దతు వంటి చర్యలు చేపట్టినట్లు వివరించింది. ఈ ఫలితంగా 2018-19తో పోలిస్తే 2025-26 నాటికి బొమ్మల దిగుమతులు 37.5% తగ్గగా, ఎగుమతులు 89.1% పెరిగాయి. 2019లో బి ఐ ఎస్ ప్రమాణాల బొమ్మలు 33% ఉండగా 2025 నాటికి 95%కి పెరిగాయని కేంద్రం తెలిపింది. ప్రస్తుతం భారత్ అమెరికా, యూకే, జర్మనీ తదితర దేశాలకు బొమ్మలు ఎగుమతి చేస్తూ నికర ఎగుమతిదారుగా ఎదిగిందని పేర్కొంది.

## పాఠశాల దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

నారాయణ స్కూల్ లో విద్యార్థి కేబినెట్ ప్రమాణ స్వీకారం - అతిథిగా గొర్రెపాటి గోపీచంద్

స్మార్ట్ వర్క్, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి ....గొర్రెపాటి గోపీచంద్





మచిలీపట్నం పాఠశాల దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో విద్యార్థుల పాఠశాల కేబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థిని కుమారి బి. నవ్య శ్రీకృతి నృత్యంతో ప్రారంభమైంది. విద్యార్థులకు ఉద్దేశించి గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ, విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండాలని సూచించారు. హార్డ్ వర్క్ కన్నా స్మార్ట్ వర్క్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, మెమరీ డెవలప్ మెంట్ కోసం బ్రహ్మీ ముహూర్తంలో చదవాలని, మంచి ఆహారం, యోగా, తగిన విశ్రాంతి అవసరమని తెలిపారు.కృష్ణా ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమశిక్షణ, హ్యాండ్ రైటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ జీవితంలో ఉన్నతికి దోహదపడతాయన్నారు. హైస్కూల్ కో ఆర్డినేటర్ కిరణ్ బాబు విద్యార్థులు బద్ధకాన్ని వదిలి ఏ రోజు పని ఆ రోజు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ జె. భవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ ఎం. దివ్య వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిగరెట్ వ్యాపారుల దోపిడీని అరికట్టినందుకు జేసీ యం నవీన్ కు అభినందనలు తెలిపిన, బీసీ సంక్షేమ సంఘం



మచిలీపట్నం మచిలీపట్నంలో సిగరెట్ వ్యాపారుల దోపిడీకి అడ్డుకట్ట వేసినందుకు, కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ ను మంగళవారం ఆయన చాంబర్లో బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా నాయకులు కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలియజేసి పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు శేకు బోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి సిగరెట్ వ్యాపారులు వివిధ దశల్లో ధూమపాన ప్రియులను దోచుకోవడం జరిగిందన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించగా ఆయన తక్షణమే స్పందించి త్వరితగతిన సమస్యను పరిష్కరించి సిగరెట్ వ్యాపారుల దోపిడీని అరికట్టినందుకు జె.సి నవీన్ కు కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలియజేసి పుష్ప గుచ్ఛం తో సత్కరించినట్లుగా సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భోగిరెడ్డి సుభాని, బి. ప్రసాద్, బి.నాగరాజు, సి.నాంచారయ్య తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై లోకేష్ రాజీనామా చేయాలి ...మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్

### డీఎస్సీ, స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు - విచారణ ఎదుర్కోవాలని, వైసీపీ డిమాండ్

బొండా ఉమాకు మంత్రి బాధ్యతలు అప్పగించండి ... పేర్ని నాని



మచిలీపట్నం డీఎస్సీ నియామకాలు, స్పోర్ట్స్ కోటా వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్ చేశారు. డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత లేదని, మెరిట్ జాబితాలను సెక్రటేరియట్‌లో మార్చేసి ఉంచారని పేర్ని నాని మండిపడ్డారు. అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని, టెట్/డీఎస్సీ రాయకుండానే కొందరికి నియామకాలు చేశారని ఆరోపించారు.స్పోర్ట్స్ కోటాలో జాతీయ, రాష్ట్ర పతక విజేతలకు అన్యాయం చేశారని, జీవోను పరీక్షలకు ముందు తీసుకొచ్చి నియామకాల తర్వాత మార్చారని ప్రశ్నించారు.



ఈ వ్యవహారంపై కోర్టు విచారణకు ఆదేశించిన నేపథ్యంలో మంత్రి లోకేష్ విచారణ ఎదుర్కోవాలని అన్నారు.మంత్రి పదవి ఆశిస్తున్న బొండా ఉమాకు ఆ బాధ్యతలు అప్పగించి, ఆయనతోనే విచారణ చేయించండి" అని పేర్ని నాని వ్యాఖ్యానించారు. డీఎస్సీ అంశంపై ప్రభుత్వం బహిరంగ చర్చకు సిద్ధమైతే తాము రెడీ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జులు పేర్ని కిట్టు, ఉప్పల రాము, సింహాద్రి వికాస్ బాబు, దేవబత్తుని చక్రవర్తి, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డీఎస్సీపై పేర్ని నాని విష ప్రచారం. 16,347 మంది ఉపాధ్యాయుల ప్రతిభను అవమానించినట్టే....టీడీపీ నేతలు

డీఎస్సీపై పేర్ని నాని విష ప్రచారం.

16,347 మంది ఉపాధ్యాయుల ప్రతిభను అవమానించినట్టే....టీడీపీ నేతలు

మచిలీపట్నం ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని వైసీపీకి డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదు -- కూటమి ప్రభుత్వం భర్తీ చేసిన 16,347 పోస్టులపై అసత్య ప్రచారం మానుకోవాలి -- మాజీ మంత్రి వ్యాఖ్యలను సోషల్ మీడియా వేదికగా డీఎస్సీ ఉపాధ్యాయులంతా తిప్పికొట్టాలని పిలుపు



మాజీ మంత్రి పేర్ని నాని డీఎస్సీ నియామకాలపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీసం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి, చివరకు ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిన నాయకులు నేడు డీఎస్సీ గురించి మాట్లాడటం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు.వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, వేలాది మంది నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడిన నాయకులకు నేడు డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీ మేరకు 16,347 డీఎస్సీ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేసి వేలాది మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ఒక మాజీ మంత్రిగా బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన వ్యక్తి వేలాది మంది యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. మాజీ మంత్రి చేసిన ఆరోపణలను ప్రతి ఒక్కరూ తమ అనుభవాలతో తిప్పికొట్టాలని, లేకపోతే ఆయన చెప్పిందే నిజమని ప్రజల్లో అపోహలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను విద్యా సేవలకు కాకుండా బ్రాందీ షాపుల వద్ద విధులు నిర్వహించే పరిస్థితి తీసుకొచ్చిన ప్రభుత్వం, నేడు ఉపాధ్యాయుల సంక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని దిగజార్చిన చరిత్ర వైసీపీదేనని, అలాంటి నాయకులు ఇప్పుడు డీఎస్సీపై నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.గత ఐదేళ్లలో కనీసం ఒక్క డీఎస్సీ పోస్టు కూడా భర్తీ చేయని వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేపట్టిన నియామకాలపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా పేర్ని నాని పేరు ఇళ్ల పట్టాల వ్యవహారంతో మారుమోగుతోందని, అలాంటి సమయంలో ఆ అంశాలకు సమాధానం చెప్పకుండా మంత్రి నారా లోకేష్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, ఎలాంటి దొంగ పట్టాలు పంపిణీ చేయలేదని సవాళ్లు విసిరిన పేర్ని నాని, హైకోర్టు పరిశీలన అనంతరం వెలుగులోకి వచ్చిన అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన విచారణలో సంబంధిత అధికారి తాను అప్పటికే అక్కడి నుంచి బదిలీ అయ్యానని, ఆ సంతకాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.అంతేకాకుండా, ఎన్నికల ముందు రాత్రివేళల్లో ప్రజలను ప్రభావితం చేసే ఉద్దేశంతో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆ పట్టాలను పేర్ని నాని కుమారుడు ఏ హోదాలో పంపిణీ చేశారని నిలదీశారు. ప్రభుత్వ అధికారిక ప్రక్రియను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం ఇళ్ల పట్టాలను వినియోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.జీఓ 463 ప్రకారం అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూములను మాత్రమే పేదలకు పంపిణీ చేయాలని స్పష్టంగా ఉన్నప్పటికీ, అభ్యంతరాలున్న భూములకే పట్టాలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. లోకేష్‌పై విమర్శలు చేసే ముందు ఈ అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తాను చేసిన తప్పులను సమర్థించుకోవడం కోసం డీఎస్సీ వంటి సున్నితమైన అంశాలను రాజకీయంగా ఉపయోగించుకోవడం పేర్ని నానికి అలవాటైందని ఆరోపించారు. నిజాయితీగా ఒక్కరోజైనా రాజకీయాలు చేసి ఉంటే నేడు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16,347 డీఎస్సీ పోస్టులను భర్తీ చేసి యువతకు ఉద్యోగాలు కల్పించిందని, గతంలోనూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో లక్షలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం మాత్రం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా ఉన్న ఉపాధ్యాయులను బ్రాందీ షాపుల వద్ద విధులు నిర్వహించే పరిస్థితి తీసుకొచ్చిందని విమర్శించారు. ప్రజలు వైసీపీ చేసిన ప్రతి తప్పును గుర్తుంచుకున్నారని, ఓటు రూపంలో ఇప్పటికే తీర్పు చెప్పారని, ఇదే వైఖరి కొనసాగితే మరో నాలుగు తరాల పాటు ఆ పార్టీకి రాజకీయ మనుగడ ఉండదని టీడీపీ నాయకులు హెచ్చరించారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పంచపర్వాల కాశీ విశ్వనాథం, టౌన్ పార్టీ అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి, 10వ డివిజన్ ఇన్‌చార్జి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఐ. దిలీప్, జనసేన నాయకులు మాదివాడ రాము, తలారి సోమశేఖర్,35 వ డివిజన్ అమీన్, బాజానీ లు పాల్గొన్నారు.

## సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహింపు





మచిలీపట్నంసెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని సంరక్షించడం, సహజ వనరులను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని పొదుపుగా వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, భావితరాల కోసం ప్రకృతిని కాపాడుకోవడం వంటి అంశాలపై విద్యార్థులు అవగాహన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రెవ. ఫా. నక్కా డేవిడ్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ రెవ. సిస్టర్ లిసమ్మ జోసెఫ్, చీఫ్ కోఆర్డినేటర్ రెవ. ఫా. వినయ్ విద్యార్థుల ఉత్సాహభరితమైన పాల్గొనడాన్ని అభినందించారు. ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి చిన్న చిన్న చర్యలు కూడా గొప్ప మార్పుకు దోహదపడతాయని కరస్పాండెంట్ రెవ. ఫా. నక్కా డేవిడ్ రాజు అన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండకూడదు

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలి

తాగునీటి, మరుగుదొడ్ల పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలి....జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



మచిలీపట్నం గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్), ఐసీడీఎస్, జిల్లా పంచాయతీ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆయా పనుల వారీగా పురోగతిని సమీక్షించారు. జిల్లాలో తాగునీటి పరిస్థితిపై సమగ్రంగా సమీక్షించిన కలెక్టర్, వర్షాభావ పరిస్థితుల వల్ల రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో వ్యవహరించాలని సూచించారు. కాలువల ద్వారా వచ్చే నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట మోటార్లు, పంపులు, ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా విషయంలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.గత



సమావేశంలో నిర్దేశించిన ఐహెచ్‌హెచ్ఎల్ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల (ఐహెచ్‌హెచ్ఎల్) పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి తదుపరి సమీక్ష సమావేశం నాటికి పూర్తి స్థాయిలో గ్రౌండ్ చేయాలని స్పష్టం చేశారు. నిధుల కొరత కారణంగా ఎక్కడా పనులు నిలిచిపోకూడదని అవసరమైతే గ్రామపంచాయతీ నిధులను వినియోగించి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కొత్తగా మంజూరైన వ్యక్తిగత గృహ మరుగుదొడ్లను కూడా ఆలస్యం లేకుండా ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సీఎస్ఆర్, ఇతర అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా వేగవంతం చేసి, సంబంధిత సంస్థలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ సోమశేఖర్, ఈఈ నటరాజ్, ఐసీడీఎస్ పీడీ ఎంఎన్ రాణి, డీపీఓ ఎం ధనలక్ష్మి, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఆనంద్, డివిజన్లు, మండలాల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర హాస్పిటల్ డాక్టర్ శరత్ చంద్రను కలిసిన మహేష్ బాబు ఫ్యాన్స్



మచిలీపట్నం మచిలీపట్నం మహేష్ బాబు ఫ్యాన్స్ సభ్యులు ఆంధ్ర హాస్పిటల్ డాక్టర్ శరత్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఫ్యాన్స్ సభ్యులు పలకొట్లు వెంకటేశ్వరరావు, కలిదిండి కిషోర్, శాఖమూరి సంపత్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధం - పేర్ని నానికి టీడీపీ సవాల్

డీఎస్సీలో ఎలాంటి అవకతవకలు లేవు - టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శి. వీరంకి. గోపు.



మచిలీపట్నం : డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేత పేర్ని నాని చేస్తున్న ఆరోపణలు నిరాధారమని, టీడీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, గోపు సత్యనారాయణ ఆరోపించారు. ఆయనకు బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ, డీఎస్సీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందన్నారు. 148 రోజుల్లో 16,345 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్‌దే అన్నారు.వైసీపీ హయాంలో ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద విధులకు వాడారని, ఇప్పుడు లోకేష్ ఉపాధ్యాయులకు సింగపూర్‌లో శిక్షణ ఇప్పిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు మోటమర్రి బాబా, కొస్తా మురళీకృష్ణ, వసంత కుమారి పాల్గొన్నారు.

## గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగింపు

## సాంకేతిక సమస్యలతోనే జాప్యం..

## పరిష్కార బాధ్యత తనదేనని వెల్లడించిన ఎమ్మెల్యే

అలాంటి ఆందోళనఆందోళన అవసరం లేదు

రైతులు, డాక్టర్ రాజమోహన్ రావుకి ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి



బాపట్ల జిల్లా జూలై 28 గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించే పనుల్లో జాప్యం జరుగుతుండటంపై రైతుల నుండి వ్యక్తమవుతున్న ఆందోళనలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టత ఇచ్చారు. పనుల్లో నెలకొన్న జాప్యానికి ఎలాంటి నిర్లక్ష్యం కారణం కాదని, కేవలం సాంకేతిక సమస్యల వల్లే ఆలస్యం జరుగుతోందని ఆయన వివరించారు. ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని తెలిపారు.రైతులు ఆందోళనలు, ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతులు, రైతు సంఘం ప్రతినిధి డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు కి ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఒక్క రైతుకూ సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన దిశగా అధికార యంత్రాంగం మరింత వేగంగా, సమన్వయంతో పని చేస్తుందని చెప్పారు. ఛానల్ పొడిగింపు పనులు పూర్తయితే పర్చూరు పరిధిలోని అనేక గ్రామాల్లో దీర్ఘకాలంగా ఉన్న సాగునీటి, త్రాగునీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రైతులతోపాటు రాజమోహన్‌రావు కూడా ఎమ్మెల్యే ఏలూరి కీలక విజ్ఞప్తి చేశారు. పనుల్లో నెలకొన్న సాంకేతిక ఆటంకాలను అధిగమించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని పేర్కొన్నారు. తాను వ్యక్తిగతంగా ఈ వ్యవహారంపై దృష్టి సారించి, పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటానని పునరుద్ఘాటించారు.

## శాఖం బరీ ఉచ్చావాలు

రేపల్లె జులై 28 : గ్రామదేవత శ్రీ శ్రీ భూరుగలమ్మఅమ్మవారి కి ఆషాఢ గురు పౌర్ణమి సందర్భంగా ఈనెల 29 వతేధి ఉదయం 8 గంటలకు108 జలబిందెలతో పంచామృత,ఫలరసాలతో అభిషేకం జరుతుందని ఆలయ అర్చకులు తెలియజేశారు.సాయంత్రం 6 గంటలకుశాకంబరి దేవిగా అలంకరణ వర్షాలు కురువాలని అమ్మవారికి ప్రతి ఇంటినుండి జలబిందేలు తీసుకువచ్చి అభిషేకం కురావలని కొరియరు

## శరభవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.ఎఓ చక్రధర్



రాజవొమ్మంగి, జులై 14 యూరియా డిఎపి ఎరువులు కొరకు రైతులు తమ పంట నమోదు తప్పనిసరని ఎఓ చక్రధర్ అన్నారు. రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో స్థానిక రామాలయం వద్ద మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎఓ మాట్లాడుతూ అన్ని పంటలకు రైతులు తమ పరిధిలోని సచివాలయాల్లో అగ్రికల్చర్ సిబ్బంది ద్వారా ఇ క్రాప్ నమోదు చేయించుకోవాలని, ఇ క్రాప్ బుకింగ్ ఆధారంగానే విత్తనాలు, ఎరువులు ఇవ్వటం జరుగుతోందన్నారు రైతులు తమ పంటలకు బీమా చెయ్యిశీచుకోవాలని, వరికి ఎకరాకి 648 రూ., పత్తికి 1924/. రూ. ప్రీమియం చెల్లిశీచాలని సిఎస్సి కేంద్రాల్లో గాని, మీ సేవా కేంద్రాల్లో గాని ప్రీమియం చెల్లించుకోవచ్చని, భీమా మొత్తం వరికి 42500/.రూ. పత్తికి భీమా 38461రూ. లని, పత్తికి భీమా చివరి తేదీ జూలై 31అని, వరికి ఆగస్టు 15 అని తెలిపారు. యూరియా, డిఎపిలు మాత్రమే ఎపి ఎఐఎంఎస్ ద్వారా మాత్రమే అమ్మకం చెయ్యడం జరుగుతుందని తెలిపారు మండలంలో 250 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. అలాగే ఎఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులు సహజ ఎరువులతో వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెరుగుతుందని తద్వారా పలు ప్రయోజనాలు కలుగుతాయని, రసాయన ఎరువులు తగ్గించాలన్నారు. అగ్రికల్చర్ సిబ్బంది విఎఎలు భరద్వాజ్, సంధ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా గూడ్స్ వాహనాలు ఢీ. ఒకరు మృతి



రాజవొమ్మంగి, జులై 28 ్: పోలవరం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కాకరపాడు సమీపంలో ఎదురెదురుగా వస్తున్న గూడ్స్ వాహనాలైన ఐచర్, అశోక్ లేలాండ్ మినీ వ్యాన్లు ఢీ కొన్నాయి లేలాండ్ మినీ వాహనంలో ఉన్న డ్రైవర్ స్పాట్ లో మృతి చెందాడు. ఈ సంఘటనపై రాజవొమ్మంగి ఎస్సై వెంకట్రావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం 3గం.ల సమయంలో అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కాకరపాడు సమీపంలో అశోక్ లేలాండ్ మినీ వాహనం రాజవొమ్మంగి నుంచి కొయ్యూరు వెళ్తుండగా, కొయ్యూరు నుంచి రాజవొమ్మంగి యూరియా బస్తాలు లోడుతో వస్తున్న ఐచర్ వ్యాను కొయ్యూరు, రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్స్ సరిహద్దులు ప్రాంతాల్లో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో అశోక్ లైలాండ్ మినీ వాహనంలో ఉన్న డ్రైవర్ కొట్టే దొరబాబు(20) గొలుగొండ మండలం కొంగసింగి గ్రామానికి చెందిన వ్యక్తి ఘటనా స్థలంలో మృతి చెందాడు క్యాబిన్లో ఉన్న మరొక వ్యక్తి గాయపడ్డాడు. ఐషర్ వ్యాన్ లో ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు వారిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మీ భూమి మీ హక్కు భూ రీసర్వేపై గ్రామసభ



రాజవొమ్మంగి, జులై 28 మండలంలోని రాజవొమ్మంగి గ్రామంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మండల తహశీల్దార్ స్వామి అధ్యక్షతన మీ భూమి మీ హక్కు కార్యక్రమం ద్వారా భూములు రీ సర్వేపై గ్రామ సభ నిర్వహించారు ఈ గ్రామసభలో తహశీల్దార్ మాట్లాడుతూ వందేళ్ల పైబడి ఉన్న ఈ భూ రికార్డులను మీ భూమి మీ హక్కు రీసర్వే ద్వారా సమస్యలుంటే పరిష్కారించడం జరుగుతుందని తెలిపారు వారసత్వంగా వచ్చిన భూములకు తమ ఆమోదంతో తమ కుటుంబ సభ్యులకు ఇచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నూతన పాసుపుస్తకాలు పొందవచ్చాన్నారు రైతులు తమ పొలాల్లోకి రీ సర్వేపై వచ్చే రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎపి ఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేతకానీ మహర్ సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి



ఖానాపూర్ నియోజకవర్గం జూలై 28; : నేతకానీ మహర్ సమాజానికి జనాభా నిష్పత్తి మేరకు రాజకీయ, నామినేటెడ్ పదవులు కేటాయించి పరిపాలనలో భాగస్వామ్యం కల్పించాలని నేతకానీ కుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో లక్షలాది జనాభా ఉన్నప్పటికీ తమ సమాజానికి రాజకీయంగా తగిన గుర్తింపు దక్కడం లేదని వారు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో నేతకానీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో తమ సమాజానికి ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమని, రెండో విడతలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో పదవులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ బోర్డులు, కార్పొరేషన్లలో సముచిత అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ సమాజాన్ని కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అభివృద్ధిలో భాగస్వామిగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నేతకానీ కుల సంఘం రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నాయకులు మాట్లాడుతూ సమాజ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

## బిర్సాయిపేట్‌లో సార్ సర్వే విజయవంతం.... జీపీఓ, బీఎల్ఓ, బీఎల్ఏలకు ఘన సన్మానం...



ఖానాపూర్ నియోజకవర్గం జూలై 28; ఉట్నూరు మండలం బిర్సాయిపేట్ గ్రామపంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సార్ సర్వేను 100 శాతం పూర్తి చేసిన సందర్భంగా గ్రామ జీపీఓ, బీఎల్ఓ, బీఎల్ఏలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీమతి సిపెల్లి సరిత--రాజేష్, ఉపసర్పంచ్ మానాల ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి మాణిక్‌రావు ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ప్రజల సహకారంతో సర్వే విజయవంతంగా పూర్తైందని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# అసత్యాలు పదేపదే వల్లెవేస్తున్న వైసీపీకి రాజకీయ సమాధి తప్పదు



రాయదుర్గంజూలై 28 : మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ. అసత్యాల పునాదులపై ప్రారంభమైన వైసీపీ తన ప్రస్థానంలో కీలకమైన అంశాల్లో ఏనాడూ నిజం చెప్పిన పాపాన పోలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అత్యంత పకడ్బందీగా డీఎస్సీ పోటీ పరీక్ష నిర్వహిస్తే పదేపదే సత్యదూరమైన ఆరోపణలు చేయడం ఆ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమని దుయ్యబట్టారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్సీపై వైసీపీ వైఖరిని ఆయన తీవ్రంగా ఎండగట్టారు. అక్రమాలు జరిగాయని నిరూపించదగ్గ స్పష్టమైన ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని నారా లోకేష్ చేసిన సవాలును జగన్ ఎందుకు స్వీకరించలేదని నిలదీశారు. బహుశా నిజం చెబితే జగన్ తల వేయి ముక్కలు అవుతుందేమో..! అన్న శాపం ఏమైనా ఉందేమోనని ఎద్దేవా చేశారు. జగన్‌ది ఒక బూర్జువా మనస్తత్వమని కాలవ ఆరోపించారు. ఆయనకు పేదల పట్ల వ్యతిరేకత, చిన్నచూపు, ఏహ్యాభావం ఉన్నాయన్నారు. సర్కారు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగై పేదలు చదువుకుని తమ ప్రతిభతో అత్యున్నత స్థాయికి ఎదగడం ఆయనకు ఇష్టం ఉండదన్నారు. అందుకే అడుగడుగునా జగన్ అతని పార్టీ నాయకులు డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 148 రోజుల్లోనే అత్యంత పకడ్బందీగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందిని ఉపాధ్యాయ పోస్టుల్లో నియమించిన ఘనత లోకేష్ బాబుకు దక్కుతుందన్నారు. అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా పరీక్షల నిర్వహణ, నియామకాలు జరిగాయని పేర్కొన్నారు. వాస్తవానికి జాతీయస్థాయిలో జరిగే జేఈఈ లాంటి పరీక్షల నిర్వహణలో అనుసరించిన అత్యుత్తమ ప్రమాణాలు డీఎస్సీలో కూడా పాటించడం జరిగిందన్నారు. డీఎస్సీపై అసత్య ఆరోపణలు చేయడం వైసీపీ దుర్మార్గ ధోరణికి నిదర్శనమన్నారు. వైసీపీ చేస్తున్న ఆరోపణలు ఉపాధ్యాయ వృత్తిలో కొలువుదీరిన అత్యంత ప్రతిభావంతులను అవమానించడమే అవుతుందన్నారు. వారి మేధస్సును పరిహసించడం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో జగన్ ఏనాడూ ఒక ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయకుండా పేదల విద్యను అపహాస్యం చేశారని ఆరోపించారు. 23 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ప్రగల్భాలు పలికిన ఆయన, 2024 ఎన్నికల ముందు ఉత్తుత్తి నోటిఫికేషన్ ఇచ్చి మిన్నకుండిపోయారని విమర్శించారు. నిరుపేదలు ఎక్కువగా చదువుకుంటున్న ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని, మౌలిక వసతులు కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. అలాగే పాఠశాలల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలను కూడా మెరుగుపరుస్తున్నామన్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందించగలిగితే సామాన్యుడు కూడా అత్యున్నత స్థాయికి ఎదగగలడన్నారు. పేదరికం నుంచి వచ్చిన వారికి సమాజం పట్ల గౌరవం, విశ్వాసం ఎక్కువన్నారు. అలాంటి వారి వల్ల సమాజానికి చాలా మేలు జరుగుతుందని చెప్పడానికి అట్టడుగు స్థాయి నుంచి భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప ఉదాహరణ అన్నారు. అదే లక్ష్యంతో నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తున్నారన్నారు. ఆయన తీసుకుంటున్న చర్యల వల్ల నేడు సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతోందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు కూడా ప్రభుత్వ స్కూళ్లలో చేరుతున్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్న భరోసా ఇవ్వడం వల్లే ప్రైవేటు పాఠశాలలకు సమానంగా సర్కారు బడులు ఎదుగుతున్నాయన్నారు. ఒక ఆదర్శమైన విద్యా వ్యవస్థను రాష్ట్రంలో తీర్చిదిద్దడానికి లోకేష్ నిత్యం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. మెరుగుపడుతున్న విద్యా వ్యవస్థ గురించి తక్కువ చేసి, నీచంగా మాట్లాడడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇలాంటి ఆరోపణలతో ఆ పార్టీకి రాజకీయ సమాధి తప్పదని ఎమ్మెల్యే కాలవ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పరిశీలకులు గుర్రప్ప, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజరి శివ లు పాల్గొన్నారు.

## దేవునిగూడెంలో ఉపాధి హామీ పనుల ప్రారంభం.... గ్రామ సర్పంచ్ ఎండపెల్లి గంగన్న....



ఖానాపూర్ నియోజకవర్గం జూలై 28; దస్తురాబాద్ మండలంలోని దేవునిగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద చేపట్టనున్న పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ ఎండపెల్లి గంగన్న పనులను ప్రారంభించి, ఉపాధి హామీ పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు, కూలీలకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకంగా దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుజ్జుల గంగన్న, టీఏ గోవింద్, గ్రామ కార్యదర్శి వంశీ, వార్డు సభ్యుడు చెవులమద్ది రాజేందర్, కరోబార్ శేఖర్, మహిళలు, మేట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నచ్చన్ ఎల్లాపూర్‌లో పారం పాండు పనులను పరిశీలించిన డీఆర్డీఓ పీడీ విజయలక్ష్మి...

ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచన...



ఖానాపూర్ నియోజకవర్గం జూలై 28; నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో చేపడుతున్న పారం పాండు పనులను డీఆర్డీఓ పీడీ విజయలక్ష్మి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ, గ్రామాల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతలను విస్తృతంగా నిర్మించాలని, భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడే పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పారం పాండు పనులను నాణ్యతా ప్రమాణాలతో, పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రతి పనిని బాధ్యతాయుతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కదం మండల అధ్యక్షుడు బొడ్డు గంగన్న, సర్పంచ్ స్పందన, ఏపీఓ జయదేవ్, గ్రామ కార్యదర్శి శాంత, టీఏలు కాంతారావు, గణేష్, ఎఫ్ఏ కమలాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్ పంపిణీ



, నందలూరు, జులై 28 : ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నందలూరు శాఖ ఆధ్వర్యం లో శ్రీ సౌమ్యనాథ స్వామివారి కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్ పంపిణీ చెయ్యడం జరిగింది. ముందుగా రాజంపేట రీజినల్ మేనేజర్ రాఘవేంద్ర, నందలూరు మేనేజర్ కళ్యాణి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం భక్తులకు మజ్జిగ, వాటర్ బాటిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, మాజీ ఎంపీపీ పల్లె సుబ్రహ్మణ్యం, గ్రామీణ బ్యాంకు స్టాఫ్ జాహ్నవిదర్,రవికుమార్, శ్రీనివాసరావు,శ్రీరామ్ కుమార్,ప్రవీణ్,శ్రీకాంత్,విశ్వ,మణి పాల్గొన్నారు.

### జనసేన ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ఆటోలు

### ప్రారంభించిన జనసేన రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ



నందలూరు జూలై 28 : కడపజిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భక్తులకు ఉచిత ఆటోలను రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ మంగళవారం నాడు ప్రారంభించారు. స్వామివారి కల్యాణానికి విచ్చేస్తున్న భక్తులు ఆలయం వరకు వెళ్లడానికి, రావడానికి భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉచిత ఆటో సర్వీస్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయనను అర్చకులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, జనసేన పర్యవేక్షణ కమిటీ మెంబర్ గురివిగారి వాసు, జనసేన నాయకులు తోట కేదార్నాథ్, కె ఎస్ నరసింహ, మస్తాన్ రాయల్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హసన్ పర్తి మండలం జులై 28 రహదారి మౌలిక వసతుల బలోపేతానికి కేంద్ర సహకారం కోరిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కీలక రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడంతో పాటు జాతీయ రహదారిపై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, మంగళవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని కరుణాపురం నుండి పెద్ద పెండ్యాల, నర్సింగరావుపల్లి, ఎలుకుర్తి, ధర్మసాగర్ మండల హెడ్‌క్వార్టర్, దేవునూర్, సోమ దేవరపల్లి, దామెర, ఎల్కతుర్తి మండల హెడ్‌క్వార్టర్ వరకు ఉన్న రోడ్డును విస్తరించి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఈ రోడ్డు హైదరాబాద్ నుండి కరీంనగర్, సిద్ధి పేటకు వెళ్లే వాహనాలు వరంగల్ వెళ్లే అవసరం లేకుండా 163, 563 జాతీయ రహదారులను అనుసంధానించే కీలక మార్గమని, వేలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపార వర్గాలు నిత్యం వినియోగిస్తున్నారని వివరించారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ఈ రహదారిని అభివృద్ధి చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే యాదాద్రి--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163) నాలుగు లైన్ల విస్తరణ సమయంలో పలు గ్రామాల్లో నిర్మించిన సర్వీస్ రోడ్ల మధ్య మిగిలిపోయిన లింకులను పూర్తి చేయాలని కోరారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, ఘన్‌పూర్ స్టేషన్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్లు ఉన్నప్పటికీ వాటి మధ్య అనుసంధానం లేకపోవడంతో స్థానిక ప్రజలు ప్రధాన రహదారినే వినియోగించాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని వివరించారు. అవసరమైన భూమి ఇప్పటికే సేకరించిన నేపథ్యంలో మిగిలిన లింకుల నిర్మాణానికి వెంటనే ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్) 2025--26 కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని కోరారు. నర్సంపేట--నందిగామ రహదారి విస్తరణ, భట్టుపల్లి--హంటర్ రోడ్ మార్గ అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. ఈ ప్రాజెక్టులు అమలైతే గ్రామీణ ప్రాంతాల అనుసంధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అవసరాలకు సంబంధించిన ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదం తెలపాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. వినతులను సానుకూలంగా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## వరంగల్ జిల్లా ప్రత్యేక ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



హసన్ పర్తి మండలం జులై 28 వరంగల్ జిల్లా ప్రత్యేక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు, ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ప్రధానంగా వరంగల్ నుంచి చేనేత, వస్త్ర ఉత్పత్తులు, వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ఎగుమతిదారులకు అందించిన ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మద్దతు, నాణ్యత ధ్రువీకరణ, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశానికి చేపట్టిన కార్యక్రమాలు ఏమిటి అని లోక్‌సభలో ప్రశ్న లేవనెత్తారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వరంగల్ ఉత్పత్తులకు ఎగుమతుల పరంగా విశేష అవకాశాలు ఉన్నాయని లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. డిస్ట్రిక్ట్స్ యాజ్ ఎక్స్‌పోర్ట్ హబ్స్ కార్యక్రమం కింద వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల్లో టెక్స్‌టైల్స్, వరంగల్ చేనేత తివాచీలు, గార్మెంట్లు, మామిడి, బియ్యం, మొక్కజొన్నలను ఎగుమతి సామర్థ్యం కలిగిన ప్రధాన ఉత్పత్తులుగా గుర్తించినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా ఎగుమతుల వృద్ధికి రూ.25,060 కోట్లతో కేంద్ర ప్రభుత్వం 'ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ మిషన్'ను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. వాణిజ్య రుణాలు, వడ్డీ రాయితీలు, క్రెడిట్ గ్యారంటీలు, నాణ్యత ప్రమాణాలు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, లాజిస్టిక్స్, అంతర్జాతీయ మార్కెట్ యాక్సెస్ వంటి అంశాల్లో ఎగుమతిదారులకు మద్దతు అందించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,వరంగల్ ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు. వరంగల్ రైతులు, చేనేత కార్మికులు, చిన్న పరిశ్రమలకు ప్రపంచ మార్కెట్లలో అవకాశాలు పెరిగేలా పార్లమెంట్ వేదికగా నిరంతరం తన గళం వినిపిస్తానని పేర్కొన్నారు.

## విద్యార్థుల యూనిఫాంలో పంపిణీలో భాగంగా క్లాత్ వచ్చినచోట తక్షణమే యూనిఫామ్స్ కుట్టించి విద్యార్థులకు అందించాలి.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. విద్యార్థుల యూనిఫాంల పంపిణీలో భాగంగా క్లాత్ వచ్చినచోట తక్షణమే యూనిఫార్మ్ కుట్టించి విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కేజీబీవీలు, ఎం జె పి, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ విషయమై విద్యాశాఖ అధికారులు, ఏపీఎంలు, సంక్షేమ శాఖల ఆర్సివోలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లుగా జిల్లాలోని అన్ని కేజీబీవీలు, మైనార్టీ , ఎస్సీ ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, మహాత్మ జ్యోతిబాపూలే, అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ సాధ్యమైనంత త్వరగా యూనిఫామ్స్ ఇవ్వాలని, ఇది వరకే ప్రభుత్వం యూనిఫామ్స్ కు అవసరమైన క్లాత్ ను ఆయా పాఠశాలల వారీగా పంపించడం జరిగిందని, కొన్ని మండలాల్లో ఇప్పటికే పూర్తిస్థాయిలో క్లాత్ పంపడం జరిగిందని, అలాంటి చోట వెంటనే యూనిఫార్మ్ కుట్టించి ఇవ్వాలన్నారు. ముఖ్యంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, నల్గొండ మండలంలో పూర్తిస్థాయిలో క్లాత్ వచ్చినందున యూనిఫామ్స్ కుట్టే పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందించాలన్నారు. యూనిఫార్మ్ పంపిణీ ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కేజీబీవీలు రెసిడెన్షియల్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు, ఇతర పాఠశాలలో స్టిచ్చింగ్ పూర్తయిన చోట అన్ని ఆల్ట్రేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంఈఓ లతో మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రతిరోజు విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ 80 దాటాలని అలాగే ఉపాధ్యాయులు ,సిబ్బంది ఎఫ్ ఆర్ ఎస్ 98% దాటాలని ఆదేశించారు. సెలవులో ఉన్న వారు తప్ప అందరూ ఎఫ్ఆర్ఎస్ చేయాలని, ఈ విషయమై హెడ్మాస్టర్లు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రరావు ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాస్, ఎంఈఓ లు, ఆర్ సి ఓ లు,ఏ పి ఎం లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## కూరగాయల అలంకరణ తో మంకాలమ్మకు ప్రత్యేక పూజలు....

భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం......



లోకల్ గైడ్ మాదాపూర్: గుట్టల బేగంపేట్ లో ని ప్రసిద్ధ శ్రీ మంకాలమ్మ దేవాలయంలో మంగళవారం ఆషాడ మాస ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి మంగళవారం అమ్మవారికి కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేయడం ఇక్కడి ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా టమాటా, వంకాయ, బీరకాయ, దొండకాయ, బెండకాయ తదితర వివిధ రకాల కూరగాయలతో అమ్మవారి విగ్రహాన్ని అందంగా అలంకరించారు.ఆలయ కమిటీ సభ్యులు ఎం. గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కూరగాయల అలంకరణ చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ అందజేశారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆషాడ మాసంలో చేసే ఈ ప్రత్యేక పూజలతో భక్తుల కోరికలు నెరవేరుతాయని, ప్రతి ఏటా ఇదే తరహాలో పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టీజేఎంయూ లక్ష్యం -- రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్

అశ్వారావుపేట నియోజకవర్గ సమావేశాన్ని ఆగస్టు 15 లోపు నిర్వహించాలని ఆదేశం




లోకల్ గైడ్ : ఖమ్మంఖమ్మంలోని టీజేఎంయూ యూనియన్ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గ కమిటీల సమావేశాలను త్వరితగతిన నిర్వహించాలని, ఆయా సమావేశాల్లో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు పదవీ బాధ్యతలను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం టీజేఎంయూను ఏర్పాటు చేశామని, ఈ యూనియన్ ఎన్‌యూజే (ఐ) అనుబంధంగా పనిచేస్తోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమిష్టిగా పనిచేసి జిల్లా వ్యాప్తంగా యూనియన్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ రాఘవేంద్ర, జిల్లా కోశాధికారి ఎం.ఎం. కుమార్, అశ్వారావుపేట అధ్యక్షులు నూనె హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 15 లోపు అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ రాఘవేంద్ర, అశ్వారావుపేట అధ్యక్షులు నూనె హనుమంతరావు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించి, నూతన సభ్యత్వ నమోదు, పదవీ బాధ్యతల అప్పగింత కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అశ్వారావుపేట డివిజన్, మండల స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులు, రిపోర్టర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టీజేఎంయూ సభ్యత్వాన్ని పొందడంతో పాటు, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిర్వహించే అవగాహన సదస్సులో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు సూచించారు.మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్‌పర్సన్,బూత్ స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని,ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ లో ఎటువంటి లోపాలు,వ్యత్యాసాలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా,భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అనంతరం మందమర్రి మండలం అందుగులపేటలోని వాసవి పిబిఆర్ఎం రైస్ మిల్లు,లక్ష్మీ గణపతి పిబిఆర్ఎం రైస్ మిల్లులను సందర్శించి పెండింగ్ సిఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) అంశంపై సమీక్షించారు.మిల్లర్లతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్‌ను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి సకాలంలో అప్పగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట తహసిల్దార్ దిలీప్ కుమార్,సంబంధిత అధికారులు,రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థిక లబ్ది పొందాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వరి సాగు కష్టతరమైన నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాయితీ విత్తనాలు,ఎరువుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని,రైతులు ప్రభుత్వ సూచనలను పాటిస్తు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు.వరి సాగు మినహా పంట రకాన్ని ఎంచుకోవాలని,తక్కువ నీటి అవసరం గల పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు.ఈ క్రమంలో రైతులకు రాయితీ విత్తనాలు,ఎరువులు అందించడం జరుగుతుందని,రైతులు తమ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు,విత్తనాలు పొందాలని తెలిపారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వంటశాలను పరిశీలించి ఆహారం తయారీ సమయంలో వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.తాండూరు మండలం ద్వారకాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,మండల తహసిల్దార్ జ్యోత్స్న,ల్యాండ్ సర్వే ఎడి శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు భూముల సర్వే,రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని,భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రికార్డులు,మోకా,పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించనున్నట్లు తెలిపారు.తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని,ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు.పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం,మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని,ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేస్తామని,ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని,మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని,పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ,పట్టాలో ఒక సర్వే నెంబరు,మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని,భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.భవిష్యత్తు భూ లావాదేవీలకు సంబంధించి మ్యాపు లో మార్పులు తప్పనిసరిగా నవీకరించడం,గ్రామంలో దాదాపు 90శాతం భూములకు శాశ్వత పరిష్కారం జరిగిందని,మిగిలిన భూమి న్యాయస్థానంలో కొనసాగుతున్న వివాదాల తీర్పు అనంతరం పరిష్కారం అవుతుందని తెలిపారు.రీ సర్వే అనంతరం అసలైన అర్హుల పేరిట భూ రికార్డులు ఉంటాయని,నక్షా పకడ్బందీగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం తాండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్,మండల ప్రత్యేక అధికారి అంజయ్య,తహసిల్దార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్,వ్యవసాయ అధికారి సుష్మ లతో కలిసి రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు.రైతులు ప్రభుత్వ సూచనల ప్రకారం పంట సాగు చేయాలని,ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలు,ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడంలో వైద్య బృందాలు ఎప్పటికప్పుడు చురుకుగా వ్యవహరించాలి .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడంలో వైద్య బృందాలు ఎప్పటికప్పుడు చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి జ్వరం, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటివి వస్తే తక్షణ చికిత్స అందించేందుకు మలేరియా, ఫీవర్ బృందాలు చురుకుగా పని చేయాలని చెప్పారు .రానున్న 2,3 రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ అధిక వర్షపాతం నమోదయ్యే ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రాష్ట్ర విపత్తు నిర్వహణ సెక్రెటరీ తో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో వాతావరణ పరిస్థితిలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వాతావరణ పరిస్థితులను సమీక్షిస్తూ జిల్లాలో ఒకవేళ అధిక వర్షాలు నమోదైనట్లైతే ఎక్కడా రహదారి వ్యవస్థ దెబ్బతినకుండా ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులకు తక్షణ చికిత్స అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో మందుల అందుబాటు, చికిత్సలకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమీక్షించారు. మలేరియా ప్రాజెక్ట్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరగాలని, ప్రత్యేకించి మున్సిపాలిటీలపై దృష్టి సారించి ప్రతి మంగళ, బుధ, గురువారాలు మున్సిపాలిటీలలో పర్యటించాలని ,శుక్ర, శనివారాలు గ్రామపంచాయతీలలో పర్యటించాలని ఆదేశించారు. ఎక్కడైనా మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులు సోకితే తక్షణమే చికిత్స ప్రారంభించాలని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ కు జిల్లా రెవిన్యూ అధికారి దశరథ్ ,రోడ్లు, భవనాల శాఖ ఎస్ ఈ పున్న మోహన్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాహుల్ ,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా మలేరియా అధికారి, తదితరులు హాజరయ్యారు.

## భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ నల్గొండ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నషాయుక్త వికసిత భారత్ ప్రారంభం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వ నల్లగొండలో మంగళవారం నషా ముక్త యావ ఫర్ వికసిత భారత్ ప్రారంభోత్సవ కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలోని నాలుగు ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా అదనపు ఎస్పీ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్కు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షుడు గోలి అమరేందర్ రెడ్డి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మారం వెంకటరమణారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాస్ రాజు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.ఎన్ఎస్-ఎస్ యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి పుష్పలత డాక్టర్ ఏ వసంత చైతన్య సుధా ఆనంద్ మరియు వైస్ ప్రిన్సిపల్ కే మంజుల డాక్టర్ సాలయ్య డాక్టర్ మల్లేశ్వరి డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ అమరావతి ప్రొఫెసర్ జోత్స్న ,సీనియర్ లైబ్రేరియన్ డాక్టర్ ఎస్ రాజారామ్ ఇతర లెక్చరర్లు ఆఫీసు సిబ్బంది నషా ముక్త యువ ఫర్ వికసిత భారత్ ప్రధానాంశంగా వివిధ పోటీలు నిర్వహించారు మ్యూజిక్ పాటలు డాన్స్ స్లోగన్ మేకింగ్ పెయింటింగ్ షార్ట్ ఫిలిం మైమ్ , నాటకాలు అంశాలలో పోటీలు నిర్వహించారు విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే.శ్రీనివాసరాజు , జిల్లా యువజన అధికారి శ్రీ గౌతమ్ రెడ్డి మరియు జిల్లా యువ యువత మరియు ఆటలు అక్బర్ అలీ గారు గారు మరియు ఇతర అతిధులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.




## విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి..

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఏకరూప దుస్తులను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కుట్టు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు పనులను వేగవంతం చేసి,నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి ఏకరూప దుస్తుల తయారీ పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని,ప్రతి విద్యార్థి కొలతలను సరిగ్గా తీసుకుని,వారి కొలతలకు అనుగుణంగా దుస్తులు కుట్టాలని,పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ,ఉపాధి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.మహిళా సంఘాలకు బ్యాంకులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నాయని,మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సుభాష్,సంబంధిత అధికారులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మను, సంస్కృతిని ప్రతిబింబించేలా అవార్డుల రూపకల్పన ఉండాలి.

విజేతల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, విశ్వాసనీయంగా జరగాలని అధికారులకు సూచన.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.తెలంగాణ టెలివిజన్ రంగంలోని ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా అందజేయనున్న 'తెలంగాణ రాష్ట్ర టెలివిజన్ అవార్డ్స్ ' నిర్వహణకు సంబంధించిన విధివిధానాలు, లోగో, అవార్డు కేటగిరీలపై రాష్ట్ర సచివాలయంలో కమిటీ సభ్యులతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మను, సంస్కృతిని ప్రతిబింబించేలా అవార్డుల రూపకల్పన ఉండాలని, విజేతల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, విశ్వసనీయంగా జరగాలని అధికారులకు సూచించారు.టెలివిజన్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు న్యూస్ ఛానెల్స్ యాంకర్లు, ప్రజెంటర్లకు కూడా ఈ అవార్డుల ద్వారా ప్రత్యేక గుర్తింపు కల్పించేలా కేటగిరీలను రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.అదేవిధంగా, బహుభాషా కోవిదులు, మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు పేరుతో ప్రత్యేక వారసత్వ పురస్కారం ఏర్పాటు చేసే అంశంపై గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారితో చర్చించి త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\